వారపు గత వారంలోని విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-3-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 55 పేజీలు: 8+4 వెల: 6.50

దేశంలో చమురు కొరత లేదు: కేంద్రం

5లో

ప్రయాణికుడి ఫిర్యాదుతో ఐఆర్‌సిటిసికి 10లక్షల జరిమానా

తెల్లవారకుండానే..

తెల్లారిన బతుకులు

మార్కాపురం వద్ద ఘోర ప్రమాదం

టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

గురువారం తెల్లవారుజామున మార్కాపురం వద్ద న ప్రమాదానికి గురై దగ్ధమవుతున్న ప్రైవేట్ బస్సు, టిప్పర్

మార్కాపురం, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి : మార్కాపురం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గురువారం తెల్లవారుఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొని చెలరేగిన మంటల్లో 14మంది సజీవ దహనం కాగా, 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నుండి విజయవాడకు బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారంతెల్లవారుజామున 5.45గంటలకు మార్కాపురం సమీపంలోని పలకల క్వారీల >>2

ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి

చిన్నారి సహా 14 మంది సజీవ దహనం

27 మందికి తీవ్ర గాయాలు

ఉపాధి కూలీలు శ్రీరామనవమి వేడుకలకు తెలంగాణ నుంచి స్వగ్రామాలకు వెళ్తుండగా దుర్ఘటన

ఘటన ప్రదేశానికి తక్షణమే వెళ్లి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించిన మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి

మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షలు పరిహారం ప్రకటించిన సిఎం చంద్రబాబు

ఇక అమరావతికి చట్టబద్ధత!

రేపు ప్రత్యేక అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం

పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే గ్రీన్‌సిగ్నల్ లభించే అవకాశం

96 సివిల్ జడ్జిల కోర్టులు ఏర్పాటు

గురురాఘవేంద్ర ప్రాజెక్టులో 7 లిఫ్ట్ పథకాలు

వివిధ సంస్థల భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదం



గురువారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు,డిసిఎం పవన్ కల్యాణ్,మంత్రులు అచ్చెన్న, నారాయణ, రవీంద్ర, లోకేష్

విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ ఆదాయాన్ని వృద్ధి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.?రాష్ట్ర ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోందని, కేంద్రం నుంచి వచ్చే సాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోతోందని ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లోనూ మెరుగైన సంక్షేమం అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్ని ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారన్నారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్లు వెళ్లే సమయంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు,సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్5ను సవరించి, కొత్త రాజధానిగా అమరావతిఖి పేరును అధికారికంగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై మంత్రివర్గం తీర్మానం చేసింది. ఏపీ పునర్విభజన చట్టం >>2



ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నేవీ చీఫ్ హతం

రష్యానుంచి వస్తున్న చమురు ట్యాంకర్‌పై క్షిపణి దాడి

అబుదాబిపై ఇరాన్ క్షిపణులతో దాడులు

ఇద్దరు భారతీయులు మృతి

ఖర్గ్ ద్వీపంలో మందుపాతరలు అమర్చిన ఇరాన్

మళ్లీ ముదురుతున్న వార్

టెహ్రాన్, టెల్‌అవీవ్, వాషింగ్టన్, మార్చి 26: మధ్యప్రాచ్యంలో నాలుగు వారాలుగా కొనసాగుతున్నయుద్ధం ఇప్పటికీ చల్లారేపరిస్థితులు కనిపించడంలేదు. గురువారం కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు కొనసాగాయి. ఇరాన్ మరోసారి గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులకుయత్నించింది. పనిలోపనిగా ఆదేశాల్లోని ఎయిర్‌పోర్టులు, కీలక స్థావరాలపైనా క్షిపణులు, డ్రోన్లతోమోతమోగించింది. ఇదిలా ఉంటే ట్రంప్ ఇప్పటికీ తన వైఖరిలో మార్పు కనిపించడంలేదని, అదే నియంతృత్వ ధోరణిలో కొనసాగుతున్నారని ఇరాన్ ఆరోపించింది. 15 డిమాండ్లతోకూడిన పత్రాన్ని పాకిస్తాన్ ద్వారా ఇరాన్‌కు చేరివేసినప్పటికీ వాటిలో ఏ ఒక్కటీ కూడా ఆమోదయోగ్యంగా లేదని, వాటిని అంగీకరించేపరిస్థితి లేదని ఇరాన్ తెగేసి చెప్పింది. మొత్తం అమెరికా స్థావరాలన్నిం టినీ ఎత్తివేయాలని, భవిష్యత్తులో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులుచేయకూడదని, ప్రస్తుత యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలన్న డిమాండ్‌లు ఆమోదిస్తేనే యుద్ధం ఆగుతుందని ఇరాన్ తెగేసి చెప్పింది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ ఇరాన్‌లోని మరిన్ని నగరాలపై దాడులుచేసింది. ఇరాన్‌కు ఉన్న కీలకమైన ఇంధన వ్యవ స్థలే టార్గెట్‌గా దాడిచేసింది. అదే విధంగా >>2

విశాఖ పోర్టుకు ఎల్పీజీ నౌకలు

రాకపోకలు కొనసాగుతున్నాయన్న అధికారులు

విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త : విశాఖపట్నం పోర్టుకు ఎల్పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) రవాణా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయి. దేశీయ, అంతర్జాతీయ పోర్టుల నుంచి ఎల్పీజీ సరుకు తీసుకుని పలువురు నౌకలు విశాఖ చేరుకోనున్నట్లు పోర్టు అధికారులు వెల్లడించారు. ఈ నెల 27న బీడబ్ల్యూ బిర్చ్ అనే ఎల్పీజీ నౌక 24 వేల మెట్రిక్ టన్నుల (టీఎంఎటి)గ్యాస్‌తో విశాఖపట్నంపోర్టుకు చేరుకోనుంది. ఈ నౌక >>2

పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు

మంత్రి పార్థసారథి

విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి: పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపునకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ఏపీ సమాచార,పౌర సంబంధాల ప్రచార విభాగంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం మోసం చేసిందని వివరించారు.అయితే తమ ప్రభుత్వ నిర్వాసితులకు ఎకరాకు ఇచ్చే పరిహారం రూ.12 లక్షలకు పెంచినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. పోలవరం నిర్వాసితుల పరిహారానికి రూ.565 కోట్లు అవసరమని మంత్రి తెలిపారు. పట్టణాల్లో పీఎన్‌జీల సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టామని మంత్రి పార్థసారథి తెలిపారు. పట్టణాల్లో 9 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. పీఎన్‌జీ తీసుకుంటే ఉచిత గ్యాస్ రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. రాజధానిలో అగ్నిప్రమాదాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అమరావతిలో అగ్నిప్రమాదాలు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. అమరావతిలో 2014లో అరటి తోటలు తగుల బెట్టారని, ఇటీవల భూగర్భ పైపులు అగ్నికి దగ్ధమయ్యాయని మంత్రి తెలిపారు. అమరావతి విధ్వంసం కోరే వారే పైపులు >>2

ఉగ్రలింక్‌లు..

మరొకరి అరెస్టు

ఏడుగురిని కోర్టులో హాజరు పరచనున్న పోలీసులు

విజయవాడ,మార్చి 26,ప్రభాతవార్తప్రతినిధి: ఇండియాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలనే దురుద్దేశంతో కార్యకలపాలు సాగించిన దేశద్రోహుల మూలాలను విజయవాడ పోలీసు చేధిస్తుంది. ఇప్పటికే ఈ కేసులో మొత్తం 13 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో ఢిల్లీకి చెందిన లక్కీ అహ్మద్, రాజస్థాన్ జోధ్‌పూర్‌కు చెందిన జిషాన్, ముంబయికి చెందిన షేక్ ఫయాజ్ రెహ్మాన్, పూణెకు చెందిన షారూక్ ఖాన్, పశ్చిమ బంగాల్ బంకురాకు చెందిన మిర్ అషిఫ్ అలీ, బిహార్ ఔరంగాబాద్‌కు చెందిన అజ్మనుల్లా ఖాన్, దర్భంగకు చెందిన షాద్మాన్ దిల్‌కష్‌ను ఆయా రాష్ట్రాలకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ట్రాన్సిట్ వారెంట్‌పై వారందర్నీ విజయవాడకు తీసుకొస్తున్నారు. వారందరినీ కోర్టులో హాజరు పరిచే అవకాశముందంటున్నారు.ఇప్పటికే అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి,కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు పంపారు. ఇక ఈ కేసులో తవ్వేకొద్ది భయాందోళనలకు గురిచేసే నిజాలు బయటపడుతున్నాయి. భారతదేశాన్ని ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే లక్ష్యంగా విజయవాడకు చెందిన మహమ్మద్ రహమతుల్లా షరీఫ్‌ను విదేశీ హ్యాండ్లర్లు ప్రేరేపించినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తులో తేల్చింది. విదేశీ హ్యాండర్ల మార్గదర్శకాల మేరకే రహమతుల్లా షరీఫ్ మిర్జా సొహైల్ బేగ్, మహమ్మద్ దానిష్‌లతో కలిసి యువతను జిహాద్ దిశగా సిద్ధం చేసినట్లు సీఐ సెల్ గుర్తించింది. వీరంతా సామాజిక మాధ్యమాల ద్వారా ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు నిర్ధారించింది. పేలుడు పదార్థాలను ఎలా తయారు చేయాలో ఇంటర్నెట్ ద్వారా తెలుసుకొని ఆ దిశగా సిద్ధమవుతున్నట్లు గుర్తించింది. సామాజిక మాధ్యమాల ద్వార ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్న విజయవాడ, హైదరాబాద్,కర్ణాటక సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందినవారిని అరెస్టు >>2

పట్టణాల్లో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్

నెల రోజుల్లో లక్ష కనెక్షన్లే లక్ష్యం

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

సచివాలయం,మార్చి 26,ప్రభాతవార్త: రాష్ట్రంలో సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గించి, సురక్షితమైన నిరంతర ఇంధన సరఫరాయే ధ్యేయంగా ముఖ్యమంత్రినాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసు కుందని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు >>2

గురువారం ఘటనా స్థలం వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత

సంఘటనా స్థలం వద్ద వివరాలు తెలుసుకొంటున్న హోంమంత్రి అనిత, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

>> వద్దకు వెళ్ళేసరికి ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను బస్సు ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను తప్పించే ప్రయత్నంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కంకర లోడుతో వస్తున్న టిప్పర్ ఆయిల్ ట్యాంక్‌ను బస్సు ముందు భాగం ఢీకొట్టడంతో ట్యాంకర్ పగిలి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ట్యాంకర్ పగిలిన క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటంతో కొంత మంది గాయాలతో తప్పించుకోగా 14మంది సజీవ దహనమయ్యారు. తెలంగాణరాష్ట్రానికి ఉపాధికోసం వలస వెళ్ళిన ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం జిల్లాలకు చెందిన ఉపాధి కూలీలు శ్రీరా మనవమి వేడుకలకు స్వగ్రామాలకు బయలుదేరారు. జగిత్యాలలో బుధవారం రాత్రి 8గంటల సమయంలో బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారం తెల్లవారుఝామున ప్రమాదానికి గురయ్యింది. మరికొన్ని గంటల్లో గమ్యస్థానాలకు చేరుకోనున్న ఈ ఉపాధి కూలీలను మృత్యువు కబలించింది. తాము ప్రయాణిస్తున్న ట్రావెల్ బస్సులో సుక్షితంగా చేరుకుని శ్రీరామనవమి పండుగను జరుపుకుంటామని ఆనందకేలియాలలో వున్న తమ పాలిటి మృత్యు శకటమని భావించలేకపోయారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాల్సిన శ్రీరామనవమి వేడుకలు ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి. తమవారి కోసం ఎదురుచూసిన కుటుంబ సభ్యులకు వారు తిరిగిరాని లోకాలకు వెళ్ళడాన్ని జీర్ణించుకోలేక అల్లాడిపోతున్నారు. కొద్ది క్షణాల్లో ఇంటికి చేరుకునే అభాగ్యులు గాఢ నిద్రలోనే మృత్యు ఒడిలోకి చేరారు. అభమూ శుభమూ తెలియని 6నెలల చిన్నారితోపాటు మరో 13మంది సజీవ దహనం కాగా 27మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ

తెల్లారిన బతుకులు

ఘోర రోడ్డు ప్రమాదంలో కొనకనమిట్ల మండలం, పెద్దారికట్ల గ్రామానికి చెందిన అంబటి అనిల్, కనిగిరికి చెందిన బండారు పద్మ, ఉదయగిరిమండలం, దాసరిపల్లెకు చెందిన ముత్తంగా వెంకటేశ్వర్లు, కనిగిరి చెందిన తమ్మిశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, లింగారెడ్డిపల్లెకు చెందిన ఉప్పు రమాదేవి, వెలిగండ్లకు చెందిన పొదిలి మహేంద్ర,పొదిలికి చెందిన ప్రభావతి, కత్తి జయరాములు, ఆత్మకూరు చిన్న, దేవేంద్ర రామయ్య, చైత్ర, జ్యోతిలు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే మృతదేహాలు ఈ ప్రమాదంలో గుర్తు పట్టలేనివిధంగా కాలిపోయాయి. క్షతగాత్రులు తెలిపిన వివరాల మేరకు అధికారులు మృతులను గుర్తించినట్లు తెలిపారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రమాదానికి గురైన మృతుల కుటుంబ సభ్యులకు, క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించారు. మార్కాపురం డిఎస్పీ నాగరాజు నేతృత్వంలో సిఐ సుబ్బారావు,ఎస్సైలు, సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. రాష్ట్రమంత్రులు అనిత, రామ్‌ప్రసాద్‌రెడ్డి. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా,కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్యేలుకందుల నారాయణరెడ్డి, ఉగ్ర నర సింహారెడ్డి, వై.పాలెం టిడిపిఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు వైద్యశాలను సందర్శించి మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు.

రూ.5 లక్షల పరిహారం

తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాంపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు అనిత, జనార్దన్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాదం తీరుపై ప్రాథమిక సమాచారాన్ని సీఎంకు జిల్లా కలెక్టర్, ఎస్పీ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ఉన్నారని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. వారిలో 13 మంది మృతిచెందగా 22 మంది గాయపడినట్లు వివరించారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రమాదానికి గురైన హరికృష్ణ ట్రావెల్స్ బస్సు తెలంగాణలో జగిత్యాల నుంచి వస్తున్నట్లు చెప్పారు. బస్సు డ్రైవర్‌ను విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయినట్లు చెప్పారని సీఎంకు అధికారులు తెలిపారు. బస్సు ప్రమాదం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై ఏపీ అధికారులతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఏపీ సీఎస్‌తో తెలంగాణ సీఎస్ మాట్లాడారు. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధితులకు అందుతున్న వైద్యాన్ని పర్యవేక్షించాలని మంత్రులు అధికారులకు సూచించారు.

ఉగ్రలింక్‌లు.. మరొకరి అరెస్టు

>> చేసిన కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టారు. భారత్‌లో విధ్వంసాలకు పాల్పడేందుకు, జిహాదీ శిక్షణ కోసం పాకిస్థాన్,అఫ్ఘనిస్థాన్‌కు వెళ్లేందుకు సిద్ధం కావాలంటూ విదేశీహ్యాండ్లరైన అల్‌హాకీం షుకూర్ విజయవాడకు చెందిన రహమతుల్లా షరీఫ్‌ను ప్రేరేపించినట్లు దర్యాప్తులో తెలిసింది.ఈ క్రమంలో జిహాద్ శిక్షణకోసం అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ వెళ్లేందుకు సైతం సిద్ధమయ్యారు. అయితే 2025 జులైలో గుజరాత్ పోలీసులు సైఫుల్లా ఖరేషీని అరెస్టు చేయడంతో అప్రమత్తమై తమఉనికి చిక్కుకుండా జాగ్రత్త పడ్డారు. ఆ తర్వాత విదేశీ హ్యాండ్లర్ అల్‌హాకీం షుకూర్‌తో మహమ్మద్ రహమతుల్లా, సొహైల్ బేగ్, మహమ్మద్ దానిష్‌లకు పరిచయం ఏర్పడింది. అతని ఆదేశాల మేరకే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఐసిస్, అల్‌ఖైదా ఉగ్రవాదులతో వీరికి పరిచయాలు ఏర్పడ్డాయి.వీరంతా కలిసి జిహాద్ కోసం సిద్ధమయ్యారు.ఈ క్రమంలో వీరి గుట్టును పోలీసులు రట్టు చేసారు.ఈ కేసులో విజయవాడ పోలీసులు తాజాగా మరొకరిని అరెస్టు చేశారు. నిందితుడిని విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. నిందితుడిని బిహార్‌లో అదుపులో తీసుకున్న పోలీసులు విజయవాడ తీసుకొచ్చారు.నిందితుడికి విజయవాడ కోర్టు జడ్జి ఏప్రిల్ 6 వరకు రిమాండ్ విధించారు.

ప్రజలకు సిఎం శ్రీరామనవమి శుభాకాంక్షలు

విజయవాడ,మార్చి 26.ప్రభాతవార్తప్రతినిధి:శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ధర్మానికి, సుపరిపాలనకు శ్రీరామచంద్రుడు ప్రతీక అని కొనియాడారు. ఆదర్శ పురుషుడు, కర్తవ్య పరాయణుడైన శ్రీరాముడు అవతరించిన, ఆయన కల్యాణం జరిగిన పవిత్రమైన రోజే శ్రీరామనవమి అని చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఒక సందేశం విడుదల చేశారు. శ్రీరాముడు అంటేనే ప్రజారంజక పాలన అని, రామరాజ్యాన్ని స్థాపించుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. శ్రీరామచంద్రమూర్తి చూపిన బాటలో పయనిస్తూ, ఆయన సుగుణాలతో ప్రతి ఒక్కరూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ప్రజలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీరాముడి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.

బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:ఏపీలోని మార్కాపురం జిల్లాల్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానిమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.బస్సు ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం అత్యంత విషాదకరమని మోదీ అన్నారు.గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

కల్తీ పాల ఘటన..సుమోటోగా తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సి

విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:బతెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైన రాజమహేంద్రవరం కల్తీపాల ఘటనను జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు ఏపీ సీఎస్, డీజీపీకి నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. గత నెల జరిగిన ఈ ఘటనలో ఇప్పటి వరకు 17 మంది మృతి చెందగా, పలువురు చికిత్స పొందుతున్నారు.

ఇక అమరావతికి చట్టబద్ధత!

>> 2014లోని సెక్షన్5ను సవరించాల్సిందిగా తీర్మానం చేసింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరును చేర్చాలని తీర్మానంలో ప్రస్తావించారు. ఎల్లుండి (మార్చి 28న) అసెంబ్లీలో 4 గంటలపాటు రాజధాని అమరావతిపై చర్చ పెట్టి తీర్మానించాలని నిర్ణయించారు. అనంతరం, పునర్విభజన చట్టంలో సవరణల కోసం ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు. ఈ చర్యతో అమరావతి రాజధానికి చట్టపరమైన భద్రత లభించనుంది. అమరావతి చట్టబద్ధతపై గతంలో పలు పరిణామాలు జరిగాయి. 2025 మే 8న కేబినెట్ ఆమోదించిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం మే 12న కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపింది. ఈ తీర్మానాన్ని ఆమోదించాలంటూ రాష్ట్ర అసెంబ్లీలో తాజాగా తీర్మానం చేసి పంపించనున్నారు. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 5 ను సవరించాల్సిందిగా తీర్మానం చేశారు.ఏ సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ (2)లో కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలనీ ప్రభుత్వం భావిస్తుంది. రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థ 2014 చట్ట పరిధిలో అమరావతి రాజధాని అనే పదాలను చేర్చాలి అని నేడు మంత్రిమండలిలో నిర్ణయించారు.అదేవిధంగా రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థపై కేబినెట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. జగజ్జీవన్ రామ్ జయంతి రోజు (ఏప్రిల్ 5) మొదలుకుని అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) లోపు ప్రతీ నియోజకవర్గంలో 2 వేలు చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎంకుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు 33/11కేవీ సబ్ స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్ శాఖ ముందుకెళ్లాలన్నారు. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయించారు.రాష్ట్ర ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోందని, కేంద్రం నుంచి వచ్చే సాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోతోందని ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లోనూ మెరుగైన సంక్షేమం అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్ని ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారన్నారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్ల వెళ్లే సమయంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు.

ఈ సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో కొత్తగా 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, నీరుకొండలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు.

వీటితో పాటు, ఖనిజ లీజుల కేటాయింపులో వడ్డెర సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని నిర్ణయించారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసే ప్రతిపాదనకు, కుప్పం బాలికల పాఠశాలలో కొత్త పోస్టుల మంజూరుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ వ్యవస్థపై కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5వ తేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీ లోపు రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో 2000 చొప్పున సూర్యఘర్ కనెక్షన్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో పీఎం కుసుమ్ పథకం ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 33/11కేవీ సబ్ స్టేషన్‌ల వద్ద బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని.. ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకొచ్చి విద్యుత్ శాఖ ముందుకెళ్లాలని సూచించారు. చిత్తూరు జిల్లా కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ వంటి పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది

వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు

వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో మరో యువగళం హామీని మంత్రి లోకేశ్ నెరవేర్చారు. తాము కులవృత్తి చేసుకుని జీవనోపాధి పొందేందుకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు ఇవ్వాల్సిందిగా పాదయాత్ర సమయంలో వడ్డెరలు లోకేశ్‌ను కోరారు. ఇచ్చిన మాట ప్రకారం వడ్డెరలకు మైనింగ్ లీజులు కేటాయించే అంశాన్ని లోకేశ్ క్యాబినెట్ ముందుకు తెచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పెంచడానికి వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులను కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పూర్తిస్థాయి విధివిధానాలతో త్వరలోనే జీవో జారీ చేయనున్నారు.

మంత్రులతో మంత్రి నారా లోకేశ్ విడిగా భేటీ

క్యాబినెట్ సమావేశానికి ముందు తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ విడిగా భేటీ అయ్యారు. మార్చి 29న పార్టీ ఆవిర్భావ దినోత్సవం అన్ని ప్రాంతాల్లో పండుగలా నిర్వహించాలని సూచించారు. ప్రతీ గ్రామంలో తెలుగుదేశం జెండా ఎగరాలన్నారు. సీనియర్ నాయకులను సన్మానించి వారితో మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి భోజనం చేయాలని తెలిపారు. అర్హులందరికీ ఫించన్ అందేలా చర్యలు తీసుకుందామని వెల్లడించారు. అచ్చెన్నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయనతో కేక్ కట్ చేయించారు.

విశాఖ పోర్టుకు ఎల్పీజీ నౌకలు

>> భారతదేశంలోని ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు నుంచి బయలుదేరినట్లు సమాచారం. మార్చి 30న రెండు ఎల్పీజీనౌకలు విశాఖ చేరుకోనున్నాయి. నెదర్లాండ్స్‌లోని లోడింగ్ పోర్టు నుంచి 24 టీఎంఎటి ఎల్పీజీతో హెల్లాస్ గ్లాడియేటర్ నౌక రానుండగా, అమెరికా నుంచి 24 టీఎంఎటి గ్యాస్‌తో గ్యాస్ జూపిటర్ నౌక పోర్టుకు చేరుకోనుంది.ఇదిలా ఉండగా, గత నెలలో కూడా ఎల్పీజీ నౌకల రాకపోకలు నమోదయ్యాయి. ఖతార్‌లో లోడింగ్ పూర్తి చేసుకున్న లూపినస్ నౌక 22 టీఎంఎటి ఎల్పీజీతో ఫిబ్రవరి 26న విశాఖపట్నం చేరుకుని, మార్చి 3న తిరిగి బయలుదేరింది. అలాగే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి 26 టీఎంఎటి ఎల్పీజీతో వచ్చిన ఎఐ వుకిర్ నౌక మార్చి 7న పోర్టుకు చేరుకుని, మార్చి 12న ప్రయాణంకొనసాగించింది.పోర్టులో ఎల్పీజీ దిగుమతులు కొనసాగుతుండటంతో ఇంధనసరఫరా వ్యవస్థకు మరింత బలాన్నిచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు.

పట్టణాల్లో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్

>> అనుగుణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్‌పిజి ధరల పెరుగుదల సరఫరా ఇబ్బందులను అధిగమించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని యుద్ధప్రాతిపదికన ప్రోత్సహించాలని మంత్రివర్గం నిర్ణయించిందని పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విజయవాడ,గుంటూరు,విశాఖపట్నం, తిరుపతి,నెల్లూరు,కాకినాడ, కర్నూల్లో రాబోయే 30రోజుల్లో లక్ష కొత్త పిఎన్జీ కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఇందుకోసం మున్సిపల్ శాఖ నుంచి రావలసిన అనుమతులను కేవలం 24గంటల్లోనే మంజూరు చేయాలని ముఖ్యమంత్రి అదేశించారని మంత్రి తెలిపారు.ఆధార్‌తోనే కనెక్షన్ గతంలో దీపం పథకం కింద లబ్ధిపొందిన వారందర్ని పిఎన్జీ నెట్ వర్క్‌లోకి చేర్చుతామని మంత్రి ప్రకటించారు.ఎల్‌పిజి సిలిండర్లతో పోలీస్తే ఇది30శాతం తక్కువ ఖర్చుతో కూడుకుందని చెప్పారు. ఇకపై సిలిండర్ అయిపోతుందన్న భయం,బుకింగ్ కోసం ఎదురుచూపులు ఉండవు.24గంటల నిరంతర పిఎన్జీ గ్యాస్ సరఫరాతో గృహిణులు కష్టాలు తీరనున్నాయని అని మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు.

పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు

>> తగలబెట్టి ఉండొచ్చుని మంత్రి పార్థసారథి అన్నారు. పట్టణాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ (శివిబి) కనెక్షన్లను 9 లక్షల వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పీఎన్‌జీ వినియోగదారులకు దీపం పథకం కింద రాయితీలు కొనసాగించనున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న బస్సు ప్రమాదాలపై కూడా క్యాబినెట్ చర్చించి రోడ్ల నాణ్యత, వాహనాల అనుమతులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

అగ్ని ప్రమాదాలపై విచారణ: ఇక అమరావతిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపై ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించింది. కొన్ని ఘటనలు ఉద్దేశపూర్వకంగా జరిగి ఉండొచ్చుని భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మొత్తానికి, అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు. ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్5ను సవరించి, సీఆర్డీఏ పరిధిలోని అమరావతిని రాష్ట్ర రాజధానిగా చేర్చాలని మంత్రివర్గం తీర్మానించింది. భవిష్యత్తులో ఎవరూ రాజకీయ కారణాలతో రాజధానిని మార్చకుండా ఉండేందుకు అసెంబ్లీలో కూడా ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని దెబ్బతీసిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అమరావతిని రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

వారం - వర్జ్యం

27-03-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
నవమి ఉ.10.08
పునర్వసు మ.3.26
వర్జ్యం : రా.11.15-రా.12.49
దు.ఉ.8.33-ఉ.9.22, 2)మ.12.37-మ.1.26
శుభసమయం:ఉ.10.30-11.00
రాహుకాలం - ఉ.10.30-12.00

వార్తాఫలం

మేషం: విదేశాలలో ఉన్న మీ సన్నిహిత వర్గం తిరిగి చేరువ అవుతుంది. నరఘోష అధికంగా వుంటుంది.దైవబలం అవసరం.

వృషభం: శుభకార్యాలు మానసిక ప్రశాంతతకు కారణం అవుతుంది. ఆర్థిక వరమైన సర్దుబాటును అద్భుతముగా చేయగలుగుతారు.

మిథునం: మీ స్వంత ఆలోచనలు అమలు చేసే ముందు పూర్వపరాలు మీ జీవిత భాగస్వామితో చర్చించడం మరవవద్దు.

కర్కాటకం: ఒకానొక కీలక విషయంలో ఇతరుల సూచనలు పాటించి భంగపడవలసి రావచ్చు. జాగ్రత్త వహించండి.

సింహం: వాహనాలు నడిపేటప్పుడు మెలుకువ అవసరం. సంగీత, సాహిత్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

కన్య : కుటుంబ బాధ్యతలు సకాలంలో నిర్వహిస్తారు. సంతాన పురోభివృద్ధి సాధిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

తుల : వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించవలసి వస్తుంది. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

వృశ్చికం: ముఖ్యమైన అతికీలకమైన పత్రాలు, డాక్యుమెంట్స్ భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. వాహన సౌఖ్యం.

ధనుస్సు: ఆధ్యాత్మిక భావాలకు ప్రాముఖ్యత ఇవ్వడం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుంది. నిదానమే ప్రధానమన్న ఆర్యోక్తిని పాటించండి.

మకరం: జీవిత భాగస్వామి అభి ప్రాయాలకు ఎక్కువగా ప్రాధ్యాన్యతనిస్తారు. మాటమీద నిలబడే వ్యక్తిగా మంచిపేరు సంపాదిస్తారు.

కుంభం: మీ గురించి చెడుగా ప్రచారం చేసే వారితో వాదించడం కన్నా దూరంగా ఉండటం మంచిదని భావిస్తారు.

మీనం: ఖర్చులను అదుపు చేసే చర్యలు ఎటువంటి ఫలితాలు ఇవ్వలేకపోతాయి. ఉద్యోగస్తులకు అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నేవీ చీఫ్ హతం

>> ఇరాన్‌కూడా ఖతార్, సౌదీ అరేబియా, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలోని చమురు, గ్యాస్ క్షేత్రాలే లక్ష్యంగా దాడులుచేసింది. ఇదిలా ఉంటే భూతల దాడులుచేసేందుకు అమెరికా, ఇజ్రాయెల్‌లు ప్రయత్నిస్తూ అందుకు మూల్యం కూడా తీవ్రస్థాయిలోనే ఉంటుందని, అదే జరిగితే ఆ రెండుదేశాలు అతిపెద్ద తప్పుచేసినట్లు భావించాల్సిందేనని అన్నారు. ఇరాన్ రాయబారి అలిబహ్రైనీ మాట్లాడుతూ హార్ముజ్ జలసంధిలో యధావిధిగా ఆ శతృదేశాలుమినహా ఇతర దేశాలకు రాకపోకలు యధావిధిగానే కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇదిలా ఉంటే అబూదాబిపై ఇరాన్‌జరిపిన క్షిపణి దాడుల్లో ఇద్దరుప్రాణాలు కోల్పోయారు. ఒకరు భారతీయుడు మృతుల్లో ఉన్నారు. యుఎఇ ఇరాన్‌క్షిపణులను అడ్డుకుంటున్నప్పటికీ క్షిపణి శకలాలు పడి ఇద్దరూ చనిపోయినట్లు తేల్చారు. ఇదిలా ఉంటే ఇరాన్‌దాడులను జోర్డాన్ తీవ్రంగా ఖండించింది. ఆదేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తోందని ఇరాన్‌పై మండిపడింది. కాగా బుధవారం జరిగిన దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్‌కోర్ నేవీచీఫ్ ఆలిరెజాతంగ్సిరిని మట్టుబెట్టామని ఇజ్రాయెల్‌ప్రకటించింది. చీఫ్‌తోపాటే మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు మృతిచెందారని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్‌కట్జ్ వెల్లడించారు. హార్ముజ్‌జలసంధి మూసివేతను అలీరెజానే పర్యవేక్షించారన్న సమాచారంతో ఇజ్రాయెల్ ఆయన్నే టార్గెట్‌చేసుకుందని సమాచారం. అలాగే ఇరాన్‌కూడా ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణుమౌలిక సదుపాయాల పరిశ్రమలపైనా దాడులుచేసినట్లు ఐఆర్‌జిసి ప్రకటించింది. రష్యా చమురు రవాణా చేస్తున్న ట్యాంకర్ నౌకపై డ్రోన్ బోటు దాడి చేసింది. టర్కీ తీరం సమీపంలోని నల్ల సముద్రంలో ఈ సంఘటన జరిగింది. ఈ దాడి వల్ల నౌక బ్రిడ్జిపై పేలుడు సంభవించిందని, ఇంజిన్ రూమ్‌లోకి నీరు ప్రవేశించిందని తుర్కియే మీడియా పేర్కొంది. షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం సియెర్రా లియోన్ జెండా కలిగిన ఎంటి అల్టురా నౌక సుమారు 10 లక్షల బ్యారెల్స్ ముడి చమురుతో రష్యాలోని నోవోరోస్సిస్క్ ఓడరేవు నుంచి బయలుదేరింది. యూరోపియన్ యూనియన్, బ్రిటన్ దీనిపై ఆంక్షలు విధించాయి. ఇస్తాంబుల్ బోస్పరస్ జలసంధికి సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న ఈ ట్యాంకర్‌ను డ్రోన్ బోటు ఢీకొట్టినట్లు తుర్కియే వెల్లడించింది. తన మిత్రదేశం అయిన ఇరాన్‌కు రష్యా ఆపన్న హస్తం అందిస్తోంది. డ్రోన్లను సరఫరాచేయడంతోపాటు ఇరాన్‌కు శతృదేశాల సమాచారం మొత్తం తన నిఘా వ్యవస్థలతో అందించేందుకు ఏర్పాట్లుచేస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంలో అమెరికా ఏతరహాలో వ్యవహరించిందో అదే వ్యూహాన్ని ఇపుడు రష్యా ఇరాన్‌యుద్ధంపరంగా అమెరికాపై ప్రయోగించింది. అలాగే ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంచేసుకోవాలని భావిస్తే అమెరికా, ఇజ్రాయెల్‌సేనలు సమూలంగా నాశనం అవుతాయని హెచ్చరించిన ఇరాన్ ఖర్గ్ ద్వీపంలో మందుపాతరలు అమర్చినట్లు నిఘా సంస్థలు హెచ్చరించాయి. అలాగే అక్కడకు భారీగా బలగాలు కూడా తరలిస్తోంది.అమెరికాసైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పాలంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ పిలుపునిచ్చింది. అమెరికా బేస్‌లపై తమ దాడులకు భయపడియుఎస్‌సైనికులు ఇతరప్రాంతాల్లో తలదాచుకుంటున్నారని ఇరాన్ ప్రకటించింది. వీరికి ఆశ్రయం ఇచ్చిన దేశాలపైనా తాము దాడులుచేయాల్సి వస్తుందని హెచ్చరించింది. తమ దాడుల్లో మొత్తం 13సైనిక స్థావరాలు దెబ్బతిన్నట్లు ఇరాన్ ప్రకటించింది.

జీ7 కూటమి సదస్సుకు ప్రధాని మోడీ: జూన్ 15,17వరకూ ఫ్రాన్స్‌లో పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 26:ప్రధాని మోడీ మరో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లనున్నారు. జూన్ 15 నుంచి 17 వరకు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 సదస్సులో పాల్గొంటారు. ఫ్రాన్స్ విదేశీ వ్యవహారాల మంత్రి జీన్‌నోయెల్ బారోట్ గురువారం అబ్బే డెస్ వాక్స్ డిసెర్నేలో జరిగిన జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్‌తో చర్చలు జరిపారు. ఈ సదస్సులో ప్రధాని మోడీ పాల్గొంటారని వెల్లడించారు. ఈ మంత్రుల సమావేశంలో మధ్యప్రాచ్యంలోని పరిస్థితులపై విస్తృతంగా చర్చలు జరిపారు. హార్ముజ్ జలసంధిపై సంయుక్తంగా పని చేయడానికి సన్నిహిత సమన్వయ్యాన్ని కొనసాగించాలని భారతదేశంలోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం తెలిపింది. ఇక జీ7 కార్యకలాపాలకు భారతదేశం అందించిన సహకారాన్ని ఫ్రాన్స్ అభినందించింది.

కాకినాడలో అంతర్జాతీయ రివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్

15 దేశాలలోని 35కు పైగా పాల్గొంటున్న అంతర్జాతీయ కొనుగోలుదారులు

కాకినాడ,మార్చి 26,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: అంతర్జాతీయ రివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్ (ఆర్ బిఎస్ఎం) గురువారం కాకినాడ ఎస్ ఆర్ యం టి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది.ఆంధ్రప్రదేశ్ యం ఎస్ యం ఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎంఎస్ఎంఇ డిసి) ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఓ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మూడు రోజులపాటు కాకినాడ లో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని యం ఎస్‌యం ఈ, స్టార్టప్‌లకు అంతర్జాతీయ కొనుగోలు దారులతో నేరుగా కలిసే ఉచిత వేదికను అందిస్తుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తం గా 350కి పైగా ఈఎంఎస్ఎంఇఎస్ నమోదు చేసుకున్నాయి.ఈ ఆర్ బి ఎస్ యం లో 15 దేశాలకు చెందిన 35కి పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇఎస్‌కు ఉన్న పోటీ ప్రయోజాలను దృష్టిలో ఉంచుకుని రెండు ముఖ్య ఎగుమతి రంగాల నుంచి ఉత్పత్తులను కొనుగోలు చేయడంపై వీరు ఆసక్తి చూపుతున్నారు.ప్రాధాన్య రంగాలైన వ్యవసాయ ఆహార ఉత్పత్తులు బియ్యం, మిల్లెట్స్, మసాలాలు, కాఫీ మరియు కాఫీ ఉత్పత్తులు, చక్కెర మరియు చక్కెర ఉత్పత్తులు, జీడిపప్పు, తినదగిన వంట నూనెలు మరియు కొవ్వులు, ప్రాసెస్ చేసిన మరియు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, పండ్లు మరియు వాటి ఉత్పత్తులు, పశువుల ఆహారం, వ్యవసాయ ఆధారిత మొక్కల మరియు కూరగాయల సారాలు, ఇతర విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులు,టెక్స్టైల్స్ రెడీమేడ్ . ఈ రంగాలు కాకినాడ మరియు తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న బలమైన వ్యవసాయ మరియు పారిశ్రామిక వనరులకు అనుకూలంగా ఉండి, ఎగుమతుల పెరుగుదలకు మంచి అవకాశాలను కల్పిస్తాయి.ఏపి యం ఎస్ యం ఈ సీఈవో విశ్వ. ఎంమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య, తరహా పరిశ్రమల ను శక్తివంతం చేయడంలో మరియు వాటిని ప్రపంచ మార్కెట్లతో అనుసంధానిం చడంలో పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఆర్ బి ఎస్ ఎం వంటి వేదికలు స్థానిక వ్యాపారులను అంతర్జాతీయ అవకాశాలతో కలిపే కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. కాకినాడ అసిస్టెంట్ కలెక్టర్ మనీషా మాట్లాడుతూ, కాకినాడ మరియు తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ ప్రాసెసింగ్ మరియు అనుబంధ పరిశ్రమల్లో అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ ఆర్ బి ఎస్ ఎం ద్వారా స్థానిక ఎంఎస్ఎంఇ ఎస్ కు కొత్త ఎగుమతి అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఏ పి.యం ఎస్ యం ఈ డిసి చైర్మన్ తమ్మి రెడ్డి శివశంకర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఆవిష్కరణలు మరియు వ్యాపారరంగాలను ప్రోత్సహించే బలమైన వాతావరణాన్ని నిర్మిస్తున్నదన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నల్లపనేని మురళి మోహన్, పోతుల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, ప్రధన విజయరాం,నల్లే వీర ప్రసన్న, అంబటి భూలక్ష్మి, జగన్నాధరావు రాపర్ల, డా. చిన్నరాజు గుడిపూడి పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.అంతకు ముందు ఎఫ్ఐఇఓ సదరన్ రీజన్ జాయింట్ డైరెక్టర్ జనరల్ ఉన్నికృష్ణన్ కె ప్రారంభ వ్యాఖ్యలుచేశారు.ఈరివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్ ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇఎస్ కోసం రూ పొందించిన వేదికఅని, ఇది అంతర్జాతీయ కొనుగోలుబదారులతో నేరుగా సంప్రదింపులు జరపవచ్చు

వడ్డెర్లకు మైనింగ్ లీజులు

● వడ్డెర సొసైటీలకు 15శాతం కేటాయింపులు ● సీనరేజీలో 50శాతం మినహాయింపు బిల్లుకు కేబినెట్ ఆమోదం ● సీఎం చంద్రబాబుకు, డి.సిఎం పవన్‌కు, మంత్రి లోకేశ్ ధన్యవాదాలు తెలిపిన మంత్రి సవిత

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష ్యమని, వారిని ఆర్థికంగా మేలు చేయడమే సిఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయింపుల్లో 15శాతం మేర రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. సీనరేజీలో 50శాతం మినహాయింపు ఇవ్వడానికి కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం నిర్వహించిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి బిల్లు కూడా ఆమోదించిందని తెలిపారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై హర్షం వ్యక్తంచేశారు. మాటల నిలబెట్టుకున్నందకు సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారని, ఆ సమయంలో వడ్డెర సామాజిక వర్గీయులు ఆయన్ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారన్నారు. రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకోవడం తమ జీవనోపాధిని, ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తాము గౌరవప్రదంగా జీవనం సాగిస్తామని మంత్రి లోకేశ్‌కు అప్పట్లో వినతిపత్రం అందజేశారు. వడ్డెర సామాజిక వర్గీయులు వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భేటీ అయిన మంత్రిమండలి సమావేశంలో మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం మేర రిజర్వేషన్లు కేటాయిస్తూ మంత్రిమండలి ఆమోదం తెలివడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. సీనరేజీలో కూడా 50 శాతం ఫీజు మినహాయించాలని ఆ బిల్లులో ఉందన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చినందుకు సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు, మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. మైనింగ్ లీజుల్లో కేటాయింపులు, సినరేజీ మినహాయింపులపై కూటమి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీ చేయనుందని వెల్లడించారు. త్వరలో ప్రారంభం కాబోయే ఆదరణ 3.0 పథకంలో వడ్డెర్లకు ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మైనింగ్‌లో వినియోగించేలా వడ్డెర్లకు ఆధునిక మిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. వెనుకబడిన వడ్డెర్లను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సిఎం చంద్రబాబు లక్ష ్యమన్నారు. అందుకనుగుణంగా మైనింగ్ లీజుల కేటాయింపుల్లో వడ్డెర సొసైటీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

ఆస్తి పన్ను బకాయిలో 50శాతం వడ్డీ రాయితీ

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలో ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై విధించిన వడ్డీలో 50శాతం రాయితీని ప్రకటించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెల 31తో ఈ గడువు ముగియనుందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 123 పురపాలక సంఘాల పరిధిలో గత 8 ఏళ్లుగా పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలు భారీగా ఉన్నాయి. అసలు మొత్తం రూ.2,636 కోట్లు కాగా, దానిపై వడ్డీ రూ.3,436 కోట్లకు చేరింది. మొత్తం కలిపి ప్రజలు ప్రభుత్వానికి రూ.6,072 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈ భారీ మొత్తం ప్రజలకు భారంగా మారుతుందని భావించిన ప్రభుత్వం, వడ్డీపై 50శాతం రాయితీని కల్పించింది. దీని ప్రకారం బకాయి దారులు ఈ నెల 31లోగా పన్ను చెల్లిస్తే వారికి వడ్డీలో సగం మినహాయింపు లభిస్తుంది. ఈ రాయితీతో ప్రజలకు సుమారు రూ.1,718 కోట్ల మేర లబ్ధి చేకూరనుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఈ నెల 16న రాయితీ ప్రకటన చేయగా ఆ తర్వాత పన్ను వసూళ్లు పెరిగాయని అధికారులు తెలిపారు. అయితే, ఈ రాయితీ అమలులో రెండు విధానా లను అనుసరిస్తున్నారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 15 మధ్య వడ్డీతో సహా బకాయిలు చెల్లించిన వారికి, వారికి వర్తించే 50 శాతం వడ్డీ రాయితీ మొత్తాన్ని 2026-27 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నులో సర్దుబాటు చేయనున్నారు. ప్రభుత్వ ప్రకటన తర్వాత ప్రస్తుతం బకాయిలు చెల్లించేవారికి మాత్రం నేరుగా 50శాతం వడ్డీని తగ్గించి వసూలు చేస్తున్నారు.

VISAKHAPATNAM INDUSTRIAL WATER SUPPLY COMPANY LIMITED

TN No:- 19/2025-2026/SGM/GM(VIWSCO) dt. 25-03-2026.

No. of Works = 1 Value of Work - Rs. 56.81 Lakhs

Downloading starting Date:- 26-03-2026

Tender Closing Date:- 10-04-2026

Further Details at http://tender.apeprocurement.gov.in

O/o GM(VIWSCO) Cell No. 8187898428

Sd/- SGM(VIWSCO)

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫినోకేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం.	13(2) నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది
(లోన్ ఎ/సి నెం.), 23660000470103, రాయపాటి రాజేష్ రాయపాటి చిన్నమ్మాల్	21-జనవరి-25 రూ. 8,65,813/- రూ. ఎనిమిది లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల పదమూడు మాత్రమే 16-జనవరి-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా ఒంగోలు ఎస్.ఆర్. ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా ముక్తినూతలపాడు గ్రామం ఎస్ నెం.179/3 డోర్ నెం.10-15కు దగ్గర అసెస్మెంట్ నెం. 1035044830 ఎసిసి ఇల్లు మరియు స్థలం. సరిహద్దులు. తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: నూక బ్రహ్మయ్య యొక్క ఏసీసీ ఇల్లు, ఉత్తరం: దొండి వెంకటేశ్వర్లు ఖాళీ స్థలం, దక్షిణం: రామారావు ఖాళీ స్థలం		
(లోన్ ఎ/సి నెం.), 21660000231228, పిట్ల బ్రహ్మయ్య పిట్ల ఈశ్వరమ్మ	21-జనవరి-25 రూ. 7,26,255/- రూ. ఏడు లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల యాభై ఐదు మాత్రమే 16-జనవరి-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా ఒంగోలు SRO కొత్తపట్నం మండలం మదనూరు గ్రామ పంచాయితీ మదనూరు గ్రామం ఎస్ నెం 550/1 ఆస్తి 2385 చదరపు అడుగులు లేదా 265 చదరపు గజాల స్థలంలో అన్ని సౌలభ్య హక్కులతో సరిహద్దులుగా ఉంది RCC నిర్మాణం ఈ 1250 చదరపు అడుగుల తూర్పు: పిట్ల అంకరాజు స్థలం ఇటువైపు 45 అడుగుల పశ్చిమాన ప్రధాన రహదారి ఇటువైపు 45 అడుగులు, ఉత్తరం: పిట్ల రామయ్య స్థలం ఈ వైపు 53 అడుగులు, దక్షిణం: నలప చంద్రశేఖర్ స్థలం ఈ వైపు 53 అడుగులు		
(లోన్ ఎ/సి నెం.), 23660000542979 & 24660001569329, నాయుడు సురేష్ నాయుడు జాన్సీ రాణి	21-జనవరి-25 రూ. 5,61,252/- రూపాయలు ఐదు లక్షల అరవై ఒక్క వేల రెండు వందల యాభై రెండు మాత్రమే 16-జనవరి-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్.డి. కొత్తపట్నం మండలం, కె. పల్లిపాలెం గ్రామ పంచాయితీ, H/O అల్లూరు కొత్తపట్నం గ్రామం, సర్వే నం. 1498, ఇంటి నం. 10-13 సమీపంలో, అసెస్మెంట్ నం. 1149. ఆస్తి హద్దులు: ఈ హద్దుల లోపల 10.11 గడీలు లేదా 81.22 చదరపు గజాలు లేదా 67.90 చదరపు మీటర్ల స్థలం ఉంది; ఇందులో 355 చదరపు అడుగుల ఏసిసి గృహం అన్ని అమరికలు మరియు సౌలభ్య హక్కులతో సహా నిర్మించబడి ఉంది. తూర్పు: కొంతమేర ఉమ్మడి దారి, కొంతమేర నాయుడు రమేష్ ఆస్తి; పడమర: ఆకుల శ్రీనివాసులు ఆస్తి; ఉత్తరం: సంకే ఆలయ్య ఆస్తి; దక్షిణం: రమణి సుబ్బారావు ఆస్తి.		
(లోన్ ఎ/సి నెం.), 22660001209682 & 24660000269001, అయిల పాలచంద్రరావు, అయిల పల్లారమ్మ.	4-ఏప్రిల్-25 రూ. 7,08,988/- రూపాయలు ఏడు లక్షల ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది మాత్రమే 26-మార్చి-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు S.R. కొత్తపట్నం మండలం, K. పల్లెపాలెం గ్రామ పంచాయితీ, H/O అల్లూరు కొత్తపట్నం గ్రామం, సర్వే నం. 2144/2 నందు గల స్థిరాస్తి మొత్తం అదంతా. ఇందులో 135.1 చదరపు గజాల స్థలం ఉంది; ఇంటి నం. 10-306/1, అసెస్మెంట్ నం. 671 గల RCC భవనం మరియు స్థలం. ఆస్తి హద్దులు: ఈ హద్దుల లోపల 135.1/9 చదరపు గజాలు లేదా 113.484 చదరపు మీటర్ల స్థలం ఉంది; ఇందులో 360 చదరపు అడుగుల.. అన్ని అమరికలు మరియు సులభతర హక్కులతో కూడిన RCC భవనం. తూర్పు: వల్లభోయిన సుబ్బారావు గారి ఇల్లు, పడమర: పంచాయితీ రహదారి, ఉత్తరం: పనమల రమణయ్య గారి ఇల్లు, దక్షిణం: అయిల గోపాలం		
(లోన్ ఎ/సి నెం.), 23660000957178, కొక్కిలిగడ్డ ఆదిలక్ష్మి, కొక్కిలిగడ్డ నాగేశ్వరరావు	31-అక్టోబర్-25 రూ. 8,33,703/- ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల మూడు మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - ఒంగోలు S.R. - కొత్తపట్నం మండలం - గుండమాల గ్రామ పంచాయితీ పరిధి - పదర్తి గ్రామకంఠం - సర్వే నం. 462 - ఇంటి నం. 9-23 - అసెస్మెంట్ నం. 533 - సరిహద్దుల మధ్య ఉన్న RCC ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల లోపల 27 గడీలు లేదా 216 చదరపు గజాలు లేదా 180.576 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం ఉంది; ఇందులో అన్ని అమరికలు మరియు సులభతర హక్కులతో కూడిన 348 చదరపు అడుగుల RCC భవనం ఉంది. తూర్పు: పిన్ని ములయ్య గారి ఆస్తి, పడమర: రహదారి, ఉత్తరం: కొక్కిలిగడ్డ వెంకటేశ్వర్లు గారి ఆస్తి, దక్షిణం: కొక్కిలిగడ్డ సుబ్బారావు గారి ఆస్తి		
(లోన్ ఎ/సి నెం.), 22630000034837, పొన్నం సురేష్, పొన్నం సీతా మహాలక్ష్మి	25-నవంబర్-25 రూ. 7,26,072/- రూ. ఏడు లక్షల ఇరవై ఆరు వేల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే 24-నవంబర్-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు SR, కొత్తపట్నం మండలం, ఈతముక్కల గ్రామ పంచాయితీ, ఈతముక్కల గ్రామం, సర్వే నం. 659/1, ఇంటి నం. 11-44B, అసెస్మెంట్ నం. 1624. 1742 చదరపు అడుగుల విస్తీర్ణం గల స్థలం, అందులో ఒక RCC భవనం ఉంది. సరిహద్దుల లోపల ఉన్న స్థల విస్తీర్ణం: 1742 చదరపు అడుగులు లేదా 193.5/9 చదరపు గజాలు లేదా 161.827 చదరపు మీటర్లు లేదా 24.12 గడీలు; ఈ స్థలంలో 720 చదరపు అడుగుల RCC భవనం, అన్ని అమరికలు మరియు సౌలభ్య హక్కులతో సహా ఉంది. తూర్పు: పొన్నం రామారావు ఆస్తి, పడమర: పొన్నం మల్లికార్జున రావు ఆస్తి, ఉత్తరం: దారి, దక్షిణం: పొన్నం సాయి ఆస్తి		
(లోన్ ఎ/సి నెం.), 23660000669080, కాశి శివ, కాశి రాధ	28-నవంబర్-25 రూ. 5,92,788/- ఐదు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే 28-నవంబర్-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు SR, కొత్తపట్నం మండలం, రంగయ్యపాలెం గ్రామ పంచాయితీ, పాదర్తి గ్రామం, సర్వే నం. 561, అసెస్మెంట్ నం. 147. ఇంటి నం. 49/101 గల ఆస్తి. సరిహద్దుల లోపల ఉన్న స్థల విస్తీర్ణం: 27 గడీలు లేదా 216 చదరపు గజాలు లేదా 180.59 చదరపు మీటర్లు; ఈ స్థలంలో 237 చదరపు అడుగుల RCC ఇల్లు, అన్ని అమరికలు మరియు సౌలభ్య హక్కులతో సహా ఉంది. తూర్పు: ఒసుపల్లి కృష్ణ ఆస్తి, పడమర: రహదారి, ఉత్తరం: ప్రాథమిక పాఠశాల, దక్షిణం: కాశి వెంకటేశ్వర్లు ఆస్తి		
(లోన్ ఎ/సి నెం.), 23660001875564, రసాని మునీంద్ర, రసాని అంజలి	4-డిసెంబర్-25 రూ. 6,59,678/- రూ. ఆరు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే 2-డిసెంబర్-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - అమ్మనబ్రోలు S.D. - ఒంగోలు మండలం - దేవరంపాడు గ్రామం, సర్వే నం. 266 - గుండాయపాలెం గ్రామ పంచాయితీ పరిధి (H/O), ఇంటి నం. 2-299 - అసెస్మెంట్ నం. 264 - ACC ఇల్లు మరియు స్థలం. దీనికి గల సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 242 చదరపు గజాల స్థలం ఉంది; ఇందులో అన్ని అమరికలు మరియు సౌలభ్య హక్కులతో కూడిన 473 చదరపు అడుగుల ACC ఇల్లు ఉంది. తూర్పు: నాయుడు రాములు గారి ఇల్లు; పడమర: పంచాయితీ రహదారి; ఉత్తరం: సూరిమిల్ల శ్రీరామ మూర్తి గారి ఇల్లు; దక్షిణం: సింగోతు నారాయణ గారి ఇల్లు.		
(లోన్ ఎ/సి నెం.), 23630000053939, పురుషోత్తం బాబు గోవిందు, గోవిందు రాధ	28-మే-25 రూ. 25,42,157/- ఇరవై ఐదు లక్షల నలభై రెండు వేల నూట యాభై ఏడు రూపాయలు మాత్రమే 27-మే-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, పీలేరు ఉప-జిల్లా, సదుం మండలం, సదుం గ్రామ పంచాయితీ, సదుం గ్రామం, వార్డు నం. 6, సిబ్బల హరిజనవాడ ప్రాంతం, ఇంటి నం. 70/1A1 సమీపంలో ఉన్న స్థలం. ఈ స్థలం కొలతలు: తూర్పు నుండి పడమర వైపున ఇరువైపులా 50 అడుగులు లేదా 15.250 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వైపున ఇరువైపులా 30 అడుగులు లేదా 9.150 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 166.66 చదరపు గజాలు లేదా 41 అంకణాల స్థలం, సరిహద్దులు: తూర్పు - రోడ్డు, పడమర - కళ్యాణ్ స్థలం, ఉత్తరం - రాజా రెడ్డి స్థలం, దక్షిణం - శివ ఇల్లు.		
(లోన్ ఎ/సి నెం.), 23660000973167, K. జయంతి కుమార్, K. సుకన్య, K. ఈశ్వరి, K. గోవిందయ్య	28-నవంబర్-24 రూ. 3,93,871/- రూపాయలు మూడు లక్షల తొంభై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఒకటి మాత్రమే 13-నవంబర్-24 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: (K. గోవిందయ్య గారికి అనుకూలంగా, తేదీ 19.04.2023న నమోదు చేయబడిన బహుమతి దస్తావేజు సంఖ్య 1374/2023 ప్రకారం) చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప జిల్లా, చిత్తూరు Z.P., తవనంపల్లి, దిగువమోదలపల్లి గ్రామ పంచాయితీ, T. పుత్తూరు గ్రామ ఖాతా పరిధిలోని వాడిపల్లి గ్రామం నందు; సర్వే నం. 200లో, ఇంటి నం. 2B1-102 గల RCC ఇల్లు మరియు ఖాళీ స్థలం. స్థల కొలతలు: తూర్పు నుండి పడమర 18.5 అడుగులు లేదా 5.642 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 20.10 అడుగులు లేదా 6.130 మీటర్లు; మొత్తం స్థల విస్తీర్ణం 371.85 చదరపు అడుగులు లేదా 41.31 చదరపు గజాలు. ఈ స్థలంలో నిర్మించబడిన RCC ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమర 16.5 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 18.10 అడుగులు; ఇంటి విస్తీర్ణం 298.65 చదరపు అడుగులు. ఇందుతో పాటు ఆస్తిపై ఉన్న ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి కూడా వర్తిస్తాయి. సరిహద్దులు: తూర్పు - దారి మరియు చిన్నబ్బ గారి ఇల్లు; పడమర - దాము గారి ఇల్లు; ఉత్తరం - దొరస్వామి గారి స్థలం; దక్షిణం - హరిబాబు గారి స్థలం.		
(లోన్ ఎ/సి నెం.), 23660001374977, N. రాజగోపాల్, N. భారతి	24-డిసెంబర్-24 రూ. 8,62,947/- రూపాయలు ఎనిమిది లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల నలభై ఏడు మాత్రమే 12-డిసెంబర్-24 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప-జిల్లా, చిత్తూరు జిల్లా పరిషత్, తవనంపల్లి మండలం, దిగువ మోదలపల్లి గ్రామ పంచాయితీ, T. పుత్తూరు గ్రామ ఖాతాల పరిధిలో; సర్వే నం. 378/2D లో 0.35 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న RCC ఇల్లు. దీని హద్దులు: తూర్పు-పడమర 33 అడుగులు లేదా 10.065 మీటర్లు, ఉత్తరం-దక్షిణం 22 అడుగులు లేదా 6.71 మీటర్లు కొలతలతో, 726 చదరపు అడుగులు లేదా 80.66 చదరపు గజాలు విస్తీర్ణం కలిగిన RCC ఇల్లు; దీనితో పాటు అందులోని ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి. హద్దులు: తూర్పు - వీధి, పడమర - C. గుణశేఖర్ రెడ్డి భూమి, ఉత్తరం - C. గుణశేఖర్ రెడ్డి భూమి, దక్షిణం - వీధి.		
(లోన్ ఎ/సి నెం.), 21660000675551 & 22660001141528; C. శశికుమార్, C. కృష్ణమూర్తి, C. రేణుక.	27-మార్చి-25 రూ. 4,19,635/- రూపాయలు నాలుగు లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఐదు మాత్రమే 26-మార్చి-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: (శ్రీ C. శశికుమార్ గారికి అనుకూలంగా తేదీ 06-10-2021న నమోదు చేయబడిన భాగపంపకాల దస్తావేజు ప్రకారం) చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప-జిల్లా, చిత్తూరు జిల్లా పరిషత్, తవనంపల్లి మండలం, దిగువ మోదలపల్లి గ్రామ పంచాయితీ, నం. 60 T. పుత్తూరు గ్రామ ఖాతాల పరిధిలో, సర్వే నం. 204/2C లో ఉన్న స్థిరాస్తి RCC ఇల్లు మరియు ఇంటి ఖాళీ స్థలం మొత్తం అదంతా. దీని కొలతలు: తూర్పు-పడమర 30 అడుగులు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం-దక్షిణం 30 అడుగులు. లేదా 9.15 మీటర్లు; మొత్తం 900 చదరపు అడుగులు లేదా 100 చదరపు గజాల స్థలం. ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం తూర్పు-పడమర 25 1/2 అడుగులు, ఉత్తర-దక్షిణ 25 అడుగుల కొలతలతో, మొత్తం 637.5 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగి ఉంది. ఆ ఇంటికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, వెంటిలేటర్లు, అంతస్తులు, విద్యుత్ పరికరాలు, పైకప్పులు, విద్యుత్ సర్వీస్ నం. 966 మొదలైనవన్నీ దీనిలో అంతర్భాగం. ప్రస్తుతం దీని ఇంటి నంబరు 6-7; ఆ భవనానికి సంబంధించిన అన్ని స్థిర మరియు అమర్చిన వస్తువులు కూడా దీనిలో చేర్చబడ్డాయి. తూర్పు: పురుషోత్తం గారి ఇల్లు; పడమర: C. వరదయ్య గారి స్థలం; ఉత్తరం: C. కృష్ణమూర్తి గారు తమ వద్ద ఉంచుకున్న స్థలం; దక్షిణం: C. కృష్ణమూర్తి గారు తమ వద్ద ఉంచుకున్న 9 అడుగుల వెడల్పు గల దారి.		
(లోన్ ఎ/సి నెం.), 21660000515824 & 22660000747005, N. సురేంద్రబాబు, N. రామలక్ష్మి	31-జనవరి-25 రూ. 7,71,197/- ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే 16-జనవరి-25 నాటికి.	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప-జిల్లా, చిత్తూరు జిల్లా, తవనంపల్లి మండలం, మోదలపల్లి గ్రామ పంచాయితీ, T. పుత్తూరు గ్రామం ఖాతాలు, సర్వే నం. 201/2 నందు గల RCC భవనం మరియు ఖాళీ స్థలంతో కూడిన స్థిరాస్తి మొత్తం అదంతా. దీని కొలతలు తూర్పు-పడమర 31 అడుగులు లేదా 9.455 మీటర్లు; ఉత్తర-దక్షిణ 25 అడుగులు లేదా 7.625 మీటర్లు. మొత్తం 775 చదరపు అడుగులు లేదా 86.11 చదరపు గజాల స్థలం. ఆ స్థలంలో నిర్మించిన RCC భవనం తూర్పు-పడమర 31 అడుగులు, ఉత్తర-దక్షిణ 25 అడుగుల కొలతలతో ఉంది. మరియు ఆ గృహం యొక్క డోర్ నం. 6/20, విద్యుత్ సర్వీస్ నం 5633204000490, మరియు ఆ భవనంలో ఉన్న అన్ని స్థిర పరికరాలు మరియు అమరికలు. తూర్పు: A. గోపి గారి గృహం, పడమర: N. చిట్టెమ్మ గారి గృహం, ఉత్తరం: వరదయ్య గారి గృహం, దక్షిణం: రాజా వీధి.		
(లోన్ ఎ/సి నెం.), 23660000271688, కుంచం అశోక్, కుంచం చాముండేశ్వరి	31 డిసెంబర్-24 రూ. 10,14,594/- పది లక్షల పద్నాలుగు వేల ఐదు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే 12-డిసెంబర్-24 నాటికి	20-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్, కోట సబ్-రిజిస్ట్రేషన్, వాకాడు మండలం, వాకాడు గ్రామ పంచాయితీ, వాకాడు గ్రామం; 20 అంకణములు లేదా 160 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన గృహ స్థలం మరియు అసెస్మెంట్ నం 1448 కలిగిన, 360 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రస్తుత RCC డాబా భవనం; మరియు 72 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న, ఆస్బెస్టాస్ షీట్ పైకప్పు కలిగిన ప్రస్తుత వసారా ఇవన్నీ సర్వే నం 116-6 లోపల, ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉన్నాయి: తూర్పు: కుంబాల మస్తానయ్య ఇల్లు, పడమర: యంబేటి వెంకటేశ్వర్లు ఇల్లు, ఉత్తరం: పెంచలపల్లి రామయ్య ఇల్లు, దక్షిణం: వీధి		
(లోన్ ఎ/సి నెం.), 23660001786632, వంతగిరి ఆనంద్, వంతగిరి సునీత	11-జూన్-25 రూ. 5,17,832/- ఐదు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే 04-జూన్-25 నాటికి	20-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు మండలం ప్రస్తుతం గూడూరు పురపాలక సంఘం, దివిపాలెం గ్రామ పంచాయితీ, పడమర గూడూరు మేజర్, చావలపాలెం గ్రామం, సర్వే నం. 1678, అసెస్మెంట్ నం. 192 నందు గల ఖాళీ స్థలం. కొలతలు: 15 అంకణములు లేదా 120 చదరపు గజముల ఖాళీ స్థలం; మరియు అందులో 216 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC నిర్మాణం, 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో ACC వరండా నిర్మించబడి ఉన్నాయి. ఈ స్థలం, దానిపై గల నిర్మాణాలు మరియు ఇతర అమరికలతో సహా... సరిహద్దులు: తూర్పు - C. ఆదిలక్ష్మి గారి ఇల్లు, పడమర - వంతగిరి సీనయ్య గారి ఇల్లు, ఉత్తరం - B. రాజేశ్వరి గారి స్థలం, దక్షిణం - వీధి.		
(లోన్ ఎ/సి నెం.), 22660001127305, చింతల పద్మమ్మ, చింతల ప్రవీణ్ కుమార్	01-జూలై-25 రూ. 9,15,829/- రూపాయలు తొమ్మిది లక్షల పదిహేను వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది మాత్రమే 30-జూన్-25 నాటికి	20-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట మండలం, కొక్కుపాడు గ్రామ పంచాయితీ, కోట రెవెన్యూ 5వ బ్లాక్, సూరిశెట్టిపాలెం గ్రామం, సర్వే నం. 510-1బి నందు గల 20 అంకణములు లేదా 160 చదరపు గజముల విస్తీర్ణం కలిగిన స్థలం; ఆ స్థలంలో నిర్మించిన RCC భవనం అసెస్మెంట్ నం. 273; 20 అంకణములు లేదా 160 చదరపు గజముల విస్తీర్ణం గల ఇంటి స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన 890.64 చదరపు అడుగుల విస్తీర్ణం గల భవనం; ఆ భవనానికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, వెంటిలేషన్లు, పైకప్పు, అంతస్తు, గృహోపకరణాలు, విద్యుత్ మీటరు, మీటరు డిపాజిట్, ఉమ్మడి ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, అన్ని సౌలభ్య హక్కులు మరియు ఆ భవనంలోని అన్ని స్థిర అమరికలు మరియు ఫిట్టింగ్‌లతో సహా; సరిహద్దులు: తూర్పు - చింతల చంద్రయ్య గారి ఇల్లు, పడమర - సిమెంట్ రోడ్డు, ఉత్తరం - మామిడి గోపాలయ్య గారి ఇల్లు, దక్షిణం - వీధి.		

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం.	13(2) నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది
(లోన్ ఎ/సి నెం), 20660000380738 & 19660000317055, కె మహేష్ నాయుడు, కె హేమాద్రి నాయుడు, కె జ్యోతేష్, కె వనజ	25-జూలై-25 రూ. 1,37,239/- ఒక లక్ష ముప్పై ఏడు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) & రూ. 2,52,996/- రెండు లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 25-జూలై-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, బంగారుపాలెం ఉప జిల్లా, తవనంపల్లి మండలం, పైమగం గ్రామ పంచాయితీ, పైమగం గ్రామం ఖాతాలో, సర్కార్ ఖాసా ఖాతా, సర్వే నం. 4/1 లోని మొత్తం 0.33 సెంట్లు లేదా 0.133 హెక్టార్ల విస్తీర్ణం గల స్థలంలో ఉన్న గృహ స్థలం (హౌస్ సైట్) మరియు దానిపై నిర్మించిన భవనం. ఈ స్థలం యొక్క సరిహద్దులు: ఉత్తరాన - కుమారస్వామి నాయుడు స్థలం; దక్షిణాన - బి రమేష్ నాయుడు స్థలం; తూర్పున - కె మునిరత్నం నాయుడు స్థలం; పడమరన - రాజా వీధి. ఈ స్థలం తూర్పు-పడమరల కొలత 50 అడుగులు లేదా 15.24 మీటర్లు, ఉత్తర-దక్షిణాల కొలత 40 అడుగులు (లేదా 12.19 మీటర్లు) కలిగి, మొత్తం 2000 చదరపు అడుగులు లేదా 223.22 చదరపు గజాలు విస్తీర్ణం కలిగి ఉంది. ఆ స్థలంలో తూర్పు-పడమరల 38 అడుగులు, ఉత్తర-దక్షిణాల 28 అడుగుల కొలతలతో, మొత్తం 1064 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC భవనం పూర్తిగా నిర్మించబడి ఉంది. ఈ భవనం కొండ్రాజుకల్వ గ్రామ పంచాయితీ పరిధిలో డోర్ నం. 1-5 మరియు ఆస్తి పన్ను అసెస్మెంట్ నం. 1-5 కలిగి ఉంది పన్నులు కొండ్రాజుకల్వ గ్రామ పంచాయితీ ద్వారా అసెస్ పొందింది. దీనికి విద్యుత్ సర్వీస్ నం. 5633112000040 ఉంది. ఈ భవనంలో అమర్చిన అన్ని రకాల ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు కూడా ఈ ఆస్తిలో అంతర్భాగం. తూర్పు: కె. మునిరత్నం నాయుడు స్థలం, పడమర: రాజా వీధి, ఉత్తరం: కుమారస్వామి నాయుడు స్థలం, దక్షిణం: బి. రమేష్ నాయుడు స్థలం		
(లోన్ ఎ/సి నెం), 23630000042680, గదిల్లి ప్రసాద్, మామిడి అరుణ	17-అక్టోబర్-25 రూ. 6,85,822/- ఆరు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి	21-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తేదీ 25-4-2023 నాటి రిజిస్టర్డ్ సెటిల్మెంట్ దస్తావేజు Doc No 727/2023 ప్రకారం, షెడ్యూల్ ఆస్తి అనేది సర్వే నం. 27 (గ్రామకంఠం) పరిధిలో 58.33 చదరపు గజాల ఖాళీ స్థలం. ఇది విజయనగరం జిల్లా, తెర్లాం సబ్-డివిజన్ ఎండలం తెర్లాం ఉప విభాగం, పెరుమాలి సమీప గ్రామం, పెరుమాలి పంచాయితీ పరిధిలో ఈ క్రింది సరిహద్దులతో ఉంది: తూర్పు నుండి పడమర 21 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 25 అడుగులు. సరిహద్దులు: తూర్పు: బారి యెల్లమ్మ (భర్త: పోలయ్య) ఖాళీ స్థలాలు, పడమర: దూసి కనక మహాలక్ష్మి భర్త: ప్రభాకర రావు ఖాళీ స్థలం, ఉత్తరం: నడక దారి (రస్తా), దక్షిణం: ధార పార్వతి ఖాళీ స్థలాలు.		
(లోన్ ఎ/సి నెం), 23630000041872, కలమటి శ్రావంతి, కలమటి ఉదయ కుమార్	3-అక్టోబర్-25 రూ. 7,16,359/- ఏడు లక్షల పదహారు వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి	21-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తేదీ 28-01-2023 నాటి రిజిస్టర్డ్ సెటిల్మెంట్ దస్తావేజు డాక్ నం. 216/2023 ప్రకారం, షెడ్యూల్ ఆస్తి 72.1 చదరపు గజాల ఖాళీ స్థలంలో నిర్మించబడింది. 648.9 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన RCC గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ గల ఇల్లు. 72.1 గజాలు, లేదా 60.564 చ.మీ., సర్వే నం. 05 స్థాయిలో ఉన్నది; దీనికి అత్యంత సమీప గృహ సంఖ్య (Dr.No.) 1-137, అసెస్మెంట్ సంఖ్య 18, S.C. సంఖ్య 131516R248000106 కలదు. ఇది విజయనగరం జిల్లా, పాలకొండ ఉప విభాగం, వంగర, కొట్టిస గ్రామ పంచాయితీ పరిధిలో నెలకొని ఉన్న గ్రామంలో ఈ క్రింది కొలతలు మరియు సరిహద్దులు ఉన్నాయి: కొలతలు ఖాళీ స్థలం కోసం తూర్పు నుండి పడమర: 63 అడుగులు లేదా 19.215 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 10.3 అడుగులు లేదా 3.1415 మీ; కొలతలు స్లాబ్ గృహం కోసం తూర్పు నుండి పడమర: 63 అడుగులు లేదా 19.215 మీ. దక్షిణ నుండి ఉత్తరం నుండి 10.3 అడుగులు లేదా 3.1415 మీటర్లు. తూర్పు: నివర్తి వెంకటి గారి ఇల్లు, పడమర: శ్రీ కలమట ముత్యాలు గారి ఖాళీ స్థలం, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: కలమట రాములు గారి ఇల్లు.		
(లోన్ ఎ/సి నెం), 23630000075767, తోంపాల పరశురాం, తోంపాల ధనలక్ష్మి	17-అక్టోబర్-25 రూ. 10,03,318/- (పది లక్షల మూడు వేల మూడు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి	21-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: సర్వే నం. 101 (గ్రామకంఠం) పరిధిలో, అసెస్మెంట్ నం. 35/2023 మరియు SC నం. 122123R225001161 కలిగిన, 63.3 చదరపు గజాల ఖాళీ స్థలంలో నిర్మించబడింది. 570 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ ఇల్లు. ఈ ఆస్తి గాలవిల్లి రెవెన్యూ గ్రామం, గాలవిల్లి గ్రామ పంచాయితీ, బలిజిపేట మండలం, రాజాం ఉప విభాగం, పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో ఉంది. 63.33 చదరపు గజాల ఖాళీ స్థలానికి సంబంధించిన కొలతలు: తూర్పు నుండి పడమర 19 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 30 అడుగులు. 570 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమర 19 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 30 అడుగులు. 63.33 చదరపు గజాల ఖాళీ స్థలానికి సంబంధించిన సరిహద్దులు: తూర్పు - బనల రాము గారి స్లాబ్ ఇల్లు, పడమర - బోసుల వీరస్వామి గారి ఆస్బెస్టాస్ షెడ్, ఉత్తరం - కురకుల పకీరు గారి స్లాబ్ ఇల్లు, దక్షిణం - పంచాయితీ సిసి రోడ్డు.		
(లోన్ ఎ/సి నెం), 24660000029404, బోనంగి జయంతి రావు, బోనంగి చిన్నమ్మడు, బోనంగి సత్యం నాయుడు.	17-అక్టోబర్-25 రూ. 13,50,036/- పదమూడు లక్షల యాభై వేల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి	21-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తేది 18-12-2023 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు Doc. No. 7594/2023 ప్రకారం, షెడ్యూల్ ఆస్తి అనేది 86.66 చదరపు గజముల విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం; ఇది మొత్తం ఎక.0.50 సెంట్ల విస్తీర్ణంలో ఒక భాగంగా ఉంది మరియు సంబంధిత సర్వే నంబరులో Sy. No.208-2 భాగంగా చేర్చబడింది. బేరింగ్ ప్లాట్ నెం.2, సారధి రెవెన్యూ గ్రామం, రాజాం నగర పంచాయితీ, రాజాం మండలం, రాజాం సబ్ డివిజన్, విజయనగరం జిల్లా, కింది పరిధిలో ఉంది: కొలతలు: తూర్పు నుండి పడమర: 13 అడుగులు లేదా 3.96 మీ.లు, ఉత్తరం నుండి దక్షిణం: 60 అడుగులు లేదా 18.30 మీ. తూర్పు: RCC స్లాబ్ హౌస్ ఆఫ్ కిమిడి రాజులమ్మ, వెస్ట్: RCC స్లాబ్ హౌస్ ఆఫ్ వెండర్, ఉత్తరం: వాటర్ ఫ్లో కెనాల్ మరియు వెట్ ల్యాండ్ ఆఫ్ వరద సాయి బాబా నాయుడు, దక్షిణం: 15 అడుగుల వెడల్పు ఉమ్మడి రోడ్డు		
(లోన్ ఎ/సి నెం), 22630000046854, దాసిరత్నకుమారి దాసి గోపి, దాసి అర్జునరావు	24-డిసెంబర్-24 రూ. 10,06,822/- రూ. పది లక్షల ఆరువేల ఎనిమిది వందల ఇరవై రెండు మాత్రమే 12-డిసెంబర్-24 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా ఒంగోలు SR ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా ముక్తినూతలపాడు గ్రామకంఠం S No 179/3 ఇందులో ప్లాట్ నెం 359 డోర్ నెం 1-192 అసెస్మెంట్ నెం 1035059586 RCC బిల్డింగ్ హద్దుల్లో 653 చదరపు అడుగుల విస్తీర్ణం లేదా 9.5 గడీలు లేదా 60.66 చదరపు మీటర్ల స్థలంలో 600 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్యం హక్కులు తూర్పు: రోడ్డు, పశ్చిమం: సింగోటి శ్రీను స్థలం, ఉత్తరం: సంతరావూరి ప్రవీణ్ కుమార్ స్థలం, దక్షిణం: కొల్లుపూడి బుద్దేశ్వరరావు స్థలం		
(లోన్ ఎ/సి నెం), 23660000471962, కొల్నాటి పోలురాజు కొల్నాటి సంధ్య	11-జూన్-25 రూ. 6,21,439/- రూ. ఆరు లక్షల ఇరవై ఒక్క వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే 04-జూన్-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, కొత్తపట్నం మండలం, పదార్తి గ్రామ పంచాయితీ, పదార్తి గ్రామ శివారు (H/o), గుండమాల గ్రామం. సర్వే నం. 1017, ఇంటి నం. 1-57, అసెస్మెంట్ నం. 58. RCC ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల మొత్తం 871.2 చదరపు అడుగులు లేదా 12 గడీలు 7.2 చదరపు అడుగులు / 96.8/9 చదరపు గజాలు / 80.934 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం ఉంది, ఈ స్థలంలో 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో, అన్ని అమరికలు మరియు సుఖభోగపు హక్కులతో కూడిన RCC ఇల్లు ఉంది. సరిహద్దులు: తూర్పు - కరణి రాంబాబు ఇల్లు; పడమర - నాయుడు నాగేశ్వరరావు ఇల్లు; ఉత్తరం - బజారు; దక్షిణం - పోలేరమ్మ గుడి.		
(లోన్ ఎ/సి నెం), 23660000279533, శావ మోహన్ రావు, శావ సంతోషం	27-మే-25 రూ. 5,02,876/- రూ. ఐదు లక్షల రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే 26-మే-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - ఒంగోలు R.D - అమ్మనబ్రోలు S.D - ఒంగోలు మండలం - దేవరంపాడు గ్రామ పంచాయితీ, సర్వే నం. 15/2 - బొద్దులూరివారిపాలెం పంచాయితీ, ఇంటి నం. 1-131 - అసెస్మెంట్ నం. 184 - RCC ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల 81.67 చదరపు గజాల స్థలం ఉంది; ఇందులో 531 చదరపు అడుగుల RCC గ్రౌండ్ ఫ్లోర్ మరియు 236 చదరపు అడుగుల మొదటి అంతస్తు ఎసిసి ఇల్లు, అన్ని అమరికలు మరియు సుఖభోగపు హక్కులతో సహా ఉన్నాయి. తూర్పు: కొమ్ము వెంకటేశ్వర్లు గారి ఇల్లు; పడమర: కొంతమేర దారి, కొంతమేర శావ ఆనందరావు గారి ఇల్లు; ఉత్తరం: పాలేటి హనుమంతరావు గారి ఇల్లు; దక్షిణం: శావ ఇమ్మానియేల్ గారి స్థలం.		
(లోన్ ఎ/సి నెం), 22660001028152, కత్తి శ్రీను, కత్తి కోటేశ్వరి	15-మే-24 రూ. 5,91,583/- రూ. ఐదు లక్షల తొంభై ఒక్క వేల ఐదు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే 2-మే-24 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - ఒంగోలు S.R - కొత్తపట్నం మండలం - రంగయ్యపాలెం గ్రామ పంచాయితీ, పాందర్తి గ్రామం, సర్వే నం. 515/1 - 16.03 గడీల స్థలం - ఇంటి నం. 1-13 - అసెస్మెంట్ నం. 186 - RCC ఇల్లు మరియు స్థలం. తూర్పు: రోడ్డు, పడమర: కాటా లక్ష్మమ్మ ఇల్లు, ఉత్తరం: మల్లవరపు సుబ్బారావు ఇల్లు, దక్షిణం: మల్లవరం ఇల్లు నాంచర్ల		
(లోన్ ఎ/సి నెం), 23630000073671, భూపతి నాగ వెంకటేశ్వరరావు భూపతి కుమారి, భూపతి సత్యనారాయణ	4-డిసెంబర్-25 రూ. 9,36,204/- రూ. 2-డిసెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల నాలుగు మాత్రమే	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఒక విస్తీర్ణం Sq.Yt. 80.88 I.E., Sq.M. 67.72 Od సైట్ మరియు RCC భవనం అందులో కలిగిన D.No. 2-36, R.S.No.లో 213 కాకిలేరు గ్రామం, కాకిలేరు గ్రామ పంచాయితీ ప్రాంతం, పెనుగొండ S.R.O. ఇరగవరం మండలం,, పశ్చిమగోదావరి జిల్లా. పశ్చిమ గోదావరి జిల్లా. కింది సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు: పొల్నాటి మహా లక్ష్మి ఇల్లు, 28'00", పశ్చిమం: దొంగ జయ కృష్ణ ఇల్లు, 28'00"., 27'4"., ఉత్తరం: రోడ్డు, 26'00'., దక్షిణం: గుత్తుల రవి స్థలం, 26'00"		
(లోన్ ఎ/సి నెం), 24660000448954, మల్లాడి గోపాల స్వామి మల్లాడి శ్రావణి కుమారి	4-డిసెంబర్-25 రూ. 8,10,384/- రూ. 2-డిసెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల పదివేల మూడు వందల ఎనభై నాలుగు మాత్రమే	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం సబ్ రిజిస్ట్రార్, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామం, అంతర్వేది-పల్లిపాలెం గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 1129/5 సర్వే నంబరులో, 0-03 1/2 సెంట్లు లేదా 169.4 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. ప్రస్తుతం ఈ స్థలంలో RCC 1-173 గల RCC భవనం ఉంది, అయితే ఇది మొగల్తూరు వద్ద రిజిస్టర్ చేయబడింది. సరిహద్దులు: తూర్పు: పొన్నమండ శ్రీనుకు చెందిన ఇంటి స్థలం; పడమర: వసమాలి రమణకు చెందిన ఇంటి స్థలం; ఉత్తరం: రహదారి; దక్షిణం: బందన ధనలక్ష్మికి చెందిన ఇంటి స్థలం.		
(లోన్ ఎ/సి నెం), 23660000765609, C గోపి, జి మునెమ్మ, C రవిప్రసాద్, C ప్రమీల.	11-ఆగస్టు-25 నాటికి రూ. 2,69,716/- రూ. రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే 11-ఆగస్టు-25 నాటికి	23-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప జిల్లా, చిత్తూరు జిల్లా పరిషత్, తవనంపల్లి మండలం, దిగువమోదలపల్లి గ్రామ పంచాయితీ నం. 60, టి. పుత్తూరు గ్రామం, ఖాతా నం. Citcar, మెట్ట సర్వే నం. 201-1 లోని మొత్తం 0.16 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న ఇంటి స్థలం. ఈ స్థలం తూర్పు నుండి పడమర వైపు 32 అడుగులు (లేదా 9.76 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం వైపు 21 అడుగులు లేదా 6.405 మీటర్లు కొలతలతో మొత్తం 672 చదరపు అడుగులు లేదా 74.66 చదరపు గజాలు విస్తీర్ణం కలిగి ఉంది. ఈ స్థలంలో ప్రస్తుతం Door No. 6-35 గల RCC భవనం నిర్మించబడి ఉంది; దీని ఆస్తి పన్ను అసెస్మెంట్ నం. 52. ఆ భవనం మరియు అందులోని అన్ని అమరికలు కూడా ఈ ఆస్తిలో భాగమే. సరిహద్దులు: తూర్పు: N. అర్జునయ్య ఇల్లు; పడమర: A. రామచంద్రయ్య ఇల్లు; ఉత్తరం: B. వరదయ్య ఇల్లు; దక్షిణం: రాజా వీధి నుండి వచ్చే రాకపోకల దారి.		
(లోన్ ఎ/సి నెం), 23660000471682, సుంకర అల్లెమ్మ, సుంకర పోలయ్య.	28-నవంబరు-25 రూ. 8,89,512/-. రూ. 8,89,512/- ఎనిమిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల పన్నెండు రూపాయలు మాత్రమే 28-నవంబర్-25 నాటికి	20-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి వివరాలు: తిరుపతి రెవెన్యూ జిల్లా - నాయుడుపేట ఉప-జిల్లా - నాయుడుపేట మండలం - పాండ్లూరు రెవెన్యూ గ్రామం - గ్రామ నాథం - సర్వే నం. 48-3 - అసెస్మెంట్ నం. 142. విద్యుత్ సర్వీస్ నం. 3611136000252 - RCC ఇల్లు. విస్తీర్ణం: 19 అంకణాలు మరియు 36 చదరపు అడుగులు (లేదా 156 చదరపు గజాలు) గల స్థలం; అందులో నిర్మించిన 370 చదరపు అడుగుల RCC ఇల్లు; నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌తో సహా. సరిహద్దులు: తూర్పు - రోడ్డు, పడమర - రోడ్డు, ఉత్తరం - బోతికాయల సుబ్బయ్య గారి ఇల్లు, దక్షిణం - రోడ్డు.		
(లోన్ ఎ/సి నెం), 21660000477774, షేక్ పర్వీన్, షేక్ మస్తాన్	11-జూన్-25 రూ. 6,66,005/- రూపాయలు ఆరు లక్షల అరవై ఆరు వేల ఐదు రూపాయలు మాత్రమే 04-జూన్-25 నాటికి	20-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, వాకాడు మండలం, వాకాడు గ్రామ పంచాయితీ, వాకాడు గ్రామం, B.C. కాలనీలో గల స్థిరాస్తి ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం. సర్వే నం. 368-1. సరిహద్దుల లోపల మొత్తం 41.72 అంకణాలు లేదా 333.76 చ.గజాలు విస్తీర్ణం గల స్థలం ఉంది. పంచాయితీ అసెస్మెంట్ నం. 1618. ఈ ఆస్తిలో 980 చదరపు అడుగుల విస్తీర్ణంలో సిమెంట్ స్లాబ్ ఇంటి నిర్మాణం, 196 చదరపు అడుగుల విస్తీర్ణంలో సిమెంట్ షీట్ల పైకప్పు గల వసారా మరియు 165 చదరపు అడుగుల విస్తీర్ణంలో సిమెంట్ షీట్ల పైకప్పు గల షెడ్డు ఉన్నాయి. మరియు ఆ భవనం ప్రస్తుత డి.నం. 9-12, ఆస్తి పన్ను అసెస్మెంట్ సంఖ్య 1605, విద్యుత్ సర్వీస్ సంఖ్య 3121249003481, మరియు దానికి సంబంధించిన అన్ని సుఖభోగ హక్కులు అలాగే ఆ భవనంపై అమర్చిన అన్ని స్థిర పరికరాలు తూర్పు: 6 అడుగుల వెడల్పు గల వీధి; పడమర: 6 అడుగుల వెడల్పు గల వీధి; ఉత్తరం: వజ్జలారెడ్డి రాఘవ రెడ్డి స్థలం; దక్షిణం: B.C. కాలనీ నుండి కైసిపురం వైపు వెళ్ళే R & B రహదారి;		
(లోన్ ఎ/సి నెం), 23660000060305, బత్తిన మంజుల, బత్తిన వేణుగోపాల్	06-సెప్టెంబర్-25 రూ. 8,83,388/- రూ. ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల మూడు వందల ఎనభై ఎనిమిది మాత్రమే 02-సెప్టెంబర్-25 నాటికి	20-మార్చి -26
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, నాయుడుపేట సబ్-జిల్లా, ఓజిలి మండలం, కొండపల్లిపాడు గ్రామ పంచాయితీ, ఆచార్లపార్లపల్లి గ్రామం, సర్వే నం. 41-1 నందు గల స్థలం; సదరు స్థలం 2016 చదరపు అడుగులు లేదా 224 చదరపు గజాలు లేదా 188.16 చదరపు మీటర్లు లేదా 28 అంకణాల విస్తీర్ణం కలిగియుంది. సదరు స్థలంలో 07 అంకణాలు 36 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన RCC భవనం; ఆ భవనానికి అమర్చబడిన అన్ని ముఖ్యమైన వస్తువులు, అసెస్మెంట్ నం. 30, విద్యుత్ సర్వీస్ నం. 3611301006101, రాకపోకల కోసం ఉమ్మడి మార్గం, అన్ని సుఖభోగపు హక్కులు మరియు ఆ భవనంలో అమర్చబడిన అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు. హద్దులు: తూర్పు - బాతిన నాగమ్మ గారి ఇల్లు, పడమర - మల్లపు వెంకటసుబ్బమ్మ గారి ఇల్లు, ఉత్తరం - వీధి, దక్షిణం - ప్రధాన రహదారి.		

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002 సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 25.03.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.

- అంబేద్కర్

హార్ముజ్ తెరుచుకుంటుందా!

మధ్యప్రాచ్యంలో నెలరోజులనుంచి కొనసాగుతున్న యుద్ధం ఇక సద్దుమణుగుతుందని భావిస్తున్నా రెండు దేశాల డిమాండ్ల జాబితాలను చూస్తే ఇప్పట్లో తగ్గుముఖం కనిపించడంలేదు. సరికదా మరింతగా దాడులు పెరిగే ప్రమాదం సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మూడుదేశాలకు మధ్య ఇప్పుడు కేంద్ర బిందువుగా హార్ముజ్ జలసంధి నిలిచింది. ఈ జలసంధి మీదుగా చమురు, గ్యాస్ రవాణాను పూర్తిగా నిలిపివేయడంతో ఇరాన్‌పై అగ్రరాజ్యానికి మరింత కోపం పెరిగిపోయింది. ఫలితంగానే బంకర్‌బస్టర్ బాంబులు, క్షిపణులు, ఎఫ్-35 విమానాలు వంటి వాటితో దాడులు చేసింది. అదంతా ఒక ఎత్తు. అసలు అరేబియా సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఓమన్‌లను కలుపుతూ ఈ జలసంధి ప్రయాణిస్తుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో 20శాతానికిపైగా ఈహార్ముజ్ మీదుగానే కొనసాగుతుంది. ఇరాన్‌పైయుద్ధం పుణ్యమా అని ఈ రవాణా ఇప్పుడు పూర్తిగా స్తంభించిపోయింది. ఫలితంగా ప్రపంచదేశాల్లో చమురు ధరలు కూడా పెరిగిపోయాయి. అప్పటివరకూ ఉన్న తక్షణ నిల్వలు కూడా కరిగిపోయాయి. యుద్ధం ప్రకటించినఅమెరికాలో కూడా ధరలు విపరీతంగా పెరిగాయని ఆ దేశ ప్రజాప్రతినిధులే ఒప్పుకుంటున్నారు. ఈ పరిణామాల క్రమంలో హార్ముజ్ జలసంధిని పూర్తిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూనే ఆ ప్రాంతం పూర్తిగా తమ పర్యవేక్షణలోనే కొనసాగాలని అమెరికా పట్టుబట్టడం చూస్తుంటే యుద్ధ విరమణకు అసలు అమెరికాకే ఇష్టం లేనట్లుగా కనిపిస్తోంది. హార్ముజ్ మార్గం శతాబ్దాలుగా ఇరాన్ పరిధిలోనే కొనసాగుతోంది. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని ఈ ప్రాంతం మీదుగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్ల నుంచి టోల్‌ఫీజు వసూలుకు కూడా నిర్ణయిస్తోంది. అదే జరిగితే ఒక్కొక్క నౌకనుంచి సుమారు 18 కోట్లకుపైగా ఇరాన్‌కు నిధులు అందుతాయి. ఈ పరిణామాలను ఇరాన్ ఎంతకూ అంగీకరించకపోయినా అటు అణ్వాయుధ తయారీ, ఇటు హార్ముజ్ ఈ రెండిం టిపైనే ఎక్కువగా దృష్టిసారించి చర్చలు జరపాలని అమెరికా పట్టుబడుతోంది. మధ్యవర్తిదేశాలు అమెరికా చెప్పినట్లు నడుచుకోవడం, అగ్రరాజ్యం ఇచ్చిన 15షరతుల లేఖను అందించడం మినహా సొంతంగా నిర్ణయాలు తీసుకునే వీలులేదు. అందువల్ల ఇప్పుడు హార్ముజ్ జలసంధిని ముడిపెట్టి అమెరికా తన పట్టును నిరూపించుకోవాలని చూస్తోంది. ప్రపంచంలో అగ్రరాజ్యంగా తాము తప్పమరొకరు ఉండకూడదన్న లక్ష్యం ట్రంప్‌లో ఇప్పటికీ స్పష్టంగా కనిపిస్తోంది. మాగా నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ ఇప్పుడు చిన్నదేశాల్లో తమ దేశ సైనిక, వైమానిక స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం, దారికిరాని దేశాలను సైనిక చర్యతో లొంగదీసుకోవడం అనేది అమెరికాకు ఇప్పటికిప్పుడు అలవడిన వైఖరి కాదు. ఆది నుంచి కూడా అమెరికాది ఇదే దారి. ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధవిరమణ ప్రతిపాదన తెచ్చింది కూడా అమెరికాయే. ముఖ్యంగా మిత్ర దేశాలైన గల్ఫ్‌దేశాలపై ఇరాన్ దాడులుఅమెరికాను మరింత ఇరుకునపెట్టాయి. చమురు స్థావరాలతోపాటు వాణిజ్య స్థావరాలపైనాదాడులు చేస్తుండటంతో అమెరికాకు చిక్కుపరిస్థితి ఎదురైంది. స్వదేశంలోనూ ఎదురవుతున్న అసమ్మతి దీనికితోడు యుద్ధవ్యయం తడిసిమోపెడు కావడం వంటివి కారణాలుగా కనిపిస్తున్నా ముఖ్యంగా హార్ముజ్ జలసంధిని మూసివేయడం అనేది కేవలం అమెరికా వల్లనేనని ప్రపంచదేశాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. అందుకే ఇప్పుడు తమడిమాండ్ల జాబితాలో హార్ముజ్‌ను ప్రధానంగా అమెరికా ప్రస్తావిస్తోంది. వారంలో900కి పైగా నౌకలు, ట్యాంకర్లు ఈ ప్రాంతంమీదుగా తమతమ గమ్యస్థానాలకు వెళుతుంటాయి. రోజుకు 100నుంచి138 వరకూ వాణిజ్యనౌకలు ఈప్రాంతం మీదుగానేవెళతాయి. ఇప్పుడు చమురు, సహజవాయువులే కాకుండా ఎరువులు, రసాయనాలు కూడా ఈప్రాంతం మీదుగానే వెళుతుంటా యి. ఇప్పుడు మూసివేత కారణంగా పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశించేందుకు గల్ఫ్ ఆఫ్ ఓమన్‌లోనే నిలిచిపోయాయి. 95శాతం ట్రాఫిక్ నిలిచిపోయిందనే అంచనా. ఇప్పుడున్న పరిస్థితుల్లో యుద్ధవిరమణ చర్చలు ఎప్పుడు ప్రారంభం అవుతాయి? ఎప్పటికి ముగిసేను? ఈప్రాంతం మీదుగా నౌకల రవాణా సజావుగా ఎప్పటినుంచి పునరుద్ధరణ అవుతుందనేది ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. అమెరికా విధించిన షరతులు ఆచరణ యోగ్యం కానివని, హార్ముజ్ రవాణాపై తమపర్యవేక్షణ మాత్రమే ఉండాలని ఇరాన్ పట్టుబడుతోంది. రోజుకు కనీసం 21 మిలియన్ బ్యారెళ్ల చమురు ఈగల్ఫ్ జలసంధి మీదుగా వెళుతుంది. బ్యారెల్ వందడాలర్లకు మించుతున్న తరుణంలో వర్ధమాన దేశాల ఆర్థికవ్యవస్థలకు మరింత వ్యయభారంఅవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రోజుకోవిధంగా స్పందిస్తున్న తీరుతెలిసిందే. చర్చలకు ఇరాన్‌వచ్చిందనిముందు ప్రకటించి న ట్రంప్ ఐదురోజులు బ్రేక్ ప్రకటించామని తర్వాతఆపై అణుఉత్పత్తి, శుద్ధిపై పెట్టిన ఆంక్షలు ఇలా రోజుకోతీరులో కొనసాగాయి. అందుకే ఈ పర్షియన్‌దేశం ట్రంప్‌ను విశ్వసించడంలేదు. మధ్యవర్తిత్వానికి పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియేవంటి దేశాలు భుజాలగెరేసుకునిముందుకు వచ్చినా ఇరాన్ సుతరామూ స్పందించలేదు. జలసంధిపర్య వేక్షణ వదులుకోవడం వీలుకానేకాదని స్పష్టం చేసింది. పైగా సుంకం వసూలు చేస్తే అమెరికా చేసిన నష్టాన్ని మొత్తం భర్తీచేసుకోవచ్చన్న ధీమాతోకూడాఉంది. వీటన్నింటి నేపథ్యంలో హార్ముజ్‌మీదుగా రాకపోకలుసాగడమనేది కూడా జవాబులేని ప్రశ్నగా మారుతోంది. ఇవన్నీ పక్కనపెడితే చర్చలపునరుద్ధరణ సాధ్యమేనా? జలసంధిపై ఉభయతారకమైన ఒప్పందం వీలవుతుందా అన్నది ప్రపంచదేశాలకు మిలియన్ డాలర్లప్రశ్నగా మారింది.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

- శామ్యూల్ జాన్సన్

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.

- రామకృష్ణ పరమహంస

ప్రజావాక్కు

చట్ట సభల్లో సీట్ల కోసం

చట్టసభల్లో సీట్ల పెంపు కోసం కేంద్రం చర్యలు మొదలు పెట్టింది. నియోజక వర్గాలపెంపుపై వివిధ రాష్ట్రాల, రాజకీయ పక్షాల అనుమానాలు, ఆందోళనల్ని తాత్కాలికంగా నివారించేలా మధ్యేమార్గాన్ని ఎన్నుకుంది. వాస్తవానికి 2029 ఎన్నికల నుండి, తాజాగా జరిగే 2026 జనాభా లెక్కలప్రకారంనియోజక వర్గాల్ని పునర్విభజించుకోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పక్కాగా అమలు చేసినందున ఉత్తరాది రాష్ట్రాల కన్నా సీట్ల నిష్పత్తిలో వెనకబడతాయని ఆందోళన ఉంది. తద్వారా తమ పలుకుబడి, చట్టసభల్లో బలంతగ్గిఅసమానతలు పెరుగుతాయని, ఉత్తరాది రాష్ట్రాల మాటే చెల్లుబాటు అవుతుందని అనుమానపడ్డాయి. ఆస్థితిని ఎలాఎదుర్కోవాలా అన్నది, ఏ పద్ధతిలో సీట్ల పెంపు జరిగితే తక్కువ నష్టం, ఎక్కువ న్యాయం జరగవచ్చొనని మల్లగుల్లాలు పడుతున్నాయి. 2026జనాభా ప్రాతిపదికన కాకుండా2011జనాభా లెక్కల్నిగణనలోకి తీసుకుందామని. తద్వారా వచ్చే ఎన్ని కలకి ఆఖరునిమిషం మార్పులుకాకుండాచేర్పులు చెయ్యొచ్చని.

- డా.డి వి జి శంకరరావు, విజయనగరం

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

ఎండాకాలంలో ఎండవేడిమికి చెట్ల ఆకులు అప్పుడప్పుడు రాలిపోతుంటాయి. ఎక్కువగా రాలిపోయిన ఆకులను అనేకులు తగలబెడుతూ పర్యావరణానికి హాని చేకూరుస్తున్నారు. రాలిన ఆకులు తేలికగా భూమిలో కలిసిపోయో పూర్తి పర్యావరణ హితమైనవి. రాలిన ఆకులను వ్యర్థం చేయకుండా తిరిగి ఉపయోగిస్తే ప్రయోజనమే కాక పర్యావరణానికి పాటుపడిన వాళ్ళం అవుతాం. రాలిన ఆకులను నీటిలో కొన్ని రోజులు నానబెట్టి సేంద్రియ ఎరువుగావాడుకోవచ్చు. రాలిపోయిన ఆకులనుచెట్ల మొదళ్లలో వేయటం వల్ల చెట్లకు పోసిన నీరు గాలిలో త్వరగా ఆవిరి కాకుండా చెట్లకు రక్షణగా ఉంటాయి.

- కె. వెంకట మూర్తి, సికింద్రాబాద్

అధికారుల నిర్లక్ష్యం

ఎస్సి, ఎస్టీ దివ్యాంగులకు వికలాంగుల హక్కుల చట్టం ఉన్నాకుడా ఈవర్గాల ప్రజలకుఅన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం ఈ వర్గాల ప్రజలకు ఇండ్లస్థలాలుపంపిణీచేస్తే కొనుగోలు అమ్మకాలుఈఎస్సి, ఎస్టీ, వికలాంగులు మాత్రమే చేయాలి. కానీ బిసిఇతర కులాలవాళ్లు ఈ కాలనీలో కొనుగోలుచేసి ఎక్కువవిస్తీర్ణం రాసుకొని పక్క ఇంటి వారి స్థలం అక్రమంగా ఆక్రమించుకుంటున్నారు.

- కదురు శ్రీనివాస్, వరంగల్ జిల్లా

రిటైర్మెంట్ తర్వాత కూడా పోరాటమేనా?

రిటైర్మెంట్ అనేదిఉద్యోగ జీవితానికి ముగింపుమాత్రమే కాదు ఆజీవితం మొత్తం చేసినకష్టానికి లభించేగౌరవప్రద మైనప్రతిఫలంకూడా. అయితే ఇటీవల వెలుగులోకి వస్తున్న సంఘటనలు ఈ భావనను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలో తమ శక్తిని అర్పించిన ఉద్యోగులు, రిటైర్మెంట్ తర్వాత తమకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం కోర్టుల మెట్లు ఎక్కాల్సివస్తోంది. ఇంకా దారుణం ఏమిటంటే, ఈ బకాయిలకోసం ఎదురుచూస్తూనే కొందరు ప్రాణాలు కోల్పోతున్నారనే విషాదవార్తలువినిపిస్తున్నాయి. ఇటీవల హైకోర్టును ఆశ్రయించిన రిటైర్డ్ ఉద్యోగుల పిటిషన్లపై కోర్టు చేసిన వ్యాఖ్యలు పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఏప్రిల్ 9వ తేదీలోగా పెండింగ్ బకాయిలను చెల్లించాలని హైకోర్టు ఆదేశించడం, అలాగే ఫైనాన్స్ సెక్రటరీ హాజరు కానందుకు కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

ప్రజల చూపు పెట్రోల్ వైపు

దేశ ప్రజలు చూపు మొత్తం పెట్రోల్, డీజిల్ బంకుల వైపే. సామాజిక మాధ్యమాలు సృష్టించే అపోహలు, కొరత పేరుతో మోటార్ బండ్లతో, క్యాన్లతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరిన ప్రజలు, సామాజికమాధ్యమాలు సృష్టించే తప్పుడు, అవాస్తవ ప్రచారం వలన నలిగిపోతున్న దేశ ప్రజలు, ఇలాంటి తప్పుడు వార్తలను ఎప్పటికప్పుడు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన విలువైన అవసరాలు ఉన్న ఈ తరహా వార్తలతో ప్రజలు పెట్రోల్ వైపే మొగ్గు చూపుతుండడం గమన్హారం. ప్రజలారా ఆలోచించండి ముందుకు కదలండి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

రైల్వే టర్మినల్ వినియోగంలోకి తేవాలి

ఉత్తర, దక్షిణ ప్రాంతాలలోని పట్టణాలను కలుపుతూ ఫామ్ చేయబోయే రైల్వే కారిడార్‌లు దేశాభివృద్ధికి ఒక గ్రోత్ కనెక్టర్స్ లాగ మారబోతున్నాయి. ఈసారి బడ్జెట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్నది కాదు అని నిశ్చితంగా చెప్పవచ్చు. అందులో ముఖ్యంగా హైదరాబాద్ చెన్నై, హైదరాబాద్ బెంగళూరు, హైదరాబాద్ పూణే ప్రాజెక్ట్స్ తెలంగాణకు పచ్చలా హారం లాగా ఉంటాయి అనడంలో సందేహం లేదు. ఇక శంషాబాద్ కేంద్రంగాఫామ్ అయ్యే రైల్వేటర్మినాల్ ఒక మహోజ్వల గట్టం పూర్తి స్థాయిలో కనుక వినియోగంలోకి ఈ ప్రాజెక్ట్ వస్తే సేవల రంగం పెద్ద మొత్తంలో అభివృద్ధి చెందుతుంది.

- భారత అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

ఆకలి తీర్చడమూ 'అక్షరం' బాధ్యతే

పుస్తకాలు పంపిణీ చేయడాన్ని తప్పు పట్టడం అంటే జ్ఞాన ప్రసారాన్ని నిరోధించడమే. నిరుపేద విద్యార్థులను బడివైపు ఆకర్షించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి మధ్యాహ్న భోజనం ఒక ప్రధాన ఆయుధం. ఈపథకం లేకపోతే బళ్లలో హాజరు శాతం పడిపోయి, పేదలు విద్యకు మరింత దూరమవుతారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలి తప్ప, ఆకలి తీర్చే అన్నం గిన్నెను అపహాస్యం చేయడం న్యాయం అనిపించుకోదు. ఆధ్యాత్మిక వేత్తలు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలి తప్ప, సామాజిక బాధ్యతను మరిచి అమానవీయ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. పేద విద్యార్థుల ప్రాథమిక హక్కులను కించపరిచేలా చేసిన ఈవ్యాఖ్యలు, సమాజంలో ఆయన పట్ల ఉన్న గౌరవానికి తీరని నష్టాన్ని చేకూర్చాయి. అక్షరం అనేది హక్కు, అది ఎవరి దానం కాదు.

మర్రాపు వసుంధరా దేవి

భారతదేశం వంటి భిన్నత్వంతో కూడిన దేశంలో సమాజంపై ఆధ్యాత్మిక ప్రవచనకారుల ప్రభావం అపారం. వారు చెప్పే ప్రతి మాట వేలాది మంది ఆలోచనా ధోరణిని ప్రభావితం చేస్తుంది. అటువంటి గౌరవప్రదమైన స్థానంలో ఉండి, దేశ అత్యున్నత 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందుకున్న గరికపాటి నరసింహారావు గారు ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వ్యాఖ్యలునాగరిక సమాజాన్ని విస్మయానికి గురిచేశాయి. 'అన్నం కోసం, పుస్తకాల కోసం స్కూలుకు రావడమేంటి? చదివితే చదవమనండి, మానేస్తే మానేయమనండి' అన్న ఆయన మాటలు కేవలం అనుచితం మాత్రమే కాదు, అవి అత్యంత అమానవీయమైనవి, రాజ్యాంగ విరుద్ధమైనవి. నిజానికి చదువు అనేది ఎవరో పెట్టే భిక్షకాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ ప్రకారం 6 నుండి 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత. ఇది ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కు. 'మానేస్తే మానేయమనండి' అని అనడం ద్వారా మనం ఒక తరాన్ని అంధకారంలోకి నెట్టే ప్రమాదాన్ని ఆహ్వానిస్తున్నామని ఆయన గ్రహించలేకపోయారు. విద్య అనేది కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే కాదు, అది ఒక వ్యక్తి గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన జ్ఞానాన్ని పొందే మార్గం. మధ్యాహ్న భోజన పథకాన్ని కేవలం 'ఉచితం' అనే సంకుచిత పదంతో ముడిపెట్టడం అజ్ఞానమే అవుతుంది. 2001లో 'పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిస్తూ, దేశంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వండిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించింది. ఆకలితో ఉన్న కడుపు పాఠాన్ని వినలేదు. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ 5 సర్వే ప్రకారం భారతదేశంలో 35 కంటే ఎక్కువ మంది పిల్లలు 'స్టంటింగ్' (వయస్సుకి తగ్గ ఎత్తు లేకపోవడం)తో బాధపడుతున్నారు. ఇలాంటి స్థితిలో పాఠశాలల్లో ఇచ్చే గుడ్డు, పౌష్టికాహారం ఒక విలాసం కాదు, అది వారి కనీస అవసరం. ఇది పిల్లల 'రైట్ టులైఫ్' (ఆర్టికల్ 21)లో భాగమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన బాలల హక్కుల ఒడంబడిక (యుఎన్‌సిఆర్‌సి) ప్రకారం కూడా ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ఆహారం, రక్షణ పొందే హక్కు ఉంది. పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం అనేది

ప్రభుత్వాలు చేస్తున్న 'దానం' కాదు, అది ప్రజాస్వామ్య దేశంలో రాజ్యపు విధి. వనరులు లేని పేద విద్యార్థులకు ఈ కనీస సౌకర్యాలు కల్పించకపోతే, విద్య కేవలం ధనికులకే పరిమితమై సామాజిక వివక్షకు దారితీస్తుంది. మధ్యాహ్న భోజనం వంటి పథకాలు కేవలం మన దేశానికే పరిమితం కాదు. అభివృద్ధి చెందిన దేశాలలో కూడా విద్యార్థులకు పౌష్టికాహారం అందించే సంప్రదాయం ఉంది. అమెరికాలోని 'నేషనల్ స్కూల్ లంచ్ ప్రోగ్రామ్ (ఎన్ఎస్ఎల్‌పి)' ద్వారా ప్రతిరోజూ సుమారు 3 కోట్ల మంది విద్యార్థులకు ఉచిత లేదా రాయితీ ధరకే భోజనం అందుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా వ్యవస్థ కలిగిన ఫిన్లాండ్లో 1948 నుండి అందరికీ ఉచితపాఠశాల భోజనాన్ని ఒక 'సోషల్ఇన్వెస్ట్మెంట్'గా భావిస్తున్నారు. మన కంటే ఆర్థికంగా ఎంతో బలంగా ఉన్న దేశాలే విద్యార్థుల ఆకలిని తీర్చడం ప్రభుత్వ విధిగా భావిస్తుంటే, మన దేశంలో అటువంటి పథకాలను హేళన చేయడం విచారకరం. గరికపాటి వారు గతంలో కూడా అనేక సందర్భాల్లో మహిళల పట్ల, వివిధ సామాజిక వర్గాల పట్ల వివాదాస్పద, వాస్తవ దూరమైన వ్యాఖ్యలు చేశారు. ఆధ్యాత్మికత పేరుతో పాతకాలపు ఛాందస భావాలను రుద్దడం, ఆధునిక సామాజిక మార్పులను కించపరచడం న్యాయం కాదు. ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు ఎవరికైనా ఉంటుంది, కానీ అది వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేలా ఉండాలి తప్ప, నిరుపేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉండకూడదు. ప్రవచనకర్తగా గరికపాటి గారికి ఉపాధ్యాయులపై ఉన్న పని భారం పట్ల సానుభూతి ఉంటే, దానిని నేరుగా ప్రభుత్వానికే విన్నవించాలి. బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, వారి సమయం వృథా కాకుండా చూడాలని పాలకులను డిమాండ్ చేయవచ్చు. అంతేగానీ, ఉపాధ్యాయుల భుజంపై తుపాకీ పెట్టి అట్టడుగు వర్గాలకు చెందిన పేద విద్యార్థుల వైపు గురిపెట్టడం ఏమాత్రం సమర్థనీయం కాదు. పుస్తకాలు పంపిణీ చేయడాన్ని తప్పు పట్టడం అంటే జ్ఞాన ప్రసారాన్ని నిరోధించడమే. నిరుపేద విద్యార్థులను బడివైపు ఆకర్షించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి మధ్యాహ్న భోజనం ఒక ప్రధాన ఆయుధం. ఈపథకం లేకపోతే బళ్లలో హాజరు శాతం పడిపోయి, పేదలు విద్యకు మరింత దూరమవుతారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలి తప్ప, ఆకలి తీర్చే అన్నం గిన్నెను అపహాస్యం చేయడం న్యాయం అనిపించుకోదు. ఆధ్యాత్మిక వేత్తలు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలి తప్ప, సామాజిక బాధ్యతను మరిచి అమానవీయ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. పేద విద్యార్థుల ప్రాథమిక హక్కులను కించపరిచేలా చేసిన ఈవ్యాఖ్యలు, సమాజంలో ఆయన పట్ల ఉన్న గౌరవానికి తీరని నష్టాన్ని చేకూర్చాయి. అక్షరం అనేది హక్కు, అది ఎవరి దానం కాదు. ●

యుద్ధం ..గ్లోబల్ ఎకానమీకి మరణశాసనం

డా. చిట్యాల రవీందర్

మానవ చరిత్రలోయుద్ధం అనేది ఎప్పుడూ ఒక విషాదమే, కానీ 21వ శతాబ్దపు యుద్ధాలు కేవలం ప్రాణ నష్టానికే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మూలాల నుంచి కదిలించివేస్తున్నాయి. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలలో మనం చూస్తున్న పరిణామాలు గమనిస్తే, యుద్ధం అనేది దేశాల మధ్య సరిహద్దు వివాదం మాత్రమేకాదు, అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి సామాన్యుడి జేబుపై పడుతున్న భారమని స్పష్టమవుతోంది. ఇటీవల అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడులు, అంతకుముందు రష్యా, ఉక్రెయిన్ సంక్షోభం, గాజాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు అన్నీ కలిసి ప్రపంచాన్ని ఒక అనిశ్చిత ఆర్థికస్థితిలోకి నెట్టేశాయి. అమెరికా ఇజ్రాయిల్ కూటమి వర్సెస్ ఇరాన్ యుద్ధం చమురు మార్కెట్‌లో పెనుప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇటీవల అమెరికా, ఇజ్రాయిల్ బలగాలు ఇరాన్ సైనిక స్థావరాలు, వ్యూహాత్మక ప్రాంతాలపై జరిపిన దాడులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక హెచ్చరికగా మారాయి. ఇరాన్ ప్రపంచంలోని అతిపెద్ద చమురు ఉత్పత్తిదారులలో ఒకటి మాత్రమే కాదు, ఇది 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' వంటి కీలకమైన సముద్ర మార్గాన్ని నియంత్రిస్తుంది. ఈ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రతిసారీ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటుతున్నాయి. అమెరికా జోక్యం ఈ యుద్ధాన్ని మరింత సంక్లిష్టం చేయడమే కాకుండా, పశ్చిమ దేశాలకు, మధ్యప్రాచ్య దేశాలకు మధ్య ఉన్న వాణిజ్య సంబంధాలను దెబ్బతీసింది. ఇరాన్ తనపై జరిగిన దాడులకు ప్రతిస్పందనగా ప్రపంచ చమురు సరఫరాను అడ్డుకుంటే, పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి, ప్రతి వస్తువు ధర సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతుంది. ఇది కేవలం ఒక యుద్ధం కాదు, గ్లోబల్ ఎనర్జీ సెక్యూరిటీపై జరిగిన దాడి. యుద్ధాల వల్ల గత ఐదేళ్ల విధ్వంసం, సప్లై చైన్, ఆహార భద్రతపై గొడ్డలి పెట్టులాంటిది. గత ఐదు సంవత్సరాలుగా ప్రపంచం కోలుకోలేని దెబ్బలు తింటూనే ఉంది. రష్యా

ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుండి ప్రపంచానికి ధాన్యపు గిన్నెలుగా ఉన్న ప్రాంతాలు రణక్షేత్రాలుగా మారాయి. ఉక్రెయిన్ నుండి ఎగుమతి అయ్యే గోధుమలు, మొక్కజొన్న, సన్‌ఫ్లవర్ ఆయిల్ సరఫరా నిలిచిపోవడంతోఆఫ్రికా, ఆసియాలోని అనేక పేద దేశాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి. ఒకవైపు రష్యాపై విదేశీ ఆంక్షలు, మరోవైపు ఉక్రెయిన్ పోర్టుల మూసివేత వల్ల అంతర్జాతీయ వాణిజ్య మార్గాలు మూసుకుపోయాయి. యుద్ధంవల్ల కలిగే ఆర్థిక నష్టం అంటే కేవలం బాంబుల ఖర్చు మాత్రమే కాదు, ఆగిపోయిన ఎగుమతులు, దిగుమతుల వల్ల కలిగే నష్టం కొన్ని లక్షల కోట్ల డాలర్లలో ఉంటుంది. ఆధునిక యుద్ధాలు కేవలం నేలపైనే కాదు, సైబర్ స్పేస్‌లో కూడా జరుగుతున్నాయి. అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య జరుగుతున్న ఘర్షణల్లో సైబర్ దాడులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థలు, విద్యుత్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు ప్రమాదంలో పడ్డాయి. ఒకచిన్న సైబర్ దాడి వల్ల కొన్ని నిమిషాల్లోనే వందల కోట్ల డాలర్ల లావాదేవీలు ఆగిపోవచ్చు. దీనివల్ల టెక్ కంపెనీల షేర్లు పడిపోవడం, మార్కెట్‌లో అనిశ్చితి నెలకొనడం వంటివి పెట్టుబడిదారులను భయపెడుతున్నాయి. ప్రపంచ దేశాలు తమ జీడీపీలో అధిక భాగాన్ని ఇప్పుడు రక్షణ రంగానికి కేటాయిస్తున్నాయి. అమెరికా తన అత్యాధునిక ఆయుధాలను ఇజ్రాయిల్‌కు సరఫరా చేయడం కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చుచేస్తోంది. అదే నిధులను పేదరిక నిర్మూలనకు లేదా పర్యావరణ పరిరక్షణకు వాడితే ప్రపంచంఎంతో బాగుండేది. యుద్ధంలో ప్రాణాలు కోల్పోతున్న యువత ఆయా దేశాల మానవ వనరుల ఉత్పాదకతను దెబ్బతీస్తోంది. ఒక ఇంజనీర్ లేదా ఒక డాక్టర్ యుద్ధంలో మరణిస్తే, అది ఆ సమాజానికి తీరని ఆర్థిక, మేధోపరమైన లోటు. శాంతి లేనిదే సంపద లేదు అనే విషయం గుర్తుపెట్టుకోవాలి. ఈ యుద్ధాల వల్ల కలిగే ఆర్థిక నష్టం అపరిమితం. అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ వంటి దేశాల మధ్య ఘర్షణలు ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం వైపు నడిపిస్తున్నాయా అన్న భయం కలుగుతోంది. అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్య పోరులో అభివృద్ధి చెందుతున్న దేశాలు బలిపశువులవుతున్నాయి. యుద్ధం ముగిసినా, ఆదేశాలను పునర్నిర్మించడానికి అయ్యే ఖర్చు, దశాబ్దాల పాటు ప్రజలు అనుభవించే పేదరికం యుద్ధం కంటే భయంకరంగా ఉంటాయి. సంపద అనేది శాంతి ఉన్నప్పుడే వృద్ధి చెందుతుంది. ప్రపంచ దేశాలు ఇకనైనా విద్వేషాలను వీడి ఆర్థిక సహకారం వైపు మొగ్గు చూపకపోతే, భావితరాలకు మనం ఒక చితిమంటల ప్రపంచాన్నిమిగిల్చిన వారమవుతాము. ●

గిరిజనులు లేని గ్రామాలు మైదాన ప్రాంతాలు!

మానిక్.డోంగ్రే

భారతదేశం వైవిధ్యభరితమైన సంస్కృతి, సంప్రదాయాలు, వర్గాలతో కూడిన గొప్ప దేశం. ఈ దేశంలో నివసించే గిరిజనులు తమ ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, సంప్రదాయ జ్ఞానంతో ప్రత్యేక గుర్తింపును కలిగి ఉన్నారు. చరిత్రలో చాలాకాలం పాటు గిరిజన సమాజం ప్రధాన అభివృద్ధి ధార నుండి దూరంగా ఉండిపోయింది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల వంటి ప్రాథమిక అవకాశాలు వారికి సరైన స్థాయిలో అందలేదు. ఈపరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో ముఖ్యంగా గిరిజనుల అధిక జనాభా ఉన్న ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించడం ఒకముఖ్యమైన చర్య. ఈ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులను రక్షించేందుకు వారి అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రత్యేక చట్టాలు, నియమాలు అమలు చేయబడుతున్నాయి. ముఖ్యంగా1/70 భూ చట్టం ద్వారా గిరిజనుల భూమిని గిరిజనేతరులకు అమ్మడం లేదా బదిలీ చేయడం నిషేధం. అలాగే పేసా-1996 చట్టం ప్రకారం గ్రామ సభకు ప్రత్యేక అధికారాలు, భూమి వినియోగం, అడవి వనరులపై ప్రత్యేక అధికారాలు ఉంటాయి. ఈ చట్టాల ప్రధాన లక్ష్యం గిరిజనుల భూమి, సంస్కృతి, జీవన విధానాన్ని కాపాడటం. ఏజెన్సీప్రాంతాల ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం గిరిజన సమాజాన్ని రక్షించడం. వారికి సమాన అవకాశాలు కల్పించడం. ఈ ప్రాంతాల్లో గిరిజనుల భూమి హక్కులను కాపాడటానికి ప్రత్యేక చట్టాలు అమలు చేయబడుతున్నాయి. అడవులపై హక్కులు, భూముల పరిరక్షణ, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. గిరిజనుల భూములు ఇతరులు ఆక్రమించకుండా ఉండేందుకు భూమి కొనుగోలు విక్రయాలపై కఠినమైన నియమాలు అమలు చేస్తారు. ఈ చర్యల ద్వారా గిరిజనుల ఆర్థిక, సామాజిక భద్రతను కాపాడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో షెడ్యూల్డ్ తెగలు లేకపోయినా కూడా ఆ గ్రామాలు ఇప్పటికీ ఏజెన్సీ గ్రామాలుగా కొనసాగుతున్నాయి. ఇది సరైన అధ్యయనం లేకుండా గతపాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల ఫలితంగా గిరిజనులు లేని, అతి తక్కువ మంది గిరిజనులు ఉన్న కొన్ని గ్రామాలు కూడా ఏజెన్సీ ప్రాంతాల జాబితాలో చేర్చబడ్డాయి. అయితే చట్టపరమైన మార్పులు జరగకపోవడం వల్ల ఇప్పటికీ ఆ గ్రామాలు ఏజెన్సీ గ్రామాలుగానే కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితి వల్ల అక్కడ నివసిస్తున్న గిరిజనేతర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భూమి హక్కులు, ప్రభుత్వ పథకాల లబ్ధి, పరిపాలనలో భాగస్వామ్యం వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాల ప్రకారం గిరిజనేతరులు భూమి కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చాలా కష్టతరమైన విషయం. కొన్ని సందర్భాల్లో పూర్తిగా నిషేధం కూడా ఉంటుంది. దీనివల్ల గిరిజనేతర రైతులు తమ భూములను అమ్ముకోవడం లేదా కొత్త భూములు కొనుగోలు చేయడం కష్టమవుతోంది. అవసరాల సమయం

లో భూమిని విక్రయించాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ చట్టపరమైన పరిమితుల కారణంగా అది సాధ్యం కాక ఇబ్బందులు పడుతున్నారు. భూమిపై స్పష్టమైన యాజమాన్యాలు హక్కులు లేకపోవడంతో బ్యాంకులు సైతం రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయి. ఈ పరిస్థితి వారి ఆర్థిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇక అభివృద్ధి కార్యక్రమాల విషయానికి వస్తే కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని ప్రత్యేక విధానాలు అమలులో ఉంటాయి. ఈ కారణంగా సాధారణ గ్రామాల కంటే అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావడంలో కొంత ఆలస్యం జరుగుతుంది. రహదారులు, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కొన్ని పరిమితులు ఉంటాయి. గిరిజనులు లేని గ్రామాల్లో ఈ పరిమితులు అవసరం లేకపోయినా కూడా చట్టపరంగా అవి అమలులో ఉండటం వల్ల అభివృద్ధి వేగం తగ్గిపోతుంది. దీనివల్ల గ్రామాల సామాజిక ఆర్థిక పురోగతి నెమ్మదిస్తుంది. అప్పటి పరిస్థితుల్లో సరైన సమాచారం లేకపోవడం లేదా పూర్తిస్థాయి సర్వేలు జరగకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడింది. కాలక్రమేణా గ్రామాల జనాభా నిర్మాణం మారిపోయింది. ఈ పరిస్థితి గిరిజనేతర ప్రజల్లో అన్యాయం జరుగుతున్నదనే భావనను కలిగిస్తోంది. అందువల్ల గిరిజనులు లేని గ్రామాలను పునఃపరిశీలించడం చాలా అవసరం. ప్రభుత్వం ఒక సమగ్ర సర్వే నిర్వహించి గ్రామాల వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయాలి. గ్రామాల్లో గిరిజన లేదా ఆదివాసీ జనాభా లేకపోతే లేదా చాలా తక్కువగా ఉంటే అలాంటి గ్రామాలను ఏజెన్సీ ప్రాంతాల జాబితా నుండి తొలగించి మైదాన ప్రాంతాలుగా ప్రకటించడం అవసరం. అలా చేస్తే అక్కడి ప్రజలకు సమాన అవకాశాలు లభిస్తాయి. భూమి కొనుగోలు, విక్రయాల విషయంలో ఉన్న పరిమితులు తొలగిపోతాయి. అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగంగా అమలు కావడానికి అవకాశం ఉంటుంది. అలాగే గ్రామాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా సులభతరం అవుతుంది. దీనివల్ల గ్రామాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి. అయితే ఈ ప్రక్రియలో గిరిజనుల హక్కులు ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతినకూడదు. షెడ్యూల్డ్ తెగలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం ఏజెన్సీ చట్టాలు కొనసాగించాలి. ఎందుకంటే ఆ చట్టాలు గిరిజనుల భూమిహక్కులను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. గిరిజన సమాజం అభివృద్ధి కోసం ప్రత్యేక రక్షణలు చాలా అవసరం. కాబట్టి గిరిజనులు అధికంగా ఉన్నప్రాంతాల్లో ఆ రక్షణలు కొనసాగించాలి. కానీ గిరిజనులు లేని గ్రామాల్లో అదే విధమైన నియమాలు కొనసాగించడం అవసరం లేదని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు. ఈ పరిస్థితి సమాజంలో అసమానతను పెంచే ప్రమాదం కూడా ఉంది. అందువల్ల ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలి. గ్రామాల పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే నిపుణుల కమిటీని ఏర్పాటుచేసి గ్రామాల స్థితిగతులను పరిశీలించాలి. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకుంటే గిరిజనేతరులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంలభిస్తుంది. సమానత్వం, న్యాయం అనే రాజ్యాంగ సూత్రాలు ప్రతి పౌరుడికి సమానంగా వర్తించాలి. ఒకవర్గం అభివృద్ధి కోసం తీసుకునే చర్యలు, మరొక వర్గంహక్కులను దెబ్బతీయకుండా ఉండటం అవసరం. అందువల్ల గిరిజనులులేని, అతి తక్కువ గిరిజనులున్న గ్రామాల పరిస్థితిని ప్రభుత్వం సమగ్రంగాపరిశీలించి, అవసరమైన మార్పులు చేయాలి. సమాజంలో ప్రతివర్గం అభివృద్ధి చెందేలా, ఎవరికీ అన్యాయం జరగకుండా సమతుల్య విధానాలు అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. నిజమైన అభివృద్ధి అనేది ఒక వర్గానికి మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి పౌరుడి హక్కులు రక్షించబడినప్పుడే నిజమైన అభివృద్ధిగా నిలుస్తుందని బుద్ధిజీవులు అభిప్రాయపడుతున్నారు. ●

దేశంలో చమురు కొరతలేదు

60 రోజులకు సరిపడా నిల్వలు
అసత్య ప్రచారంవల్లే ప్రజల్లో ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 26: దేశంలో చమురు కొరత లేదని కేంద్రం ప్రకటించింది. 60 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని, ప్రజల్లో ఆందోళన అవసరం లేదని కేంద్రం తెలిపింది. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీకి ఎలాంటి కొరతా లేదని కేంద్ర పెట్రోలియం, చమురు మంత్రిత్వశాఖ గురువారం వెల్లడించింది. చమురు సరఫరా లేదంటూ జరుగుతున్నది ఉద్దేశపూర్వక ప్రచారమే అని, ఈ ప్రచారం వల్లే వినియోగదారులు ఆందోళనతో ఎక్కువ కొనుగోళ్లకు పాల్పడుతున్నారని తేల్చింది. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినంత చమురు ఉందని, సాధారణంగానే సరఫరా కొనసాగుతోందని కేంద్రం తెలిపింది. ఎక్కడా, ఎలాంటి ఇబ్బంది లేదని, ధరలు కూడా ఎప్పట్లాగే ఉన్నాయని పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వినియోగదారులు పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం క్యూ కడుతున్న సంగతి తెలిసిందే. పెట్రోల్ సరఫరా లేదని జరుగుతున్న ప్రచారంతో జనాలు బంకుల వ్దద బారులు తీరుతున్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎలాంటి చమురు కొరతా లేదని కేంద్రం తెలిపింది. పెట్రో ఉత్పత్తుల్లో ఇండియా ఐదో స్తానంలో ఉంది. అలాగే, ఆయిల్ రిఫైనరీలో ఇండియా నాలుగో స్థానంలో ఉంది. దేశంలో చమురు తగినంత ఉందని, అలాగే పెట్రో ఉత్పత్తుల్ని 150 దేశాలకు ఎగుమతి చేస్తున్నామని కూడా కేంద్రం తెలిపింది. దేశంలోని ప్రతి రిఫైనరి 100శాతం పని చేస్తోందని, ఇండియాలోని కంపెనీలు 60రోజులకు సరిపడా క్రూడాయిల్ నిల్వలతో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. సరఫరాలో ఎలాంటి లోటూ లేదని, వ్యూహాత్మకనిల్వలతో కలిపి 74రోజులకు సరిపడా చమురు నిల్వలున్నట్లు ప్రకటించింది. 60 రోజులకు సరిపడా నిల్వలుండగా, యుద్ధం ప్రారంభమై 27 రోజులు మాత్రమే అవుతుందని తెలిపింది. ప్రపంచంలో ఎలాంటి పరిణామం ఎదురైనా ప్రతి పౌరుడికి రెండునెలలకు సరిపడా చమురు దేశంలో అందుబాటులో ఉంటుందని చెప్పింది. దేశీయంగా ఎల్పీజీనిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఇక్కడికంపెనీల్లో ఉత్పత్తి కూడా పెంచామని పేర్కొంది. ఇప్పటికే అనేక దేశాల నుంచి కార్గోలద్వారా చమురుదేశానికి రానున్నట్లు తెలిపింది.

'ఎల్పీజీ ఛార్జిలు వసూలుచేస్తే కఠిన చర్యలు'

హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగదారుల నుంచి ఎల్పీజీ ఛార్జెస్ లేదా గ్యాస్ ఛార్జెస్ పేరిట అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రస్తుతం దేశంలో ఎల్పీజీ కొరత వేధిస్తున్న సంగతి తెలిసిందే. బహిరంగ మార్కెట్లో ఎల్పీజీ సిలిండర్ దొరకడం లేదు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లకు తీవ్ర కొరత ఏర్పడింది. అందులోనూ హోటళ్లు, రెస్టారెంట్ల వ్యాపారానికి ఇబ్బందిగా మారింది. దీంతో చాలా మంది ఎక్కువ ధర పెట్టి బ్లాక్‌లో సిలిండర్లు కొంటున్నారు. ఈ ధరను ఇప్పుడు హోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారులపై మోపుతున్నాయి. ఫుడ్ బిల్లులో ఐటమ్స్ ధరలు,

జీఎస్టీతోపాటు ఎల్పీజీ ఛార్జెస్ కూడా వసూలు చేస్తున్నాయి. కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లలో ఎల్పీజీ ఛార్జెస్, గ్యాస్ ఛార్జెస్, ఫ్యుయెల్ కాస్ట్ రికవరీ అంటూ అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. దీంతో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇకపై ఇలా ఎల్పీజీ

ఛార్జీలు, ఫ్యుయెల్ ఛార్జీలు వసూలు చేయకూడదని రెస్టారెంట్లు, హోటళ్లను సీసీపీఏ (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ) హెచ్చరించింది. వీటికి చట్టబద్ధమైన అనుమతి లేదని, అలా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. మెనూలో ఆహార పదార్థాలకు ఏ ధర ఉంటుందో అది మాత్రమే చెల్లించాలి. ట్యాక్సులు మాత్రం అదనం. ఒకవేళ వేరే ఛార్జీలు వసూలు చేస్తే వాటికి జరిమానా విధించే వీలుంది.

పశ్చిమాసియా సంక్షోభంపై నేడు సిఎంలతో ప్రధాని మోడీ భేటీ
గ్యాస్, చమురు సరఫరాపై చర్చించే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 26: పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో ప్రపంచ దేశాలు గ్యాస్, చమురు సరఫరా నిలిచిపోయింది. భారత్‌తో సహా పలు దేశాల్లో తీవ్ర ప్రభావం కనిపిస్తోంది. భారత్‌లో సైతం గ్యాస్, పెట్రోల్, డీజెల్ కొరత కనిపిస్తోంది. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కానున్నారు. పశ్చిమాసియా పరిస్థితులతోపాటు దేశంలో నెలకొన్న తాజా పరిస్థితులపైనా సిఎంలతో నేరుగా ప్రధాని మోడీ మాట్లాడనున్నారు. రాష్ట్రాల స్థాయి సన్నద్ధత, ప్రతిస్పందన వ్యూహాలను సమీక్షి ంచేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రులతో సమావేశంకానున్నారు. 'టీమ్ ఇండియా' విధానం కింద సమన్వయం, ఉభయతారక అంశాలపై ఈ చర్చలో ప్రధానంగా దృష్టి సారించే అవకాశ ముంది.

అయితే ఈ సమావేశంలో ప్రధాని మోడీ ఏం మాట్లాడనున్నారనేది ఉత్కంఠగా మారింది. కాగా. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులతో దేశంలో ఇంధన కొరత నెలకొందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని, దేశ ప్రజలు ఏ సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

పెట్రోల్ ధరలు పెంచిన 'నయారా'
లీటర్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 పెంపు
ప్రైవేటు చమురు సంస్థపై సోషల్ మీడియాలో విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 26: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ దేశాల్లో చమురు మంట రగులుతోంది. దేశీయంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా కొరత నెలకొంది. దీంతో ప్రపంచ దేశాలతోపాటు దేశీయంగా కొన్ని రకాల పెట్రోల్ ధరలను ఇటీవల ప్రభుత్వరంగ చమురు సంస్థలు ధరలు పెంచాయి. తాజాగా, ప్రైవేటు చమురు సంస్థ 'నయారా ఎనర్జీ' పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. లీటర్ పెట్రోల్‌పై రూ.5లు, డీజిల్‌పై రూ.3 పెంచింది. తక్షణమే కొత్త ధరలు అమల్లోకి వచ్చాయని నయారా ఎనర్జీ వర్గాలు వెల్లడించాయి. నయారా సంవత్సరానికి 20 మిలియన్ టన్నుల సామర్థ్యంతో భారతదేశపు రెండవ అతిపెద్ద సింగిల్- సైట్ రిఫైనరీ అయిన వడినార్ ఆయిల్ రిఫైనరీని నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా 6,500కు పైగా పెట్రోల్ పంపులు ఉన్నాయి. గత యేడాది 4,50,000 టన్నుల పాలీప్రొపిలిన్‌ప్లాంట్‌తో పెట్రోకెమికల్స్ రంగంలోకి ప్రవేశించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో యుద్ధానికి ముందుబ్యారెల్‌కు 90 డాలర్లకు లభించిన ముడిచమురు, ఇప్పుడు 160 డాలర్లకు చేరింది. ఈ పరిణామాల క్రమంలో భారత్‌లోనూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ఆహార నాణ్యతపై ప్రయాణికుడి ఫిర్యాదు
ఐఆర్‌సిటిసికి రూ.10 లక్షల జరిమానా

పాట్నా, మార్చి 26: ఒక ప్రయాణికుడి ఫిర్యాదు నేపథ్యంలో, రైల్వే మంత్రిత్వ శాఖ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ)పై రూ. 10 లక్షల జరిమానా విధించింది. ఈనెల 15న పాట్నా టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో అందించిన ఆహార నాణ్యతపై ఒక ప్రయాణికుడు చేసిన ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన ఇండియన్ రైల్వేస్ ఐఆర్‌సీటీసీపై భారీ జరిమానా విధించింది. రితేశ్ కుమార్ ఈనెల 15న పాట్నా టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించారు. ఆ సమయంలో తమకు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు రావడంతో ఆయన మేనేజర్‌ను పిలిచి ఫిర్యాదు చేశారు. రైలు సిబ్బంది ఆ భోజనాన్ని పరిశీలించారు. రితేశ్ ఈ ఉదంతాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దీనిపై రైల్వే మంత్రిత్వ శాఖ స్పందించింది. ఐఆర్‌సీటీసికి రూ.10 లక్షల జరిమానా విధించడంతో పాటు, సంబంధిత కేటరింగ్ సర్వీస్ ప్రొవైడర్‌పై రూ.50 లక్షల జరిమానా విధించింది. అలాగే కాంట్రాక్టును రద్దు చేసినట్లు తెలిపింది. ప్రయాణికుల భద్రత, నాణ్యతే తమ ప్రధాన ప్రాధాన్యతలని ఇండియన్ రైల్వేస్ స్పష్టం చేసింది. కాగా, ఇండియన్ రైల్వేస్ తన రైళ్లలో ప్రతి సంవత్సరం దాదాపు 58 కోట్ల భోజనాలను అందిస్తోందని, అధిక ఛార్జీలకు సంబంధించిన ఫిర్యాదులతో సహా, ఫిర్యాదులు సగటున 0.0008 శాతం మాత్రమే ఉన్నాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

రాజ్‌బరి జిల్లా పద్మానదిలో పడిన బస్సు
16 మంది మృతి, 20 మంది ఆచూకీ గల్లంతు

ఢాకా, మార్చి 26: బంగ్లాదేశ్‌లోని రాజ్‌బరి జిల్లాలో బస్సు ప్రమాదం జరిగింది. పద్మా నదిలో బస్సు పడిన ఘటనలో 16 మంది మృతిచెందారు. సుమారు 20 మంది వరకు ఆచూకీ లేదని తెలుస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ ఫెరీ ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అదుపు తప్పి బస్సు ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం సాయంత్రం 5.15 నిమిషాలకు ఈ ఘటన జరిగింది. క్రేన్లసహాయంతో బస్సును నది నుంచి బయటకు తీశారు. ఆ బస్సులో సుమారు 14 మృతదేహాలు ఉన్నట్లు గుర్తించారు. గజ ఈతగాళ్లు ఓ ఇద్దరు మహిళలను రక్షించారు. ప్రతికూల వాతావరణంలో దాదాపు ఆరు గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. మిలిటరీ, పోలీసు సహకారంతో అగ్నిమాపక, కోస్టుగార్డు డైవర్లు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఢాకాకు వెళ్తున్న ఆ బస్సులో సుమారు 40మంది ప్రయాణికులు ఉన్నట్లు భావిస్తున్నారు. దీంట్లో చాలా మంది పిల్లలు ఉన్నారు. ఈద్ సెలవులు ముగిసిన తర్వాత పిల్లలు మళ్లీరాజధానికి వెళ్తున్నట్లు అనుమాని స్తున్నారు. ఈ ఘటన పట్ల విచారణ చేపట్టాలని ప్రధాని తారిక్ రెహ్మాన్ ఆదేశించారు. సుమారు 11 మంది ప్రయాణికులు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారని పోలీసులు చెప్పారు.

మంటల్లో పశ్చిమాసియా

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ నేవీ కమాండర్ మృతి

టెహ్రాన్, మార్చి 26: ఇజ్రాయెల్‌తో యుద్ధంలో వరుసగా అగ్రనాయకత్వాన్ని కోల్పోతున్న ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్ ఎలైట్ నావెల్ ఫోర్స్ (నావికా దళం) చీఫ్ అలీరెజా తాంగ్సిరి మరణించాడు. తాము జరిపిన వైమానిక దాడుల్లో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ నావికా దళానికి నాయకత్వం వహిస్తున్న టాప్ కమాండర్ అలీరెజాను పోర్ట్ సిటీ అయిన బం దాకం అబ్బాస్ వద్ద హతమార్చినట్లు ప్రకటించింది. అలీరెజా ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీలోని నావికా దళ విభాగానికి నాయకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి మూసి ఉన్న సంగతి తెలి సిందే. అసలు ఇరాన్ జలసంధి మూసివేత నిర్ణయం తీసుకోవడానికి గల కారణం అలీరెజానే. అతడు మరణించాడని ఇజ్రాయెల్ ప్రకటించినప్పటికీ, ఇరాన్ మాత్రం దీనిపై ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. 2018 నుంచి అలీరెజా నావికాదళానికి నేతృత్వం వహిస్తున్నాడు. ఆయనను సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ నియమించాడు. ఇరాన్ నావికా దళ సామర్థం పెంచడంలో అతడు కీలక పాత్ర పోషించాడు.

పేట్రియాట్ క్షిపణులతో అమెరికా దాడులు

పారిస్, మార్చి 26: ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ దళాలు దాడులకు కౌంటర్‌గా ఇరాన్ ప్రతిదాడులు ముమ్మరంచేసింది. ఆ దాడులను తిప్పికొట్టేందుకు అమెరికాతో పాటు గల్ఫ్ దేశాలు పాట్రియాట్ క్షిప ణులను వాడుతున్నాయి. అయితే ఇరాన్‌తో యుద్ధం మొదలైన మొదటి అయిదు రోజుల్లోనే అమెరికాతో పాటు గల్ఫ్ దేశాలు సుమారు 800 పాట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణులను వాడినట్లు యురోపియన్ యూనియన్ రక్షణశాఖ మంత్రి ఆండ్రియస్ కుబిలియస్ తెలిపారు. ఇంటర్‌సెప్టార్లను అంతగా వాడారంటే ఆ సంఖ్యను ఉత్పత్తి చేయాలంటే అమెరికాకు ఒక్క ఏడాది కాలం పడుతుందని ఆయన అన్నారు. గణాంకాలను పరిశీలిస్తే ఈ అంశం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. అమెరికా ప్రతి ఏడాది సగటును కేవలం 750 పాట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణులను మాత్రమే ఉత్పత్తి చేయగలదన్నారు.

యుద్ధవిమానంపై ఇరాన్ దాడి..అంతాఫేక్: అమెరికా

టెహ్రాన్,మార్చి 26: అమెరికాకు చెందిన యుద్ధ విమానంపై దాడి చేశామని ఇరాన్ ప్రకటించి ఇందుకు సంబంధించి ఒక వీడియో విడుదల చేసింది. అదంతా ఫేక్ అని అమెరికా చెబుతోంది. తమ విమానం ఏదీ కూలలేదని అమెరికా అంటోంది. ఇరాన్ మీడియా కథనం ప్రకారం గల్ఫ్ దేశమైన ఒమన్ తీరంలో, చాబహార్ పోర్టు వద్ద అమెరికాకు చెందిన ఎఫ్18 యుద్ధ విమానంపై దాడి జరిగింది. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ ఈ దాడి చేసింది. తాము విజయవంతంగా అమెరికా యుద్ధ విమానాన్ని పేల్చేసామని ఇరాన్ ప్రకటించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో ఒక వీడియోను కూడా విడుదల చేసింది. ఈ వీడియోలో ఒక యుద్ధ విమానం గాల్లో ఎగురుతుండగా, ఏవో మిస్సైల్స్ వచ్చి విమానాన్ని ఢీకొన్నాయి. ఈ సమయంలో విమానంలోంచి పైలట్ ప్యారాచూట్ సాయంతో కిందకు దూకేశాడు. అయితే, అమెరికా యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ నెలలోనే అమెరికాకు చెందిన ఎఫ్15 యుద్ధ విమానంతోపాటు, ఎఫ్35 అనే మరో స్టీల్త్ జెట్‌ను కూడా పేల్చేసింది. అయితే, ఈ పేలుళ్లను అమెరికా కొట్టిపారేసింది.

తుర్కియే చమురు ట్యాంకర్‌పై డ్రోన్ దాడి



ఇస్తాంబుల్, మార్చి 26: తుర్కియేకి చెందిన భారీ చమురు ట్యాంకర్‌పై నల్ల సముద్రంలో డ్రోన్ దాడి జరగడం కలకలం రేపింది. ఇస్తాంబుల్ సమీపంలోని అత్యంత కీలకమైన బాస్పోరస్ జలసంధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు 10 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో ప్రయాణిస్తున్న ఎం/టి ఆల్టురా అనే నౌకను ఓ గుర్తుతెలియని డ్రోన్ ఢీకొట్టింది. డ్రోన్ ఢీకొన్న వెంటనే నౌకలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన తుర్కియే రక్షణ దళాలు వేగంగా స్పందించి మంటలను ఆర్పివేశాయి. ఈ ఘటనలో ఎలాంటి చమురు లీకేజీ జరగలేదని అధికారులు తెలిపారు. ప్రపంచ వాణిజ్యం, చమురు రవాణాలో బాస్పోరస్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైన మార్గం. ఇక్కడ దాడి జరగడం అంతర్జాతీయ నౌకా యాన వర్గాల్లో ఆందోళన నింపింది. ఈ దాడికి ఇప్పటివరకు ఏ సంస్థా బాధ్యత ప్రకటించుకోలేదు.

ఇరాన్ సుప్రీం లీడర్ పదవి ఆఫర్ చేస్తే వద్దన్నా: ట్రంప్

వాషింగ్టన్, మార్చి 26: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, అయితే తాను తిరస్కరించానని అన్నారు. దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని మరోసారి పునరుద్ఘా టించారు. ట్రంప్ వాదనలను టెహ్రాన్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ నిధుల సేకరణ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వింత వాదనను తెరపైకి తెచ్చారు. 'ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు. వారు నన్ను తదుపరి సుప్రీం లీడర్‌గా చేయాలనుకుంటున్నారు. కానీ నేను వద్దు, ధన్యవాదాలు అని చెప్పేశాను అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత నెలలో జరిగిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయ తొల్లా అలీ ఖమేనీ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నాయకుడిగా ప్రకటించారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి మొజ్తబా బహిరంగంగా కనిపిం చలేదు. దాడుల్లో ఆయన గాయపడి ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్‌ను సైనిక విధ్వంసంగా అభివర్ణించిన ట్రంప్, యుద్ధంలో అమెరికా ఘనవిజయం సాధించిందని మరోసారి ప్రకటించారు. మేము ఇరాన్ విషయంలో భారీ విజయం సాధిస్తున్నాం. వారు మాతో చర్చలు జరు పుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. సొంత ప్రజల చేతిలో లేదా మా చేతిలో చనిపోతామనే భయంతో వారున్నారని ట్రంప్ పేర్కొన్నారు.

ఇరాన్ వాసులకు ఆస్ట్రేలియాలో నో ఎంట్రీ!

కాన్‌బెర్రా, మార్చి 26: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రధాన నిర్ణయం తీసుకుంది. ఇరాన్ నుంచి తమ దేశానికి వచ్చే సందర్శకులపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ఆస్ట్రేలియా ప్రకటించింది. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా హోంమంత్రిత్వ వ్యవహారాల శాఖ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఇరాన్ పాస్‌పోర్ట్ కలిగిన వారు ఆస్ట్రేలియాలోకి ప్రవేశించడానికి అనుమతి లేదని అక్కడి

ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా ఇప్పటికే జారీచేసిన వీసాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ తన సైనిక కార్యకలాపాలను పెంచుతూ ప్రాంతీయ అస్థిరతకు కారణమవుతోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆస్ట్రేలియా ప్రధాని పేర్కొన్నారు. అమెరికా, ఇతర మిత్రదేశాలతో కలిసి ఇరాన్‌పై అంతర్జాతీయ ఒత్తిడిని పెంచే వ్యూహంలో భాగంగానే ఆస్ట్రేలియా ఈ అడుగు వేసిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయంతో అక్కడికి వెళ్లాలనుకుంటున్న ఇరాన్ విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారవేత్తలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్ట్రేలియా చర్యపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇరాన్‌కు రష్యా డ్రోన్లు, మానవతాసాయం..

టెహ్రాన్, మార్చి 26: అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో భీకర యుద్ధం చేస్తున్న ఇరాన్‌కు రష్యా అండగా నిలుస్తోంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా. రష్యా ఇప్పుడు ఇరాన్‌కు సైనిక, నిఘా సహాయాన్ని భారీగా పెంచినట్లు పాశ్చాత్య దేశాల ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. డ్రోన్లు, నిత్యావసరాలు రష్యా తన వద్ద ఉన్న డ్రోన్లను (ముఖ్యంగా ఇరాన్ డిజైన్లతో రష్యాలో తయారైన గెరాన్2వంటివి) దశలవారీగా ఇరాన్‌కు పంపిస్తోంది. ఈ నెలాఖరుకు ఈ రవాణా ప్రక్రియ పూర్తికానుంది. యుద్ధం కారణంగా ఇరాన్‌లో ఏర్పడిన ఆహారం, ఔషధాల కొరతను తీర్చడానికి కూడా రష్యా తన వంతుసాయం చేస్తోంది. ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లి యర్ పవర్ ప్లాంట్ సమీపంలో మంటవారం క్షిపణి పడటంతో రష్యా అప్రమత్తమైంది. అక్కడ పనిచేస్తున్న 163 మంది రష్యా సిబ్బందిని (రోసాటమ్ ఉద్యోగులు) సురక్షితంగా ఇరాన్‌ఆర్మేనియా సరిహద్దుకు తరలించింది. ప్రస్తుతం అక్కడకేవలం పరికరాలను పర్యవేక్షించేందుకు కొంతమంది మాత్రమే మిగిలి ఉన్నారు. ఇరాన్ నాయకత్వంతో తమ సంప్రదింపులు నిరంతరం కొనసాగుతున్నాయని, రక్షణ రంగంలోసహకారముంటుందని స్పష్టం చేసింది.

మెటా, యూట్యూబ్ సంస్థలకు అమెరికా కోర్టు భారీ జరిమానా

లాస్ ఏంజిల్స్, మార్చి 26: సోషల్ మీడియాకు యువత బానిసలు అవుతున్నట్లు నమోదు అయిన కేసులో మెటా, యూట్యూబ్ సంస్థలకు అమెరికా కోర్టు భారీ జరిమానా వేసింది. చిన్నతనం నుంచి సోషల్ మీడియాకు బానిసైనట్లు ఓ మహిళ దాఖలు చేసిన కేసులో లాస్ ఏంజిల్స్ జ్యూరీ అసాధారణ తీర్పును వెలువరించింది. ఆ అమ్మాయికి రెండు కంపెనీలు కలిసి సుమారు 6 మిలియన్ల డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని జ్యూరీ తన ఆదేశాల్లో పేర్కొన్నది. సోషల్ మీడియా కంటెంట్ సిగరెట్ల తరహాలో యువతను బానిసలుగా మారుస్తున్నట్లు జ్యూరీ ఆరోపించింది. పిల్లలు, యువకులు సోషల్ మీడియా తప్ప మరో ప్రపంచాన్ని గ్రహించలేకపోతున్నట్లు జ్యూరీ చెప్పింది. సోషల్ మీడియా వల్ల వ్యక్తిగతంగా మనుషులు నష్టపోతున్నారని పేర్కొన్నది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ కంపెనీ యజమానులు.. పిల్లల సంరక్షణ మరిచి తమ సోషల్‌మీడియా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు జ్యూరీ వెల్లడించింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లు మాతృసంస్థ మెటా పరిధిలో ఉన్నాయి, యూట్యూబ్ మాత్రం గూగుల్ ఆధీనంలో ఉన్నది. ఈ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అన్నీ యువతను ఆకర్షించే రీతిలో తమ ప్రోగ్రామింగ్‌ను తయారు చేసుకున్నట్లు జ్యూరీ పేర్కొన్నది. అడిక్షన్ కేసులో 20 ఏళ్ల అమ్మాయి మానసిక ఆరోగ్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీసినట్లు జ్యూరీ వెల్లడించింది. కాలే అనే అమ్మాయికి 6 మిలియన్ల డాలర్లు చెల్లించాలని జ్యూరీ సభ్యులు ఆదేశించారు. ఇలాంటి మీడియా అడిక్షన్ కేసులు ప్రస్తుతం అమెరికా కోర్టుల్లో కొన్ని వందల సంఖ్యల్లో ఉన్నాయి. తాజా తీర్పుతో ఆ కేసులకు ఊతం ఇచ్చినట్లు అవుతుందని నిపుణులు అంటున్నారు. జ్యూరీ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు మెటా, గూగుల్ సంస్థలు పేర్కొన్నాయి. టీనేజీ యువత మానసిక ఆరోగ్యం చాలా సంక్లిష్టంగా ఉంటుందని, ఒకే ఒక్క యాప్‌తో అవన్నీ లింకు పెట్టడం సరికాదు అని ఆ సంస్థలు వాదించాయి. గూగుల్ ప్రతినిధి మాట్లాడుతూ యూట్యూబ్ గురించి తప్పుగా అర్థం చేసుకున్నారని, యూట్యూబ్ అనేది స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అని, అదేమీ సోషల్ మీడియా సైట్ కాదు అని పేర్కొన్నారు. కాలే అమ్మాయి కేసులో మెటా సంస్థ 70 శాతం, గూగుల్ సంస్థ 30 శాతం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

గాలిలోనే 7 గంటలు విమానం చక్కర్లు

న్యూఢిల్లీ, మార్చి 26: లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం మార్గమధ్యలో

యూటర్న్ తీసుకున్నది. సాంకేతిక లోపం కారణంగా సౌదీ గగనతలంలో వెనక్కి మళ్లింది. ఏడు గంటలు ప్రయాణించిన ఆ విమానం తిరిగి ఢిల్లీకి చేరుకున్నది. ఎయిర్ ఇండియాకు చెందిన ఏ350 విమానం (ఏఐ 111) లండన్‌లోని హీత్రూ విమానాశ్రయానికి వెళ్లేందుకు గురువారం ఉదయం 6.13 గంటలకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయ్యింది. సుమారు మూడు గంటల పాటు 3,300 కిలోమీటర్లు గాలిలో ప్రయాణించింది. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రభావితమైన సౌదీ అరేబియా గగనతలంపై ఉన్న ఎయిర్ ఇండియా విమానం మరో ఏడు గంటలు ప్రయాణించి లండన్ చేరుకోవాల్సి ఉన్నది. అయితే అనూహ్యంగా అది వెనక్కి మళ్లింది. విమానంలో సాంకేతిక సమస్యల కారణంగా గాలిలో యూ టర్న్ తీసుకున్నది. మరో మూడున్నర నుంచి నాలుగు గంటలపాటు వెనక్కి ప్రయాణించింది. మొత్తం ఏడు గంటల ప్రయాణం తర్వాత గురువారం మధ్యాహ్నం 1.20 గంటలకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో తిరిగి ల్యాండ్ అయింది. మరోవైపు సౌదీ అరేబియా గగనతలంపై ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో పెద్ద శబ్దాలు వినిపించినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. దీంతో యూ టర్న్ తీసుకుని వెనక్కి వచ్చినట్లు పేర్కొంది. అనుకోని పరిస్థితి కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసింది. వీలైనంత త్వరలో ప్రయాణికులు లండన్ చేరుకునేలా అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు వెల్లడించింది. అయితే ఢిల్లీకి తిరిగి రావడానికి ఎయిర్ ఇండియా విమానం సుదీర్ఘ మార్గాన్ని ఎందుకు ఎంచుకున్నదో అన్నది తెలియలేదు.

శీష్‌మహల్‌కోసం కోట్లాది ప్రజాధనం దుబారా
కేజ్రీవాల్‌పై డిప్యూటి సిఎం ధ్వజం

న్యూఢిల్లీ, మార్చి 26: ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రెహమాన్ డకైత్‌లా ప్రజల సొమ్మును దోచుకున్నారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారిక నివాసం (శీష్ మహల్) పునరుద్ధరణ పనుల కోసం భారీగా ఖర్చు చేశారని ఆరోపించింది. తనను తాను ఓ మహారాజులా భావించుకుంటూ కేజ్రీవాల్ శీష్ మహల్‌ను విలాసవంతంగా తీర్చిదిద్దుకున్నారని మండిపడింది. ఈ మేరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి పర్వేశ్ వర్మ మాట్లాడుతూ ఆప్ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ పై సంచలన ఆరోపణలుచేశారు. ఇటీవల వచ్చిన ధురంధర్ సినిమాలోని విలన్ రెహమాన్ డకైత్ ప్రజలను ఎలా దోచుకుంటాడో, కేజ్రీవాల్ కూడా తన విలాసవంతమైన భవనం కోసం ప్రజాధనాన్ని దోచుకున్నారని ఎద్దేవా చేశారు. కరోనా సమ యంలో ప్రజలు ఆక్సిజన్, ఆసుపత్రి బెడ్ల కోసం ఇబ్బందులుపడుతుంటే కేజ్రీవాల్ మాత్రం కోట్ల రూపాయలతో తన ఇంటిని ఆధునీకరించుకున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా, శీష్ మహల్ కోసం చేసిన ఖర్చుల వివరాలతో ఉన్న ఓ భారీ రసీదుల రోల్‌ను ఆయన సభలో ప్రదర్శించారు. రూ.36 లక్షల సోఫాలు, రూ.1.05 కోట్ల విలువైన టేబుళ్లు కొన్నారంటూ వివరాలు చదివి వినిపిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. కేవలం ఢిల్లీలోనేకాకుండా పం జాబ్‌లోకూడా మరో శీష్‌మహల్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. సీఎం నివాస నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించారని, అంచనా వ్యయంకన్నా 342 శాతం అధికంగా ఖర్చు చేశారని కాగ్ నివేదికపై ఈ చర్చ జరగడం గమనార్హం.

రాహుల్ కంటే ప్రియాంక బెటర్: రిజిజు

న్యూఢిల్లీ, మార్చి 26: లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా మెరుగైన ఎంపిక అయి ఉండేవారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిణతి రాలేదని ఆయన విమర్శించారు. గురువారం ఢిల్లీలో జరిగిన 'టైమ్స్ నౌ సమ్మిట్ 2026'లో మాట్లాడుతూ రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యవహరించే తీరు, అంశాలను లేవనెత్తే విధానంలో విపక్ష నేతకు ఉండాల్సిన గంభీరత కనిపించడం లేదని రిజిజు అన్నారు. రాహుల్ గాంధీలో రాజకీయ పరిపక్వత లోపించిందని నేను భావిస్తున్నానని ఆయన అన్నారు. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే కాకుండా, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడంలో విపక్ష నేత పాత్ర కీలకమని, కానీ రాహుల్ గాంధీలో అది కొరవడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక గాంధీకి రాజకీయాలపై మంచి

అవగాహన ఉం దని, ప్రజలతో కలిసిపోయే నైపుణ్యం ఆమెకు ఎక్కు వగా ఉందని రిజిజు అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఆమె విపక్ష నేతగా ఉండి ఉంటే, సభలో చర్చలు మరింత అర్థవంతంగా సాగి ఉండేవని అన్నారు. అయితే, రిజిజు వ్యాఖ్యల వెనుక రాజకీయ వ్యూహం ఉందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఇమేజ్‌ను దెబ్బతీయడంతో పాటు, గాంధీ కుటుంబంలో విభేదాలు సృష్టించేందుకే బీజేపీ నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రియాంక పేరును తెరపైకి తెస్తున్నారని విమర్శిస్తున్నాయి. విపక్ష నేత విషయంలో రిజిజు చేసిన ఈ పోలిక జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

తిరుమల సమాచారం

నేడు శ్రీరామ నవమి ఆస్థానం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో శ్రీరామ నవమి ఆస్థానం నేడు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా నేటి సాయంత్రం హనుమంత వాహన సేవ, రాత్రి 9-10 గంటల మధ్య బంగారు వాకిలిలో ఆస్థానం నిర్వహిస్తారు. మరుసటి రోజు సీతారాముల పట్టాభిషేక ఆస్థానం ఉంటుంది. ఇది చైత్ర శుద్ధ నవమి నాడు జరుపుకునే ప్రధాన ఉత్సవం. దీనికి ముందు సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు హనుమంత వాహన సేవ తిరుమలలో నిర్వహిస్తారు. ఆస్థానం సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామ జనన ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు.
పట్టాభిషేక ఆస్థానం: శ్రీరామనవమి మరుసటిరోజు శనివారం రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు తిరుమల ఆలయంలో పట్టాభిషేక ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామచంద్రుని పట్టాభిషేక ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగసుందరంగా ఫల, పుష్పాలతో, వివిధ రకాల కూరగాయలతో అలంకరిస్తారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలు అందిస్తున్నారు. భూరీ విరాళాలిస్తున్న దాతలు పలు ట్రస్ట్‌లకు ఇస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ది చెన్నై షాపింగ్ మాల్ అధినేత మర్రి వెంకటరెడ్డి, మర్రి రిటైల్ లిమిటెడ్ సంస్థ పేరిట టిటిడి శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు కోటి రూపాయలు విరాళంగా అందించారు. టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

టిటిడి ట్రస్ట్‌లకు రూ.60 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పథకాలకు పలువురు దాతలు విరాళాలిచ్చారు. గురువారం ఉదయం పలువురు దాతలు తమవంతుగా విరాళాలను వివిధ పథకాలకు అందించారు. వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు పలువురు దాతలు రూ.60 లక్షలు విరాళంగా అందజేశారు. చెన్నైకు చెందిన రేవతి విశ్వనాథ్ రూ.40 లక్షలు విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన వి.శ్రీ భవేశ్ చౌదరి రూ.10,07,777 విరాళంగా అందించారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పొనకల నాగేంద్ర రావు రూ.10 లక్షలు విరాళం డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి తెలియకుండా రుచిగా శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాల ట్రస్ట్‌కు దాత విరాళమిచ్చారు. గురువారం ఉదయంటిటిడి చైర్మన్ బిఆర్ నాయుడును కలిసి హైదరాబాద్‌కు చెందిన లియాన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత కంది ఆశోక్ కుమార్ విరాళం అందజేశారు.

తిరుమలలో 30 నుండి శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 30 నుండి ఏప్రిల్ 1 తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 30వ తేదీన ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.
రెండవరోజు మార్చి 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు.
చివరిరోజు ఏప్రిల్ 01న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి "వసంతోత్సవ"మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడురోజుల పాటు కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను, మార్చి 31న అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

● బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష అందజేత ● వైకాపా జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

మార్కాపురం ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం టౌన్, మార్చి 25, ప్రభాతవార్త: మార్కాపురం వద్ద గురువారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వైకాపా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాదం సంఘటన తెలుసుకున్న వెంటనే ఆయన మార్కాపురం చేరుకుని ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. కర్నూలులో, మార్కాపురంలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఈ ప్రమాదాల్లో గాయపడి కోలుకోలేని కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. మార్కాపురం వైద్యశాలలో సరియైన సౌకర్యాలు లేకపోవడంతో 20 మందికి పైగా క్షతగాత్రులను ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. అదే మార్కాపురంలో మెడికల్ కళాశాల ఉంటే ఇటువంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. దూరదృష్టితోనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం వాటిని పట్టించుకోలేదన్నారు. మార్కాపురం వైద్యశాలలో అన్ని సౌకర్యా లుంటే క్షతగాత్రులను తరలించే పరిస్థితి ఉండేది కాదని ఆయన స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20లక్షల చొప్పున పరిహారం అందజేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గాయ పడిన వారికి కూడా మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు ప్రభుత్వం సహాయమందించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టిచర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మైనార్టీ నాయకులు షంషీర్ అలీబేగ్ పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని వైయస్ జగన్ అన్నారు. ఈ దారుణ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదం అత్యంత విషాదకరమైందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీపంలోని మెరుగైన ఆసుపత్రులకు తరలించి, ప్రత్యేక వైద్య బృందాలతో చికిత్స అందించాలన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంలో ఎటువంటి నిరక్ష్యం ఉండకూడదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలిచివేసిందని, ఇలాంటి దుర్ఘటనలు ఇకపై జరగకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని వైయస్ జగన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

రాజధాని అమరావతిపై సమగ్ర విధానం రూపొందించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేయటం కోసం ఈనెల 28వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరుగుతున్న సందర్భంగా రాజధానిపై సమగ్ర విధానం రూపొందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని రాజధానికి చట్టబద్ధత కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆలస్యమైంది. కేంద్రం ఇప్పటికే 12 సంవత్సరాలు జాప్యం చేసింది. ఇప్పుడైనా తీర్మానం అవసరమే. 2014లో రాజధానిపై ప్రత్యేకంగా కేంద్రీకరించినా ఒక్క అడుగు కూడా ముందుకు కదలని కారణంగా చివరకు దాని అస్తిత్వమే ప్రమాదంలో పడిన అనుభవం నుండి రాష్ట్ర ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలి. ఆచరణ సాధ్యం కాని మెగా ప్రాజెక్టులు, మాస్టర్ ప్లాన్లు చేపట్టి చివరికి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం, ఆ భారాన్నంతా ప్రజలపై మోపటం సమ్మతం కాదు. రాష్ట్ర విభజన అనంతరం రాజధానిని నిర్మించే బాధ్యత కేంద్రంపై ఉన్నది. కానీ కేంద్రం ఆ బాధ్యత నుండి తప్పుకొని అప్పులు ఇప్పించేందుకు మాత్రమే పరిమితమవుతున్నది. అందువల్ల అసెంబ్లీలో ప్రత్యేక నిధుల కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. అలాగే గతంలో అసెంబ్లీ ఆమోదించిన 29 గ్రామాలనే క్యాపిటల్‌గా వేగంగా ఒకే దశలో రాజధానిని నిర్మించాలి. దాన్నే రాజధానిగా చట్టబద్ధం చేయాలి. అమరావతి చుట్టూ అభివృద్ధి అయ్యే మిగతా ప్రాజెక్టులన్నీ రాజధాని చట్ట పరిధి నుంచి విడగొట్టాలి. ఇప్పటికే భూ సమీకరణ కింద రైతుల నుండి తీసుకున్న భూములన్నిటికీ చట్ట ప్రకారం ప్లాట్లు, పెన్షన్లు, ఇతర వాగ్దానాలు అమలు చేయడంపై కేంద్రీకరించాలి. ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ శాసనసభ్యులు కూడా ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరై గతంలో తాము చేసిన పొరపాటును దిద్దుకొని ఈ తీర్మానాన్ని బలపరచాలని సిపిఎం కోరుతున్నదన్నారు. అమరావతి అభివృద్ధితోపాటు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యతగా నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలి. విభజన చట్టంలోని హామీలన్నీ త్వరితగతిన అమలు చేయాలి. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం భరించాలని అనే అంశాలను అమరావతికి చట్టబద్ధత కోసం చేసే తీర్మానంలో పరిగణనలోనికి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి చేసింది.

ఇంటర్ సెకండియర్ కొత్త సిలబస్ లీక్ కేసు నమోదు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఇంటర్ సెకండ్ ఇయర్ కొత్త సిలబస్ లీక్ వ్యవహారంలో కేసు నమోదైంది. తెలుగు సంస్కృత అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్‌లో ప్రభుత్వం కొత్త సిలబస్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. తెలుగు అకాడమీ, ఇంటర్ బోర్డు నుంచి సిలబస్ విడుదల చేయకముందే సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులో న్యూ సిలబస్ పిడిఎఫ్ క్లిప్పింగ్స్ ప్రత్యక్షమయ్యాయి. కొత్తగా ప్రవేశపెడుతున్న సెకండ్ ఇయర్ కెమిస్ట్రీ, ఫిజిక్స్ సిలబస్ లీక్ అవడంపై విజిఎస్ పబ్లిషర్స్‌కు తెలుగు అకాడమీ నోటీసులు ఇచ్చింది. కొత్త సిలబస్ బుక్స్ ప్రింటింగ్‌కు ముందే కెమిస్ట్రీ, ఫిజిక్స్ సిలబస్ పిడిఎఫ్‌లు లీకయినట్లు గుర్తించింది. దీంతో తెలుగు, సంస్కృత అకాడమీ డిప్యూటి డైరెక్టర్ కంప్లైంట్ చేయడంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పాఠ్యపుస్తకాలు ముద్రించకముందే పిడిఎఫ్‌లు సామాజిక మాధ్యమాల్లో రావడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. విజిఎస్‌కు ఇచ్చిన వర్క్‌ఆర్డర్‌ను రద్దు చేయాలని తెలుగు, సంస్కృత అకాడమీ డైరెక్టర్ రంజిత్ బాషాను ఆదేశించింది. విజిఎస్ వద్ద నుంచే పిడిఎఫ్‌లు లీకైనట్లు తేలడంతో ఆ సంస్థపై క్రిమినల్ కేసు పెట్టాలని పేర్కొంది.

ఒంగోలుకు తరలించిన క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇస్తున్న జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం

ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

ఒంగోలు, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి భరోసా ఇచ్చారు. మార్కాపురం ప్రభుత్వ వైద్యశాల నుంచి మెరుగైన వైద్య సేవల కోసం ఒంగోలు జిల్లా వైద్యశాలకు తరలించిన క్షతగాత్రులను జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలందిస్తుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ దుర్ఘటన బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు అన్ని విధాలా ఆదుకునేలా చర్యలు చేపట్టిందన్నారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం సహాయమందిస్తుందన్నారు. బాధితులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అందరూ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, జిల్లా అధికారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ముమ్మర వాహన తనిఖీలు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడం, అక్రమ రవాణాను అడ్డుకోవడం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు జరుగుతున్న తనిఖీల సందర్భంగా అన్ని రకాల వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి, పొల్యూషన్ మరియు ఇన్సూరెన్స్ వంటి కీలక పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై, ముఖ్యంగా హెల్మెట్ ధరించని వాహనదారులపై భారీగా చలాన్లు విధించారు.
మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన కేసులు నమోదు చేశారు. గంజాయి, మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా జరగకుండా వాహనాల డిక్కీలను, అనుమానాస్పద వ్యక్తుల బ్యాగులను తనిఖీ చేశారు. ప్రజల రక్షణే పోలీసుల ప్రాధాన్యత అని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు కోరారు.
మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

వేసవి సెలవుల్లోనే ప్రణాళికలు!

● తక్కువ సమయంలోనే గోవిందుని దర్శనభాగ్యం ● ఏఐ అమలులో వేగంగా అడుగులు

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: "ఏడుకొండల వాడా గోవిందా... ఆపదమొక్కులవాడా గోవిందా.. నామంతో తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది సామాన్యభక్తులకు తక్కువ సమయంలో సంతృప్తికరంగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఈ విషయంగా ఇప్పటికే భక్తుల నుండి ముఖాముఖిగా సిఎం చంద్రబాబునాయుడుకు విన్నవించిన మేరకు త్వరలోనే ఈ దిశగా అడుగులేయనున్నారు . టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సారథ్యంలోని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, పాలకమండలి ఏఐ(కృత్రిమ మేధ) టెక్నాలజీ అమలు చేస్తున్నారు. ఈవిధానంలో తొలుత భక్తుడి ముఖగుర్తింపు రికార్డు చేసిన తరువాత ఓ కియోస్క్ నుండి బార్‌కోడ్ రశీదు టోకెన్ వస్తుంది. అందులో భక్తుడి వివరాలు, దర్శనం సమయం ఉంటుంది. నిర్దేశిత సమయానికి భక్తులు క్యూలైన్‌లో ప్రవేశిస్తే ముఖ గుర్తింపు ఆధారంగా స్వయంచాలికమైన (ఆటోమేటిక్‌గా) గేటు తెరచుకుంటుంది. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలన చేసిన టిటిడి ఇప్పుడు సిఎం సూచనలతో మరింత త్వరగా అమలుచేయనుంది. సామాన్యభక్తులకు వీలైనంత వరకు ఐదారుగంటల్లోనే ఆ దేవదేవుని దర్శనం చేయించాలని అధికారుల ఆలోచన. సాధారణ రోజుల్లోనే తిరుమలకు 90వేలమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరిలో 40వేల మందిపైగా భక్తులు ఆన్‌లైన్‌లో దర్శనాలు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు, కాలినడక భక్తులు ఇలా ఉన్నారు. వీరంతా నిర్దేశిత సమయానికి క్యూలైన్లోకి ప్రవేశిస్తే నాలుగుగంటల్లోపే ఆనందనిలయంలోనికి చేరుకుని ఏ దివ్యమంగళరూపాన్ని దర్శించుకుంటున్నారు. భక్తులు మహాలఘులో ఆ శ్రీవారిని సంతృప్తికరంగా దర్శనం చేసుకుంటుండటం విశేషం. ఆలయంలోపల కూడా భక్తులను లాగడం గానీ, ముందుకు తోయడంగానీ అలాంటి రగడ లేదు. రోజువారీగా మరింత సంతోషంగా స్వామివారిని చూసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానమ్ పాలకమండలి చూస్తోంది. ఆలయంలోపల టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతోషకర దర్శనం చేయించడంలో పాలకమండలి, అదఇకారులు సఫలీకృతులయ్యారు. భక్తులు సంతోషంగా, తృప్తిగా అన్నప్రసాదాలు స్వీకరించేలా తయారీ విధానంలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చారు.
ఇక రానున్న రోజుల్లో ఇష్టదైవమ్ శ్రీవారిని సామాన్యభక్తులు వీలైనంత సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలనేది అధికారుల యాక్షన్ ప్లాన్. క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందించేలా చూస్తున్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశం నలుమూలల రాష్ట్రాల నుండి వచ్చే స్వామివారి సేవకులకు ఏమేరకు సంతోష దర్శనమ్ చేయించగలుగుతామనే దిశగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆలోచన చేస్తున్నారు. భక్తుల్లో తాను సేవకుడిగా పనిచేస్తానని ఆయన పనితీరు మారింది.

ప్రేమ వివాహం... భర్తతో ఇష్టపూర్వకంగా జీవించడం

అక్రమ నిర్బంధం కిందకు రాదు

హైకోర్టు విస్పష్ట తీర్పు



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రేమ వివాహం చేసుకుని భర్తతో ఇష్టపూర్వకంగా జీవించడం అక్రమ నిర్బంధం కిందకు రాదని హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. మేజరయిన యువతికి ఎవరితో ఉండాలో స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి విషయాల్లో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసినా వర్తించదని తేల్చిచెప్పింది. తమ కుమార్తెను ఓ వ్యక్తి అక్రమంగా నిర్బంధించారని తల్లిదండ్రులు కోర్టులో నివేదించారు. ఆ యువతిని కోర్టు ముందు హాజరుపరిచేలా ఆదేశించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఎవరితో ఉండాలో నిర్ణయం తీసుకునే హక్కు ఆ యువతికి ఉంటుందని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తుహిన్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. గుంటూరు జిల్లా పెద్దగొట్టిపాడు గ్రామానికి చెందిన బి.ఆనందబాబు కూలి పనులు చెసుకునే వారు. ఆయనకు ఇంజనీరింగ్ రెండో ఏడాది చదువుతున్న ఓ కుమార్తె ఉంది. తమ కుమార్తెను అక్రమంగా తమ అనుమతి లేకుండా నిర్బంధించాడంటూ పల్నాడు జిల్లా యడ్లపాడు మండలానికి చెందిన ఓ యువతి తల్లిదండ్రులు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ఆ యువతిని కోర్టులో హాజరుపరిచేలా పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు ఆ యువతిని కోర్టులో హాజరుపరిచారు. ఈ విషయంపై యువతిని వివరాలు అడగగా తాను మేజర్ అని తెలిపింది. తన తల్లిదండ్రులు కోర్టులో వేసిన పిటిషన్ ఆధారంగా న్యాయవాదులు పలు ప్రశ్నలు వేశారు ఆనంద్‌బాబు అనే వ్యక్తి తనను బలవంతంగా తీసుకువెళ్లిపోయారా అని ప్రశ్నించారు. దానికి ఆ యువతి లేదని సమాధానం ఇచ్చింది. ఆనందబాబుతో తాను ప్రేమలో ఉన్నందున కలిసి జీవించాలి నిర్ణయించుకున్నానని యువతి స్పష్టం చేసింది. అందుకోసం అతన్ని పెళ్లి చేసుకోడానికి ఇష్టపూర్వకంగా తానే వెళ్లానన్నారు. ఇద్దరమూ చర్చిలో పెళ్లి చేసుకున్నామన్నారు. తాను పూర్తిగా ఇష్టపడే ఆనంద బాబుతో జీవిస్తున్నానని తెలిపింది. యువతి సమాధానాలు విన్న తల్లిదండ్రులు కుమార్తెతో మాట్లాడాలని భావించారు. దాంతో కోర్టు అనుమతి తీసుకుని కుమార్తెతో మాట్లాడారు. అయినా యువతి తన భర్తతో జీవించాలనే నిర్ణయం తీసుకున్నట్లు కోర్టుకు నివేదించింది. అయితే యువతి మైనర్‌గా ఉన్నప్పుడు ఆనంద బాబు గర్భవతిని చేశాడని, అలా జరిగిన వెంటనే ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇరువురి నుంచి వాదనలు విన్న ధర్మాసనం తన తుది నిర్ణయాన్ని వెల్లడించింది. ఎవరితో కలిసి ఉండాలనే నిర్ణయం మేజర్ అయిన యువతికి తీసుకునే హక్కు ఉంటుందని, దానిని ఎవరూ తప్పుబట్టేందుకు లేదని కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించింది. అలానే ఇలాంటి విషయాల్లో హెబియస్ కార్పస్ పిటిషన్ పని చేయదని తేల్చి చెప్పింది. యువతి మైనర్‌గా ఉన్నప్పుడు జరిగిన విషయంపై అభ్యంతరం ఉంటే చట్టప్రకారం ఇతర మార్గాలను అనుసరించాలని సూచించింది. అలాగే యువతి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

రాజధాని అమరావతి రెండవ దశ మాస్టర్ ప్లాన్ బాధ్యత సింగపూర్ కంపెనీకే!

- మాస్టర్ ప్లాన్‌తో పాటు, ఆర్థిక ప్రణాళికనూ ఒకేసారి సిద్ధం చేయాలని క్రడా నిర్ణయం

అమరావతిలో క్రడా భవనం

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రెండవ దశ మాస్టర్ ప్లాన్‌ను సంసిద్ధం చేస్తోంది. ఈ దిశలో కార్యచరణ చేపట్టింది. 2వ దశ మాస్టర్ ప్లాన్ రూపకల్పన బాధ్యతను సింగపూర్‌కి చెందిన సుర్బానా జురాంగ్ సంస్థకుబాధ్యతను రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(సీఆర్‌డీఏ) అప్పగించింది.6 నెలల్లో 2వ దశ మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలని సీఆర్‌డీఏ గడువు విధించింది. రాజధాని అమరావతి 2వ దశకు మాస్టర్ ప్లాన్‌తో పాటు, ఆర్థిక ప్రణాళికనూ ఒకేసారి సిద్ధం చేయాలని సీఆర్‌డీఏ నిర్ణయిం చింది. అమరావతి విస్తరణ ప్రణాళికలో భాగంగా 2వ దశలో మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తుంది. ఈ పరిధిలో మొత్తం 50 గ్రామాలు ఉన్నాయి. వాటిలో కేవలం 7 గ్రామాల్లో ఇప్పటికే భూ సమీకరణ నోటిఫికేషన్ జారీ చేశారు. మిగతా ప్రాంతంలో వచ్చే ప్రాజెక్టుల్ని బట్టి ఎక్కడ అవసరమైతే అక్కడ భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాకపోతే రాజధాని మాస్టర్‌ప్లాన్‌ను మాత్రం మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి ముందుగానే రూపొందించాలని భావిస్తున్నారు.ఇటీవల గ్లోబల్ టెండర్లు పిలిచిన సీఆర్‌డీఏ మాస్టర్‌ప్లాన్ రూపకల్పన బాధ్యతను సుర్బానా జురాంగ్ సంస్థకు, మౌలిక వసతుల రూపకల్పన బాధ్యతలు ఆర్వీ అసోసియేట్స్‌కు, ఆర్థిక ప్రణాళిక బాధ్యత నైట్‌ఫ్రాంక్ కన్సల్టెన్సీ సంస్థకు అప్పగించింది. రాజధాని తొలి దశకు మాస్టర్ ప్లాన్‌ను సుర్బానా జురాంగ్, తొలి దశ మౌలిక వసతుల ప్రణాళికను ఆర్వీ అసోసియేట్స్ సంస్థలే రూపకల్పన చేశాయి. మౌలిక వసతుల ప్రణాళిక రూపకల్పనకు ఆర్వీ అసోసియేట్స్‌ని కన్సల్టెన్సీ సంస్థగా ఎంపిక చేసింది. రాజధాని 2వ దశ ఆర్థిక ప్రణాళిక బాధ్యతను నైట్ ఫ్రాంక్ కన్సల్టెన్సీకి అప్పగించింది. అమరావతి భౌగోళిక స్వరూపం, ఇక్కడి పరిస్థితుల పై ఆ 2 సంస్థలకు కూడా పూర్తి అవగాహన ఉండటం 2వ దశ మాస్టర్‌ప్లాన్‌ని వేగంగా, సమగ్రంగా రూపొందించేందుకు దోహదం చేస్తుంది అని సీఆర్‌డీఏ (క్రడా)భావిస్తోంది. తొలి దశలో రాజధాని అమరావతికి 217 చదరపు కి.మీ. ప్రాంతానికి సుర్బానా జురాంగ్ సంస్థ మాస్టర్‌ప్లాన్ రూపొందించింది 2015 మే 25న రాజధాని మాస్టర్‌ప్లాన్‌ను, 2015 జులై 20న సీడ్ కేపిటల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను సుర్బానా జురాంగ్ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. మళ్లీ 11 ఏళ్ల తర్వాత రాజధాని 2వ దశకు మాస్టర్‌ప్లాన్ రూపొందించింది.ఏ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు, ప్రాజెక్టులు, డెవలప్మెంట్ నోడ్‌లు ఏర్పాటు చేయాలి వంటి స్పేషియల్ ప్లానింగ్‌తో పాటు, ట్రంక్ రోడ్లు, రవాణా, తాగునీరు, మురుగునీటి పారుదల వ్యవస్థ, విద్యుత్ సదుపాయం వంటి మౌలిక వసతుల ప్రణాళికలను సిద్ధం చేస్తారు. ప్రస్తుతం భూ సమీకరణ చేస్తున్న 7 గ్రామాలకు వివరణాత్మక మాస్టర్‌ప్లాన్, మిగతా 43 గ్రామాలకు సంబంధించిన ఇండికేటివ్ ప్లాన్‌ని సుర్బానా జురాంగ్ రూపకల్పన చేస్తుంది. రాజధాని 2వ దశలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ వంటివి ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు అనేక ప్రాజెక్టులకు తగ్గట్టు ఇప్పుడే మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. రాజధాని అమరావతిని రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ప్రాజెక్టుగా రూపొందించింది. ప్రస్తుతం వివిధ సంస్థల నుంచి రుణాలు తీసుకొచ్చి రాజధానిని నిర్మిస్తున్నా భవిష్యత్తులో రాజధానిలో ప్రభుత్వం వద్ద మిగిలే భూముల్ని విక్రయించడం, వివిధ పన్నులు, వనరుల ద్వారా సమకూరే నిధులతో రుణాలు తీర్చాలన్నదే లక్ష్యం. రాజధాని 2వ దశకు కూడా అదే సూత్రాన్ని అమలు చేయనున్నారు. రాజధాని విస్తరణకు అవసరం అయ్యే మూలధన వ్యయం, దానికి అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణ ప్రణాళికను రూపొందించే బాధ్యతను నైట్ ఫ్రాంక్ సంస్థకు అప్పగించారు. భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు స్థలాలు కేటాయించగా సీఆర్‌డీఏకి వచ్చే భూముల్ని విక్రయించడం, జాయింట్ డెవలప్‌మెంట్, దీర్ఘకాలిక లీజు వంటి నమూనాల ద్వారా ఆర్థిక వనరుల సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. ప్రస్తుత రాజధానిని ఆనుకుని ఉత్తరాన కృష్ణా నది నుంచి దక్షిణాన అవుటర్ రింగ్ రోడ్డు వరకు, తూర్పున చెన్నై- కోల్‌కతా నేషనల్ హైవే వరకు ఉన్న ప్రాంతానికి మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తున్నారు. రాజధాని 2వ దశలో ప్రస్తుతం భూసమీకరణ చేస్తున్న 7 గ్రామాల్లో ప్రభుత్వ, దేవాదాయ భూములు, చెరువులు, కుంటలు వంటివి అన్నీ కలిపి మొత్తం 20,494 ఎకరాలున్నాయి. మిగతా 43గ్రామాల్లో 1,54,853 ఎకరాల విస్తీర్ణం ఉంది. మొత్తంగా 2వ దశలో 1,75,347 ఎకరాలకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తారు. రాజధాని అమరావతి తొలి దశ మాస్టర్ ప్లాన్‌ని నవ నగరాల కాన్సెప్ట్‌తో రూపకల్పన చేశారు. వాక్ టు వర్క్ అన్న నినాదంతో హరిత, నీలి నగరంగా అమరావతిని సిద్ధం చేస్తున్నారు. మొత్తం రాజధాని ప్రాంతంలో 30 శాతం పైగా ప్రాంతంలో హరిత వనాలు, జలాశయాలు, కాలువలు కూడా అభివృద్ధి చేస్తున్నారు. కొత్తగా విస్తరించే ప్రాంతాలు అన్నీ తొలి దశతో అనుసంధానించేలా అదే స్థాయిలో మౌలిక వసతులు కల్పించేలా ప్లాన్ రూపొందించనున్నారు.

ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు ప్రపంచంలో ఇండియాను అగ్రగామిగా చేస్తుంది

- చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: భారత ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన "ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు" ఇండియాను ప్రపంచంలో అగ్రగామిగా నిలబెడుతుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. మునుపటి వ్యవస్థలోని ప్రధాన లోపాలను పరిష్కరిస్తుందన్నారు. భారతీయ, విదేశీ కోర్టుల మధ్య సమన్వయాన్ని, విదేశీ చర్యల గుర్తింపును అనుమతిస్తుందనీ తెలిపారాయన. అంతేకాకుండా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కోడ్ ఆలస్యాన్ని తగ్గిస్తుందనీ, సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందనీ చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ వివరించారు. కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ 2025 బిల్లును స్వాగతించడంతో పాటు మద్దతు తెలిపారు. సంస్కరణలకు మారుపేరు ఎన్‌డియే సర్కార్ అంటూ కొనియాడారు. ఈ బిల్లు ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో భవిష్యత్తు ఆలోచన చేసే ప్రభుత్వానికి ప్రతిబింబమన్నారు.

పాల కోసం ఏడుస్తోందని బిడ్డను చంపేసింది!

తిరుపతి జిల్లా ఎన్‌ఆర్ అగ్రహారంలో విషాద ఘటన

మృతి చెందిన పసిబిడ్డ జోషియా

సత్యవేడు, మార్చి 26 ప్రభాత వార్త: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఎన్‌ఆర్ అగ్రహారం గ్రామంలో ఓ కసాయి తల్లి ఐదు నెలల తన కన్న బిడ్డ జోషియాను గొంతు నులిమి చంపిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఆకలితో తల్లి పాల కోసం ఏడుస్తున్న పాపను బుజ్జగించాల్సిన కన్నతల్లి కోపానికి గురై కర్కసంగా చంపి కాటికి చేర్చింది. మానసిక స్థితి సరిగా లేనటువంటి హేమావతి నిత్యం అధిక కోపానికి గురైనప్పుడల్లా ఇంట్లో సామాన్లను పగులగొడుతూ పిచ్చి పిచ్చిగా వ్యవహరించేది. ఈసారి అదే కోపంతో ఏడుస్తున్న తన బిడ్డను అతి కిరాతకంగా చంపేసింది. సత్యవేడు సీఐ మురళీనాయుడు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం ఉదయం సత్యవేడు మండలం ఎన్‌ఆర్ అగ్రహారం గ్రామంలో అద్దె గదిలో కాపురం ఉంటున్న వెంకటేశులు(32) తన ఐదు నెలల ఆడబిడ్డ జోషియాను తన భార్య, బిడ్డ కన్న తల్లి హేమావతి(28) చంపినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఐ మురళీ నాయుడు, ఎస్ఐ సాయినాథ్‌చౌదరి లావణ్య బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమాచారం ఇవ్వడంతో క్రైమ్ బ్రాంచి ఫోరెన్సిక్ ల్యాబ్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి ఆధారాలు సేకరించారు. ఈ విచారణలో సత్యవేడు మండలం ఎన్‌ఆర్ అగ్రహారం గ్రామంలో వెంకటేశ్వరులు, హేమావతి దంపతులు అద్దె గదుల్లో ఐదు నెలలుగా నివసిస్తున్నారు. వీరికి ఐదు సంవత్సరాల కుమారుడు రుతిక్, ఐదు నెలల జోషియా ఇరువురు పిల్లలు, వీరితో పాటు ఇంట్లో వెంకటేశులు తండ్రి బాలయ్య ఉండేవారు. వివాహమైనప్పటి నుంచి హేమావతికి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో నిత్యం కోపానికి గురై ఇంట్లో సామాగ్రిని పగులగొడుతూ ఉండేది. వెంకటేశులు సత్యవేడు పట్టణంలోని ఇటుక తయారీ పరిశ్రమలో సూపర్‌వైజర్‌గా పని చేసేవాడు. తండ్రి బాలయ్య కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం 6 గంటలకు వెంకటేశులు అతని తండ్రి బాలయ్య పని నిమిత్తం వెళ్లారు. పని చేస్తున్న వెంకటేశులకు తన భార్య వద్ద నుంచి ఫోన్ వచ్చింది. ఫోన్‌లో తన భార్య హేమావతి తన కన్న బిడ్డ ఐదు నెలల జోషియా ఏడుస్తుండడంతో కోపానికి గురైన తాను చంపేసినట్లు తెలపడంతో అక్కడికక్కడే ఆవేదనకు గురై కుప్పకూలాడు. వెంటనే ఇంటికి చేరుకుని చూడగా అప్పటికే మరణించిన తన ఐదు నెలల పసిబిడ్డను చూసి కన్నీరు మున్నీరయ్యాడు. తదనంతరం కుటుంబస్తుల సహాయంతో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తన భార్యపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఐదు నెలల పసికందుకు కన్నతల్లి చంపడంతో బంధువులు, స్థానికులు నిర్ఘరానికి గురయ్యారు. రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జోషియా మృతదేహాన్ని సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ హత్య కేసుపై మరింత సమగ్ర విచారణ చేసి హంతకురాలు హేమావతిని కస్టడీకి తీసుకుని కోర్టులో హాజరు పరచనున్నట్లు సిఐ తెలిపారు.

ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతిపై సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి సవిత, కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లా ఆశాదీపం ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ అనుమతికి విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్ బాబుకు, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబులు కృతజ్ఞులు తెలియజేశారు. అమరావతిలో గురువారం వారిద్దరిని వేర్వేరుగా కలుసుకుని జిల్లా ప్రజానీకం తరపున ఎమ్మెల్యేలు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్లడం, అనంతరం మంత్రి నారా లోకేష్ బాబు పదేపదే పర్యవేక్షణ చేయటం వల్లే అనుమతులు లభించాయని కొనియాడారు. మీరు చేసిన గట్టి ప్రయత్న ఫలితమే ఈ రోజు కరువు పీడిత ప్రాంతాలకు ఆర్డిటి సేవలు కొనసాగించటానికి అవకాశం లభించిందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా లాంటి వెనుకబడిన ప్రాంతంలో ఐదు దశాబ్దాలుగా లక్షలాది మంది పేదల జీవితాల్లో ఈ సంస్థ వెలుగులు నింపుతోందని వివరించారు. ఇది కేవలం ఒక సంస్థ సమస్య కాదని, జిల్లాలోని లక్షలాది మంది నిరుపేదల జీవన విధానంలో ఓ భాగంగా తాము భావిస్తున్నామని వెల్లడించారు. నిబంధనల అడ్డంకి కారణంగా 2021లోనే ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ ఆగిపోయినా ఆనాటి వైకాపా పాలకులు ఏమాత్రం ఈ విషయంపై దృష్టి పెట్టలేదని తెలియజేశారు. వారి నిర్లక్ష్యం కారణంగా సేవలు కొనసాగించలేని పరిస్థితి ఆర్డిటి సంస్థకు వచ్చిందని తెలిపారు. అనుమతుల జాప్యం వల్ల సంస్థ ద్వారా అందుతున్న ఉచిత వైద్యం, విద్య, క్రీడా, గ్రామీణ అభివృద్ధి రంగాలు పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందని వివరించారు. ఈ పరిస్థితుల్లో 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్న క్లిష్టమైన ఎఫ్.సి.ఆర్.ఎ నిబంధనలను అధిగమించి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించటానికి తమరు తీసుకొన్న ప్రత్యేక శ్రద్ధ, పట్టుదలను ప్రజలు ఏనాటికి మర్చిపోరన్నారు. అనంతపురం జిల్లా ప్రజల పట్ల, ముఖ్యంగా బలహీన వర్గాల పట్ల మీకున్న అపారమైన ప్రేమకు ఈ విజయం ఒక నిలువుటద్దమని వివరించారు. మీ నాయకత్వంలో జిల్లా మరింత పురోగతి సాధిస్తుందని తామంతా గట్టిగా విశ్వసిస్తున్నామని మరోసారి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడ్డ తరగతుల శాఖ మంత్రి సవితమ్మ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు పాలన

- ఏది చేస్తారో అదే మేనిఫెస్టోలో పెడతారు - సంక్షేమ పథకాలకు సిఎం పార్టీలు చూడరు

- చంద్రబాబును విశ్వసించే పెట్టుబడులు - సిఎం సతీమణి నారా భువనేశ్వరి

కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త: ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన: సిఎం చంద్రబాబు దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే స్ఫూర్తితో ఎన్టీఆర్ తెదేపాను స్థాపించారన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం తెచ్చారన్నారు. మహిళలకు ఆస్తిహక్కు, రిజర్వేషన్లు కల్పించారన్నారు. తిరుపతిలో పద్మావతి మహిళా వర్సిటీ స్థాపించారని పేర్కొన్నారు. రాష్ట్ర ంలోని ప్రజలకు సంక్షేమ పథకాల అమలుకోసం సిఎం చంద్రబాబు పార్టీలు చూడరని సిఎం సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పర్యటించారు.శాంతిపురంలో అన్న క్యాంటీన్‌ప్రారంభించారు. గుండిశెట్టిపల్లి, గోవిందపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన ఐటిడిపి నేత రవి, ఆనంద మేస్త్రి కుటుంబాలను పరామర్శించారు. రామకుప్పం, మణీంద్రం గ్రామాల్లో దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రామకుప్పంలో కిలోమీటరు దూరం మేర మండుటెండలో నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. ఈసందర్భంగా రామకుప్పం, బళ్ల గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సిఎం చంద్రబాబు ఏది చేస్తారో అదే మేనిఫెస్టోలో పెడతారని ఓట్ల కోసం హామీలు ఇవ్వరని పేర్కొన్నారు. ప్రజలు సిఎం చంద్రబాబు రాష్ట్రంలోని మహిళల కోసం దీపం 2 పథకంతో పాటు స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల అభ్యున్నతికి చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికివందనం పథకం అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ఇప్పటికే 230 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. మరో 70 అన్న క్యాంటీన్లు కూడా ప్రారంభిస్తారని గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.

పేదలకు టిడ్కో పక్కా ఇళ్లు: రాష్ట్రంలో అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్లతో పాటు పక్కా ఇళ్లను కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబు విశ్వసించే పెట్టుబడులు వస్తున్నాయన్నారు. వైజాగ్‌కు అమెరికాలోని గూగుల్ సంస్థను లక్ష కోట్ల పెట్టుబడులతో తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లాకు ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమ సైతం వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం సిఎం చంద్రబాబు నిరంతరం ఆలోచన చేస్తుంటారని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును సైతం తీసుకువచ్చారన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా చూడాలని సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లాలో మరో ముగ్గురు జిల్లా బహిష్కరణ

శాంతిభద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు: కలెక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్

కర్నూలు, మార్చి 26, ప్రభాతవార్త: జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు మండలం పి.రుద్రవరం గ్రామానికి చెందిన మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు, కుర్వ మధు అలియాస్ పుండుకూర మధు, మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్ మధు అనే ముగ్గురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, గతంలో తీవ్రమైన నేరాలు, ముఖ్యంగా హత్య కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే అవకాశం ఉన్నందున చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వీరు పలు కేసుల్లో నిందితులుగా ఉండి, అనేకసార్లు రిమాండ్‌కు వెళ్లినా ప్రవర్తనలో మార్పు రాలేదని అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రతిపాదనల మేరకు క్రిమినల్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన 8 మందిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

ఆ 8 మంది వివరాలు: వడ్డే రామాంజనేయులు పఠాన్ ఇమ్రాన్ ఖాన్ వడ్డే తులసి కుమార్ వడ్డే రేవంత్ కుమార్ వడ్డే శివ కుమార్ మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు కుర్వ మధు అలియాస్ పుండుకూర మధు మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్ మధు జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అరాచక చర్యలకు పాల్పడే వారిపై జిల్లా బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు సహకరించాలని సూచించారు.

అపహరించాడు... అంతమొందించాడు!

- ఏడేళ్ల చిన్నారిని చిదిమేసిన కిరాతకుడు - అనంతపురం జిల్లా యాడికిలో ఘటన

హత్యకు గురైన ముక్కుపచ్చలారని వేంచంద్ర(7)

కుందనకోట గుట్టల్లో నుంచి వేంచంద్ర మృతదేహాన్ని తెస్తున్న బంధువులు

నిందితుడు సర్వేష్

తాడిపత్రి, మార్చి 26 ప్రభాతవార్త: మానవత్వం మంటగలిసిన ఆ మానవ మృగాన్ని చూసి అడవి మృగాలు కూడా సిగ్గుతో తల దించుకుంటాయి. అభం శుభం తెలియని ఏడేళ్ల చిన్నారిని అపహరించి, కొండగుట్టల్లోకి ఎత్తుకెళ్లి, రాళ్లతో కొట్టి చంపి తన కిరాతకత్వాన్ని చాటుకున్న ఓ కిరాతకుని ఉదంతం అనంతపురం జిల్లా యాడికి మండలం కోనుప్పలపాడులో గురువారం వెలుగు చూసింది. సినీ ఫక్కీలో జరిగిన చిన్నారి అపహరణ..హత్య స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు కోనుప్పలపాడు గ్రామానికి చెందిన గోవిందుకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు వేంచంద్ర ఉన్నారు. వేంచంద్ర యాడికిలోని వాగ్దేవి ఉన్నత పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. పెద్దకూతురు లలిత గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న నిట్టూరుకు చెందిన సర్వేష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ నేపథ్యంలో బుధవారం సర్వేష్ ముఖానికి ముసుగు వేసుకొని ద్విచక్ర వాహనంలో వచ్చి కోనుప్పలపాడులో వేంచంద్ర పాఠశాల నుంచి వచ్చే బస్సు కోసం వేచి చూస్తున్నాడు. ఈ దృశ్యం కోనుప్పలపాడులో సిగరెట్, శీతలపానీయం తీసుకున్న ఓ దుకాణంలోని సిసి కెమెరాలో రికార్డు కావడం విశేషం. పాఠశాల బస్సు దిగగానే వేంచంద్రకు డబ్బులిచ్చి కురుకురేలు తీసుకొని వచ్చి తన ద్విచక్ర వాహనం ఎక్కమనడంతో బావే కదా అనే నమ్మకంతో సర్వేష్ క్రూరత్వం తెలియక వాహనం ఎక్కాడు. బస్సు పోయినా తన కుమారుడు ఇంటికి రాకపోయే సరికి చిన్నారి తల్లి కాంతమ్మ ఆరా తీసింది. అక్కడే ఉన్న చిన్నారులు ముసుగేసుకున్న వ్యక్తి వాహనంలో ఎక్కి వెళ్లాడని చెప్పారు. అనుమానమొచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. చిన్నారి అపహరణ విషయం దావానంలా జిల్లా అంతటా వ్యాపించింది. ఎస్పీ జగదీష్ పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు విచారిస్తున్న గ్రామస్థుల గుంపులో ఏమీ తెలియని అమాయకుని మాదిరిగా తన బావ మరిది కనిపించలేదని జనంతో పాటు ఫిర్యాదు చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు సర్వేష్‌ను తమ వాహనంలో ఎక్కించుకొని గాలింపు చర్యలు చేపట్టారు.

కుందనకోట చుట్టూ కలకలం..!

పోలీసులు చేపట్టిన గాలింపు చర్యల్లో భాగంగా కుందనకోటలో నిందితుడు వాడిన, సిసి పుటేజీలో కనిపించిన ద్విచక్రవాహనం లభ్యమైంది. సర్వేష్‌ను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టిన పోలీసులు చిన్నారి వేంచంద్ర ఆచూకీ చూపమని కుందనకోట పరిసర ప్రాంతానికి తీసుకొని వెళ్లారు. చీకటి పడటం, పోలీసులు కొద్దిగా అప్రమత్తతగా లేకపోవడంతో సర్వేష్ జారవిడుచుకొని పారిపోయాడు. పోలీసులు ఒకవైపు చిన్నారి ఆచూకీ కోసం, మరోవైపు నిందితుడిగా భావిస్తున్న సర్వేష్ కోసం మరింత ముమ్మరంగా గాలించారు. సర్వేష్ అటు తిరిగి ఇటు తిరిగి స్వగ్రామమైన నిట్టూరుకు చేరుకొని అతని చిన్నాన్న ఇంటిలో సేద తీరుతుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సర్వేష్‌ను తీసుకొని తిరిగి కుందనకోట కొండగుట్టలోకి తీసుకొని పోయి చిన్నారి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి నిందితుడు చూపించిన ప్రాంతానికి వెళ్లగా రాళ్ల మధ్యన విగత జీవిగా పడి ఉన్న వేంచంద్ర కనిపించాడు. దీంతో పోలీసులు, చిన్నారి కుటుంబ సభ్యులు, బంధువులు హతాశులయ్యారు. రాళ్లను తొలగించి, మృతదేహాన్ని వెలికి తీసి కొండ మీద నుంచి బయటకి తెచ్చేలోగా వందలాది మంది జనం అక్కడికి చేరుకున్నారు. నిందితుడిని అక్కడికక్కడే కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున జనం కేకలు వేశారు. జనాన్ని అదుపు చేయడానికి పెద్ద ఎత్తున పోలీసులు సంఘటనా స్థలంలో మొహరించారు. అక్కడి నుంచి చిన్నారి మృతదేహాన్ని తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడని సమాచారం.

చిన్నారి హత్యకు కారణమేంటి..?

తమకిష్టం లేకపోయినా తమ కూతురినిచ్చి అతనితో వివాహం జరిపించామని, కట్నం కింద ఇవ్వాల్సిన బంగారు కూడా తీసుకొని వెళ్లమని ఇటీవల పండుగకు తమ ఇంటికి వచ్చిన అల్లుడుతో చెప్పామని చిన్నారి తల్లి కాంతమ్మ మీడియాతో చెప్పింది. ఇటీవల పండుగకు వచ్చిన తన బావ సర్వేష్ పళ్లెంలోని మాంసాహారంలో తన కుమారుడు వేంచంద్ర వేలు పెట్టాడని మా పెద్ద కూతురైన తన భార్యతో చాలా నీచంగా మాట్లాడాడని ఆమె తెలిపింది. మా కుటుంబ సభ్యులందరినీ చంపేస్తానని తెలిసిన వారితో వ్యాఖ్యానించినట్లు మా చెవిన పడిందని, నా కొడుకును వాడు ఎలా చంపాడో పోలీసులు కూడా అతన్ని అలా చంపాలని ఆమె డిమాండ్ చేశారు.

ఆ తల్లికి ఏ కష్టమొచ్చిందో

- ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య యత్నం

- నలుగురి పరిస్థితి విషమం

కడప జిల్లా ప్రొద్దుటూరులో విషాదం

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 26, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణంలోని ఈశ్వర్‌నగర్‌లో గురువారం ముగ్గురు పిల్లలకు విషమిచ్చి అనంతరం తల్లి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. ఈశ్వర్‌రెడ్డినగర్‌లో నివాసం ఉంటున్న భువనేశ్వరి తన ముగ్గురు పిల్లలు అయిన సుష్మ(13), నికిత(11), గణ(9)లతో పాటు తన అత్త అయిన తిరుపతమ్మతో కలిసి జీవిస్తున్నారు. ఏడాది కిందట తన భర్త అయిన వెంకట కృష్ణ పిల్లలను, భార్యను వదిలి వెళ్లిపోవడం జరిగింది. అయితే అత్త అయిన తిరుపతమ్మ తన కోడలు భువనేశ్వరిపై అనుమానంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చేవని ఈ నేపథ్యంలో భువనేశ్వరి మనస్తాపం చెంది స్కూలు నుంచి వచ్చిన ముగ్గురు పిల్లలకు కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలిపి ఇచ్చి అనంతరం ఆమె సేవించడం జరిగింది. మధ్యాహ్నం పూలు విక్రయించుకొని వచచ్చిన తన అత్త తిరుపతమ్మ అపస్మార స్థితిలో ఉన్న ముగ్గురిని స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలించారు. పరిస్థిత విషమించడంతో కడప రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అపుడు కలిసికట్టుగా ఇపుడు విడివిడిగా

ఐపిఎల్ ట్రోఫీ ఎత్తేదెవరు?

ఆట

కాసులు క్రికెట్ ఐపీఎల్ జాతరకు మరో 36 గంటల్లో తెరలేవనుంది. పది జట్లు పోటీపడుతున్న ఐపీఎల్ 2026 క్రికెట్ అభిమానులకు పండగే.ఆటగాళ్లు క్రికెట్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించడానికి సిద్ధమయ్యారు. ఈ వేసవంతా సిక్స్‌లు, ఫోర్ల వర్షంలో తడిసి ముద్దవనున్నారు.ఈ ఐపీఎల్‌ను వేదికగా చేసుకుని ఎవరికి వారు టీమిండియాలోకి దూసుకురావాలని ఉవ్విళ్లూరుతున్నారు. అయితే టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించిన వీరులు ఇక్క చెప్పక్కర్లేదు. ఇటీవలే ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో మెరుపులతో క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించిన టీమిండియా వీరులు... ఈ ఐపీఎల్‌లో మరోమారు కనువిందు చేసేందుకు రెడీ అయ్యారు. అయితే ఒక్క జట్టుగా ఉన్న ఆటగాళ్లు... ఈ ఐపీఎల్‌లో తలా ఓ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఏ జట్టుకు ఎడ్జ్ ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది.

(వార్త క్రీడా విభాగం)

టీమిండియాను ప్రపంచ విజేతగా నిలిపిన 15 మంది ఆటగాళ్లు ఐపీఎల్‌లోనూ అదే జోరు కొనసాగించడానికి రెడీయ్యారు. ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసి భారత్‌ను మరోసారి విశ్వవిజేతగా నిలిపారు. ఆ విజయోత్సాహం ఇంకా తగ్గకముందే, సరిగ్గా మూడు వారాల వ్యవధిలోనే ఐపీఎల్ సందడి మొదలుకాబోతోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య పోరుతో ఐపీఎల్ 2026కు తెరలేవనుంది.

ముంబై జట్టులో నలుగురు

భారత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన మన ప్రపంచ విజేతలు ఈసారి ఐపీఎల్‌లో ఏ జట్టు తరపున ఆడుతున్నారన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. భారత ఆటగాళ్లలో దాదాపు అందరూ తమ పాత జట్లకే పరిమితమయ్యారు. ముంబై ఇండియన్స్ తరపున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, జస్ప్రీత్ బుమ్రా తమ సత్తా చాటనున్నారు. టీమిండియాకు కెప్టెన్‌గా గ్రాండ్ విక్టరీ అందించిన సూర్యకుమార్ యాదవ్ ఈసారి ప్లేయర్‌గా, అందునా హార్దిక్ పాండ్యా కెప్టెనీలో బరిలోకి దిగుతున్నాడు. ఈ విధంగా తుది జట్టులోని 11 మందిలో నలుగురు ముంబై ఇండియన్స్‌లోనే ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో మెరుపులు మెరిపించిన తిలక్ వర్మ, సూపర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, యార్కర్ల కింగ్ జస్ప్రీత్ బుమ్రా ముంబై ఇండియన్స్ జట్టులో కీలక ఆటగాళ్లు. టీమిండియా తరహాలో ముంబై ఇండియన్స్‌కు ఆరో ఐపీఎల్ ట్రోఫీ అందించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

సీఎస్‌కేలో సంజూ ప్లస్

మరో హాట్ ఫేవరేట్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో సంజూ శాంసన్‌తో పాటు శివం దూబే ఉన్నారు. నాకౌట్ మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా దుమ్ము రేపిన సంజూ శామ్సన్ ప్లేయర్ ఆప్ ది టోర్నీగా నిలిచాడు. అతని నుంచి మెరుపు ఆరంభాలను సీఎస్‌కే అభిమానులు ఆశిస్తున్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న సంజూ శాంసన్‌ను కట్టడి చేయడానికి అన్ని జట్లు ఇప్పటికే ప్లాన్స్‌లో తలమునకలయ్యాయి. ఇక మ్యాచ్ ఫినిషర్ శివందూబే అదే జోరు ఐపీఎల్‌లో కొనసాగిస్తే చెన్నైకు తిరుగుండదు. డెత్ ఓవర్లలో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలే.

అభిషేక్, ఇషాన్ రైజింగ్

ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే టీమిండియా డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ ఆజట్టకు ప్రధాన బలంగా మారనున్నారు. ఫైనల్ మ్యాచ్‌తో అభిషేక్ శర్మ టచ్‌లోకి రావడం సన్ రైజర్స్‌కు బూస్టింగ్. తొలి బంతి నుంచే బ్యాట్ ఝుళిపించ గలిగే అభిషేక్ క్రీజ్‌లో ఉన్నంతసేపు పరుగుల తుఫానే. ఇక ఇషాన్ కూడా సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ ఇద్దరితో సన్ రైజర్స్ టాప్ ఆర్డర్ మిగతా జట్లకంటే చాలా పటిష్టంగా ఉంది. సన్ రైజర్స్ టాప్ లేపితేనే మిగతా జట్లకు అవకాశం అనేలాగా ఉంది.

కేకేఆర్, గుజరాత్‌లో ఇద్దరు

కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున రింకూ సింగ్, వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగుతున్నారు. కేకేఆర్ కు వైస్ కెప్టెన్‌గానూ ఉన్న రింకూ సింగ్ స్లాగ్ ఓవర్లలో వేగంగా పరుగులు సాధించగల దిట్ట. టాప్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థి స్కోరును కట్టడి చేయగలుగుతారు. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టులో వాషింగ్టన్ సుందర్, మొహమ్మద్ సిరాజ్ ఉన్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తమ స్పిన్ మ్యాజిక్ చూపించనుండగా, పంజాబ్ కింగ్స్ జట్టులో అర్ష్‌దీప్ సింగ్ ఏకైక వరల్డ్ కప్ విజేతగా నిలిచారు.

టీమ్ మారిన ఒకే ఒక్కడు

టీమిండియాలోని 15 మంది ఆటగాళ్లలో 14 మంది పాత జట్లలోనే కొనసాగుతుండగా... సంజూ సంజూ శాంసన్ మాత్రమే జట్టును మార్చాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన సంజూ ఈసారి చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడం ఈ సీజన్ లోనే పెద్ద సెన్సేషన్. ఆయన స్థానంలో రవీంద్ర జడేజా, సామ్ కరన్ రాజస్థాన్ రాయల్స్ జట్టులోకి వచ్చారు.

కెప్టెన్లుగా ముగ్గురు

ఇక టీమిండియాను విజేతగా నిలిపిన జట్టులోని ముగ్గురు వివిధ ఐపీఎల్ జట్లను ముందుండి నడపనున్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్ ఈసారి ఐపీఎల్‌లో కెప్టెన్లుగా కనిపించనున్నారు. హార్దిక్ పాండ్యా ముంబైఇండియన్స్‌ను నడిపిస్తుండగా, అక్షర్ పటేల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇక ఇషాన్ కిషన్ విషయానికొస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ గాయం కారణంగా తొలి కొన్ని మ్యాచ్‌లకు దూరం కావడంతో, తాత్కాలిక కెప్టెన్‌గా ఇషాన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ముగ్గురు ప్రపంచ విజేతలు సారథులుగా వ్యవహరించడం ఈ సీజన్ కు మరింత వన్నె తెచ్చింది.

ఐపీఎల్ 2026 తొలి మ్యాచ్‌లోనే ఇద్దరు వరల్డ్ కప్ హీరోలు తలపడబోతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ మైదానంలోకి దిగనున్నారు. మరో వైపు ఆర్సీబీ తరపున విరాట్ కోహ్లీ కూడా మైదానంలో ఉండటంతో తొలి రోజే ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్ టైన్‌మెంట్ ఖాయం. ప్రపంచ ఛాంపియన్ల మధ్య జరిగే ఈ లీగ్ పోరు పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

పూర్తి షెడ్యూల్ ఆగయా

ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించి పూర్తిస్థాయి షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఇంతకుముందు తొలి దశలో కేవలం 20 మ్యాచులకు మాత్రమే వేదికలు, తేదీలను ఖరారు చేయగా... ఇప్పుడు రెండో దశలో 50 మ్యాచులకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీంతో మొత్తం 70 లీగ్ మ్యాచులకూ షెడ్యూల్ ప్రకటించినట్లైంది. అయితే, ప్లే ఆఫ్స్ వేదికలను ఇంకా ఖరారు చేయలేదు. మార్చి 28 నుంచి మే 24 వరకూ జరగనున్న లీగ్ స్టేజ్ మ్యాచ్‌ల వివరాలను ప్రకటించింది. బెంగళూరు వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్‌తో 19వ ఎడిషన్ ప్రారంభం కానుంది. లీగ్ స్టేజ్ కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌తో ముగియనుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికల తేదీలను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్ షెడ్యూల్‌ను రెండు దశల్లో విడుదల చేశారు. కాగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండో విడత ప్రకటించిన షెడ్యూల్‌లో 10 మ్యాచ్‌లు ఆడనుంది. తొలి విడత నాలుగు మ్యాచ్‌లతో కలుపుకొని సన్‌రైజర్స్ ఈ సీజన్ లీగ్ దశ మొత్తంలో 14 మ్యాచ్‌లు ఆడుతుంది.

క్యాచుల విషయంపై ఇప్పటికే పది జట్ల సారథులకు బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. క్లాజ్ 33.3 ప్రకారం బంతిపై ఫీల్డర్‌కు పూర్తి నియంత్రణ వచ్చినట్లు అంపైర్లు భావిస్తేనే ఔట్ ఇవ్వడం జరుగుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకోసం గత టీ20 ప్రపంచ కప్‌లో కాస్త చర్చకు దారితీసిన క్యాచుల వీడియోలను ప్రదర్శించింది.

టీమిండియా హోం షెడ్యూల్ ఖరారు

ముంబై: 202627 సీజన్‌కు సంబంధించి టీమిండియా హోం షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఈ సీజన్‌లో వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియా జట్లు భారత్‌లో పర్యటించనున్నాయి.17వేదికల్లో మొత్తం 9 వన్డేలు, 8టీ20లు, 5టెస్ట్‌లు జరుగుతాయి. ఈ సీజన్ సెప్టెంబర్ 27న వెస్టిండీస్ పర్యటనతో మొదలవుతుంది. మూడు వన్డేలు త్రివేండ్రం, గౌహతి, న్యూ చండీగఢ్‌లో...5 టీ20లు లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో జరుగుతాయి. డిసెంబర్‌లో శ్రీలంక జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటలో మూడు వన్డేలు ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్‌లో జరగనుండగా.. మూడు టీ20లు రాజ్‌కోట్, కటక్, పూణేలో షెడ్యూల్ అయ్యాయి. వచ్చే ఏడాది (2027) జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు ఉంటాయి. ఇవి కోల్‌కతా, హైదరాబాద్, ముంబైలో జరుగుతాయి. ఈ హోం సీజన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన భాగం ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ. ఐదు టెస్టుల ఈ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు జనవరిలో భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ 21వ తేదీ నుంచి నాగ్‌పూర్ వేదికగా జరుగుతుంది. తరువాతి మ్యాచ్‌లు చెన్నై, గౌహతి, రాంచీ, అహ్మదాబాద్‌లో జరుగుతాయి.

నెలరోజులకు పైగా టీ20 నప్రపంచకప్ క్రికెట్ అభిమానులను అలరించగా, ఇపుడు రెండు నెలలకు పైగా ఐపీఎల్ క్రికెట్ ఫీవర్ నెలకొంది. ఆతర్వాత హోం సీజన్‌తో టీమిండియా బిజీగా ఉండనుంది.

భారత్ షూటింగ్‌జట్టులో కైనన్ చెనాయ్

టాంజియర్ : మొరాకోలోని టాంజియర్‌లో ప్రారంభమైన షాట్‌గన్ ప్రపంచకప్‌లో నేడు స్కీట్ ఈవెంట్‌లో పోటీలు ఆరంభమవుతాయి. భారత్ నుంచి 12 మంది షూటర్లు బరిలోకి దిగుతున్నారు. ఈ టోర్నీతో అంతర్జాతీయ షూటింగ్ సీజన్ ప్రారంభమైనట్లయింది. హైదరాబాద్ షూటర్, రియో ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన కైనన్ చెనాయ్, అతని భార్య రాజేశ్వరి కుమారి వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కలిసి బరిలోకి దిగుతున్నారు. ఈ షూటింగ్ జోడీకి ఇటీవలే వివాహమైంది. 35 ఏళ్ల కైనన్ 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో టీమ్ ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచాడు. 34 ఏళ్ల రాజేశ్వరి 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో టీమ్ ట్రాప్ ఈవెంట్‌లో రజత పతకం సాధించింది.

భారత షూటింగ్ జట్టు: పృథ్వీరాజ్ తొండైమన్, కైనన్ చెనాయ్, భౌనీశ్ మెందిరత్తా, కీర్తి గుప్తా, రాజేశ్వరి,అహ్లావత్ (ట్రాప్). మాన్ సింగ్, జ్యోతిరాదిత్య సింగ్, పరంపాల్ సింగ్, యశస్వి రాథోడ్, దర్శన రాథోడ్, మహేశ్వరి(స్కీట్). కైనన్ చెనాయ్-రాజేశ్వరి కుమారి, పృథ్వీరాజ్ తొండైమన్-కీర్తి గుప్తా (మిక్స్‌డ్ టీమ్).

బాస్మతి ఎగుమతులకు వార్ ఎఫెక్ట్

న్యూఢిల్లీ, మార్చి 26: పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భారత్ బాస్మతీ రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏటా దేశానికి భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ఈ పరిశ్రమ, ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాకు వెళ్లే సముద్ర మార్గాలు అత్యంత ప్రమాదకరంగా మారడంతో ఎగుమతులు దాదాపుగా నిలిచిపోయాయి. దీంతో సుమారు 10 లక్షల టన్నుల బాస్మతీ బియ్యం భారత ఓడరేవుల్లోనే పేరుకుపోయింది. దీనికి తోడు, షిప్పింగ్ కంపెనీలు వార్‌రిస్క్ సర్ ఛార్జ్ పేరుతో అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంతో రవాణా ఖర్చులు రెట్టింపయ్యాయి. ఇది ఎగుమతిదారులపై పెను భారంగా మారింది. మరోవైపు, ఇప్పటికే ఎగుమతి చేసిన సరుకులకు సంబంధించి చెల్లింపులు కూడా ఆగిపోయాయి.ఇరాన్ వంటి దేశాల నుంచి రూ.2 కోట్ల నుంచి రూ.25వేల కోట్ల వరకు బకాయిలు నిలిచిపోయినట్లు అంచనా. అక్కడి బ్యాంకింగ్ వ్యవస్థలు సరిగ్గా పనిచేయకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాల ప్రభావంతో దేశీయ మార్కెట్లలో బాస్మతీ ధర క్వింటాల్‌కు రూ.800 వరకు పడిపోయింది.ఇది పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తోంది. భారత్ నుంచి ఎగుమతయ్యే మొత్తం బాస్మతీలో 70-75 శాతం సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ వంటి దేశాలకే వెళ్తుంది.ఈ అనిశ్చితి ఇలాగే కొనసాగితే, భారత మార్కెట్‌ను పాకిస్థాన్ వంటి పోటీ దేశాలు కైవసం చేసుకునే ప్రమాదం ఉందని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆప్టిమమ్ హెల్త్‌కేర్‌పై ఇన్ఫోసిస్ ఫోకస్

ముంబయి, మార్చి 26: హెల్త్‌కేర్ ఐటి, డిజిటల్ వ్యవస్థల్లో కీలకంగా ఉన్న ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటి సంస్థను కొనుగోలుకు ఇన్ఫోసిస్ ఒపనపందం చేసుకుంది. మొత్తం 465 మిలియన్ డాలర్లుగా ఈ కొనుగోలు విలువ ఉంది.అంటే భారత కరెన్సీలో రూ.4376కోట్లకు ఈకంపెనీని ఇన్ఫోసిస్ కొనుగోలుచేయనున్నది.వచ్చే సంవత్సరం తొలిత్రైమాసికంలోనే ఈ డీల్‌ను ముగించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వపరంగా అనుమతులకోసం దరఖాస్తులుచేసింది. ఆసుపత్రులు, హెల్త్‌కేర్ వ్యవస్థల్లో ఐటి డిజిటల్‌విభాగాలపై ఇన్ఫోసిస్ ఫోకస్ పెంచిందనడానికి ఈ డీల్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటి ప్రత్యేకించి ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, సలహాలు,అమలు విభాగాల్లో కీలకంగా టెక్నాలజీని వినియోగిస్తుంది. ఇన్ఫోసిస్‌పరంగాప్రస్తుతం క్లౌడ్, ఎఐ, మౌలికవనరుల సాయంతో క్షేత్రస్థాయిలో హెల్త్‌కేర్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని చూస్తోంది. ఇందుకోసం ఇపుడు ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటిని తమ పరంచేసుకుంటే ఆసుపత్రులు, హెల్త్‌కేర్ ఐటి వ్యవస్థల్లో మరింతగా పటిష్టం కావచ్చని ఇన్ఫోసిస్ అంచనా. ప్రత్యేకించి అమెరికా వంటి గ్లోబల్ మార్కెట్లపై ఫోకస్ పెంచే వీలుంటుంది. ఐటి సేవలరంగాల్లో ఇపుడు హేల్త్‌కేర్ విభాగానికి అత్యధిక ప్రాధాన్యత లభిస్తోంది. వృద్ధజనాభా పెరుగుతుండటం, ప్రభుత్వపరంగా వస్తున్న మార్పులతో డిజిటల్ హెల్త్‌రికార్డుల సృష్టివైపు కార్పొరేట్ ఆసుపత్రుల విభాగాలు దృష్టిసారించాయి.

భారత్ ఆర్థికవృద్ధి 7.6%

ఒఇసిడి అంచనా

ముంబయి, మార్చి 26: ఆర్థికసహకారం అభివృద్ధిసంస్థ (ఒఇసిడి) భారత్ జిడిపి వృద్ధిరేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.6శాతంగా అంచనా వేసింది. 2026-27 సంవత్సరంలో 6.1శాతంగా ఉంటుందని తెలిపింది. సంస్థ తన తాత్కాలిక ఆర్థిక ముఖచిత్ర నివేదికలో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, మానవాళి, ఆర్థిక వ్యయాలు ఈ దేశాలపై విపరీతభారం చూపించాయని అంచనావేసింది. అంతే కాకుండా ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులను కూడా మార్చివేసిందన్నారు. హార్ముజ్ జలసంధి నిలిపివేయడంతో షిప్‌మెంట్స్ అన్నీ ఆగిపోవడంతో చమురు ఆర్థికవ్యవస్థ దెబ్బతిన్నది.

చమురుధరలు చుక్కలనంటే విధంగా పెరిగిపోయాయి. దీనివల్ల ఇంధనం, ఇతర కీలక ఉత్పత్తులు వస్తువులు అంటే ఎరువులు, రసాయనాలపై భారీ విఘాతం కలిగింది. ఇక అమెరికా సుంకాలు తగ్గింపుతో భారత్ వృద్ధికి కొంత మద్దతు లభించింది. అయితే గ్యాస్ క్రమబద్దీకరణ లేక తకక్కువ సరఫరా కారణంగా కొంత ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతిని ఆర్థిక మద్దతు కొంత మందగించిందని ఒఇసిడి అంచనా వేసింది. 2025-26లో 7.6శాతంనుంచి 2026-27లో 6.1శాతం, 2027-28లో 6.4శాతంగా ఉంటుందని అంచనావేసింది. ఆహార, ఇంధన ధరల వల్లనే కొన్ని షాకులు వచ్చాయని అంచనావేసిన ఒయిసిడి అంతర్జాతీయ ముడిచమురు ధరలు కీలక ప్రభావం చూపించాయని వెల్లడించింది. దీనితో ద్రవ్యోల్బణం రెండుశాతం పెరిగి 5.1శాతం, 2026-27లో 4.1శాతం, 2027-28లో కూడా 4.1శాతంగా ఉంటుందని ఒఇసిడి అంచనావేసింది. ద్రవ్యోల్బణ నియంత్రణకు సెంట్రల్ బ్యాంకు ఎంపిసి విధాన సమీక్ష మార్పులుంటాయని వెల్లడించింది. ఇక ప్రపంచ జిడిపి వృద్ధి 2.9శాతంగా ఉంటుందని 2027 నాటికి 3శాతానికి చేరుకోవచ్చని అంచనావేసింది.

బ్యాంకులకు వరుస సెలవులు

ముంబయి, మార్చి 26: భారత్‌లో అనేక నగరాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలకు రానున్న కొన్నిరోజుల్లో విఘాతం కలుగుతుంది. రిజర్వుబ్యాంకు విడుదలచేసిన శెలవుల జాబితానుచూస్తే బ్యాంకులు ఈనెల 26,28,29,31 తేదీల్లో శెలవుల్లో ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో ఈనెల 27వ తేదీ కూడా సెలవులో ఉంటాయి. చైత్రనవరాత్రి తొమ్మిదోరోజు ప్రజలు శ్రీరాముడి జయంతిని జరుపుకుంటారు. ఈ రోజుల్లోనే ప్రజలు ర్యాలీలు తీసి దేవాలయాలు దర్శిస్తారు. ఉత్తర భారతంలో ఈరోజు అనేక సంస్థలకు సెలవుగా ప్రకటిస్తారు. ఇక ద్రిక్ పంచాంగం ప్రకారం రామనమిని 26వ తేదీన 27వ తేదీ రెండురోజుల్లోను జరుపుకుంటున్నారు. నవమి తిథి గురువారం 11.48కి ప్రారంభం అయి శుక్రవారం 10.06 గంటలకు ముగుస్తుంది. కొన్నిప్రాంతాల్లో 26వ తేదీ మరికొన్ని ప్రాంతాల్లో 27వ తేదీ జరుపుకుంటున్నారు. వివరాలకు కస్టమర్లు ఆయా బ్యాంకుశాఖలను సంప్రదించాలని చెపుతున్నారు. గుజరాత్, కర్ణాటక, చండీఘర్, రాజస్థాన్, యుపి, బెంగాల్, మహారాష్ట్రజార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో రామనవమి సెలవు 26వ తేదీనే ఉంది. మధ్యప్రదేశ్, ఒడిశా, సిక్కిమ్, తెలంగాణబీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో 27వ తేదీ సెలవుగా ఉంది.ఇక బ్యాంకులకు నాలుగో శనివారం,ఆదివారాలు అంటే 28,29 తేదీల్లో యధావిధిగా సెలవులు వస్తాయి. ఈనెల 31వ తేదీ మంగళ వారం మహావీర్‌జయంతికి సెలవు ఉన్నాయి. మహావీర్‌జయంతికి 12 రాష్ట్రాల్లో బ్యాంకులు సెలవులు ప్రకటించాయి.

మెటాలో 700 మందికి ఉద్వాసన

న్యూఢిల్లీ, మార్చి 26: కార్పొరేట్ రంగంలోనికి కృత్రిమ మేధ రావడంతో టెక్ రంగంలోని ఉద్యోగులకు లేఆఫ్‌లు వివరీతం గా పెరిగాయి. ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా కూడా 700 మందిని ఉద్యోగాలనుంచి తొలగించింది. ఈ లేఆఫ్‌లకు కొన్ని గంటలముందే టాప్ ఉన్నతాధికారులకు కంపెనీ కొత్త స్టాక్ ఆప్షన్లుప్రకటించింది. రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాలనుంచి 700 మందికిపైగా ఉద్యోగులకు మెటా ఉద్వాసన చెప్పింది. రియాల్టీ ల్యాబ్స్ డివిజన్‌లోకంపెనీ లేఆఫ్‌లు ఈఏడాదిలో రెండోసారి. ఈ ఏడాదిజనవరిలోకూడా ఈ విభాగంనుంచి 1000 మందికి మెటా లేఆఫ్ ప్రకటించింది. పెట్టుబడులు ఓవైపు పెంచుకుంటూనే ఎఐ కారణంగా ఉద్యోగుల ఒఖ్యలోకోతపెడుతోంది.

సుమారుగా 16 వేలమందికి ఈ ఏడాది లే ఆఫ్‌లు ఇవ్వాలని నిర్ణయించింది. లేఆఫ్‌లు ఎదుర్కొన్నవారిలో కొందరికి కంపెనీలోనే ఇతర విభాగాల్లో ఆఫర్‌చేసింది. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కొత్తప్రోత్సాహకాలు కల్పించింది. లేఆఫ్‌లప్రకటనకు ఒకరోజు ముందే తమ కీలక ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త స్టాక్ ఆప్షన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. సీనియర్ ఉద్యోగులకు వచ్చే ఐదేళ్లలో వేతన పరిహారం సుమారు 921 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.8600 కోట్లు వరకూ పెరుగుతుందని అంచనా. ఎఐ యుగంలో నైపుణ్యాలుకలిగిన ఉద్యోగులు సంస్థను వీడకుండా ఉండేందుకు ఈప్రోత్సాహకాలుప్రకటించింది.

నీరవ్‌మోడీకి లండన్ హైకోర్టు షాక్

లండన్, మార్చి 26: పంజాబ్‌నేషనల్‌బ్యాంకును రూ.14 వేలకోట్ల మేర మోసగించారన్న అభియోగాలపై ప్రస్తుతం లండన్‌కోర్టులో విచారణ ఎదుర్కొంటున్న ఆభరణాల వ్యాపారి నీరవ్‌మోడీకి కోర్టు షాక్ ఇచ్చింది. తనను భారత్‌కు అప్పగించాలన్న పిటిషన్ను, కోర్టు నిర్ణయాలను పునర్విచారణచేయాలని ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను యుకె హైకోర్టు తిరస్కరించింది. వెస్ట్‌మినిస్టర్ కోర్టులో ఆయన దాఖలుచేసిన ఈ పిటిషన్ వాస్తవానికి వచ్చేనెలలో బెంచ్‌మీదికి రావాలి. జస్టిస్ కింగ్స్ బెంచ్ డివిజన్ ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ న్యాయవాది ఈ పిటిషన్‌పై పటిష్టమైన వాదనలు వినిపించారు. అంతేకాకుండా భారత్‌నుంచి వెళ్లిన సిబిఐ టీమ్ కూడా ఆయనకు సహకరించింది.భండారి తీర్పును అనుసరించి తనపై వచ్చిన నేరస్తుల అప్పగింత భారత్‌కు అప్పగింత ఉత్తర్వులపై పునర్విచారణచేయాలని నిందితుడి తరపు న్యాయవాది డిమాండ్‌చేసారు. పిటిషన్‌ను పునఃవిచారణ చేసేందుకు అందుకు తగిన పరిస్థితులు లేవని జడ్జి అభిప్రాయపడ్డారు. పిఎన్బీ కుంభకోణంనుంచి కూడా సిబిఐ 2018 నుంచి నీరవ్‌మోడీని భారత్‌కు రప్పించి విచారించాలని చూస్తోంది. ఇందుకు సంబంధించి 2019లోనే నీరవ్‌ను యుకెలో అరెస్టుచేసారు. అంతకుముందే కోర్టులు ఆయన్ను భారత్‌కు అప్పగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేవని భారత్‌నుంచి వచ్చిన హామీలకు అనుగుణంగా నీరవ్‌ను భారత్‌కు అప్పగించవచ్చని తేల్చి చెప్పింది.

విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ బైబాక్!



ముంబయి, మార్చి 26: కంపెనీలు అనుసరించే బైబాక్ విధానంలో పన్నుల వ్యవస్థ కూడా వచ్చేనెల ఒకటవ తేదీనుంచి మారుతోంది. వాటాదారులకు చేసే చెల్లింపుల్లో ఇకపై పన్నుల్లోకూడా మార్పులున్నాయి. ప్రస్తుతం విప్రో బైబాక్‌కు వస్తోంది. ఇప్పటివరకూ వాటాల బైబాక్‌లలో ఇన్వెస్టర్ల చేతుల్లో డివిడెండ్ ఆదాయంగా పరిగణించేవారు. 35శాతం వరకూ పన్నులు ఉండేవి. అత్యధిక పన్ను శ్లాబ్‌లో ఉండేవారు. ఇపుడు సవరించిన వ్యవస్థల్లో బైబాక్‌లు మూలధన లబ్ది పన్ను వ్యవస్థలోకి వస్తోంది.

దీనివల్ల 12.5శాతం పన్నురేటుతోపాటు 12శాతం సర్‌ఛార్జి పడుతుంది. బైబాక్ కార్యకలాపాల్లో మందగమనం నెలకొనడంతోనే కేంద్రం ఈ పన్నుల వ్యవస్థ మార్పును తెచినచంది. 2025లో షేర్‌బైబాక్‌లు 79శాతం క్షీణించాయి. అంతకుముందు 2024లో కేవలం 47 మాత్రమే జరిగాయి. వాస్తవానికి ఐటి మేజర్ కంపెనీల్లో ఎలాంటి బైబాక్ కార్యకలాపాలు లేవు. పన్నుల వ్యవస్థలో తెస్తున్న మార్పుల వల్ల కార్పొరేట్ చెల్లింపుల వ్యూహంలో కొంతమేర కీలక మార్పులు తెస్తున్నాయి. భారీ క్యాప్ ఐటి కంపెనీల్లో ఈ షేర్‌బైబాక్ వ్యవస్థ మూలధన కేటాయింపునకు కీలక వనరుగా ఉంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రోలు బైబాక్‌లకు వెళ్లాలని భావించాయి.

ఈ మూడు కంపెనీలు సమిష్టిగా వేలాది కోట్లు వాటాదారులకు గడచిన దశాబ్దకాలంలో చెల్లింపులుచేసాయి. ప్రైమ్‌డేటా గణాంకాల ప్రకారం టిసిఎస్ ఐదు బైబ్యాక్‌లలో రూ.83 వేల కోట్లు, ఇన్ఫోసిస్ ఐదు బైబాక్‌లలో 57,760 కోట్లు, విప్రో ఐదు బైబాక్‌లలో రూ. 45,500 కోట్లు, టెక్ మహీంద్ర రూ.1956 కోట్లు షేర్‌బైబాక్‌కింద చెల్లింపులు చేసాయి. ఇపుడు ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్‌కూడా ఇదే దారిలో వెళుతున్నాయి. విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ బైబాక్ యోచనలో ఉన్నఆయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం శుక్రవారం 27 మార్చి 2026 I



ప్రజావ్యతిరేక పాలనపై అంబటి ఫైర్...

కాకినాడ రూరల్, మార్చి 26 (ప్రభాత వార్త): రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం పై మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. గురువారం రమణయ్యపేట వైద్యనగర్ మాజీ మంత్రి కన్నబాబు కార్యాలయం లో కన్నబాబు ను అంబటి రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ తను సెంట్రల్ జైల్లో ఉన్నప్పుడు సంఘీభావం తెలిపిన ప్రతి నాయకుడి దగ్గర కు తాను స్వయంగా వెళ్లి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రాష్ట్రంలో 40 శాతం ఓటు బ్యాంకు కలిగిన వైసీపీ పార్టీ 2029 లో అధికారం చేపట్టడం ఖాయమని ,వచ్చేది జగన్ ప్రభుత్వం అని కార్యకర్తల్లో జోష్ నింపారు. రెడ్ బుక్ రాజ్యాంగానికి కనీసం నా కుక్క కూడా భయపడదు అన్నందుకే నా ఇంటి పై సుమారు 7 గంటల సేపు పెట్రోలు బాంబులు,మారణాయుధాలతో దాడి చేసి ఫర్నిచర్ అంతా ధ్వంసం చేశారని, నా ఇంటి పై దాడి చేసి నన్ను భౌతికంగా చంపలేరు కానీ నైతికంగా చంపేశారని ఆవేదన చెందారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆవేదన చెందారు. తాను ఏం తప్పు చేయకుండా నాపై 36 కేసులు పెట్టి చిత్ర హింసలకు గురి చేశారని అన్నారు .లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి కనీసం నా కుక్క కూడా భయపడదు అన్నందుకే నా మీద కేసులు పెట్టారా అని ప్రశ్నించారు కార్యక్రమం లో మాజీ ఎంపి వంగా గీతావిశ్వనాధ్, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ ,వైసిపి మహిళా విభాగం కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి,కడియాల చిన్న, వర్ధినిడి సుజాత పాల్గొన్నారు.

కిట్స్ క్యాంపస్ ఇంటర్వ్యూ లో 102 మంది ఎంపిక

పెద్దాపురం, మార్చి 26(ప్రభాత వార్త) మండలం లోని దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లో 102 మంది విద్యార్థులు ప్లేస్మెంట్ సాధించినట్లు కళాశాల ఛైర్మన్ జేటిఎస్ శ్రీనివాసరావు, డైరెక్టర్ బి సుజన్ తెలిపారు. కళాశాల లో డిప్లమా బిటెక్ విద్యార్థులకు ఫోక్సాన్,టాటా ఎలక్ట్రానిక్, డక్సన్ కెమికల్స్, అపోలో టైర్స్, సుజు మోటార్స్ తదితర 9 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు నిర్వహించారు 102 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులను అభినందించి, రాబోయే రోజుల్లో వచ్చు ప్రవేశాలకు మిగిలిన విద్యార్థులు సిద్ధం గా ఉండాలని సూచించారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సర్వామహేశ్వరుడు, ఈఓ బెన్నిబాబు,ప్లేస్మెంట్ అధికారి, హెచ్ ఓ డి లు పాల్గొన్నారు.

లోవ తలుపులమ్మను దర్శించిన కలెక్టర్ షణ్మోహన్

తుని, మార్చి 26,(ప్రభాతవార్త) కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తుని మండలం లోవలో వేంచేసియున్న శ్రీ తలుపులమ్మ అమ్మవారిని గురువారం దర్శించారు. దేవస్థానానికి వచ్చిన కలెక్టర్ షణ్మోహన్ కు దేవస్థాన కార్య నిర్వాహణాధికారి పెనుమత్స విశ్వనాథ రాజు, ఆలయ వేదపండితులు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ కు వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రం, అమ్మవారి చిత్రపటాన్ని అందించారు.అమ్మవారి దర్శనానంతరం కలెక్టర్ దేవస్థాన అభివృద్ధిపై సమీక్షించారు. దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మహా మండపం,రాజగోపురం, రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన నివేదికను కార్యనిర్వహణాధికారి విశ్వనాథరాజు కలెక్టర్ కు సమర్పించారు. దేవస్థాన అభివృద్ధి పనులు తీరును కలెక్టర్ పరిశీలించారు. దేవస్థానంలో కరూర్ వైశ్య బ్యాంక్ ఏర్పాటుచేసిన కుయాస్క్ మిషన్లను కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జి. సత్య ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి జి. మరిడయ్య,లోవ దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి క్షేత్ర దినోత్సవం

దేవరపల్లి, మార్చి 26 (ప్రభాత వార్త): మండలంలోని యర్నగూడెంలో పొలంబడి కార్యక్రమం 14 వారాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా గురువారం క్షేత్ర దినోత్సవం స్థానిక మండల వ్యవసాయ అధికారి కరుటూరి కమలరాజ్ ఆధ్వర్యంలో, కొవ్వూరు ఏడీఏ చింతల శ్రీనివాస్ సమక్షంలో అభ్యుదయ రైతు బొల్లిన విజయ భాస్కర్ పొలంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వరి రకం ఎంటీయూ-1426 పై శాస్త్ర దినోత్సవం కూడా ఘనంగా నిర్వహించారు. మార్టేరు వరి పరిశోధన కేంద్రం అభివృద్ధి చేసిన ఈ నూతన వరి రకాన్ని దాళ్వా సీజన్లో ప్రయోగాత్మకంగా రైతులకు పంపిణీ చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ఎంటీయూ-1426 120 నుంచి 125 రోజుల్లో పక్వానికి చేరుకోవడంతో పాటు, హెక్టరుకు 6.5 నుంచి 7 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. అగ్గి తెగులు, ఎండాకు తెగులు, దోమపోటు, ఉల్లికోడు వంటి వ్యాధులను తట్టుకునే సామర్థ్యం ఈ రకానికి ఉందన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత రబీ సీజన్లో సాగు చేసిన ఇతర రకాలతో పోల్చితే ఈ రకం 8-10 శాతం అధిక దిగుబడిని అందించిందని తెలిపారు. తినడానికి కూడా మంచి నాణ్యత కలిగి ఉంటుందని తెలిపారు . రైతు బొల్లిన విజయ భాస్కర్ మాట్లాడుతూ, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటను సాగు చేసి మంచి ఫలితాలు పొందుతున్నానని తెలిపారు. ఈ విత్తనాలను ఇతర రైతులకు కూడా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. డా. మానుకొండ శ్రీనివాస్ నూతన వరి మినీకిట్ల గుణగణాలను వివరించారు. జిల్లా వనరుల కేంద్రం జయరామ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి కె. కమలరాజ్ రైతులకు పీఎండీఎస్ విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గద్దె శ్రీనివాస్, మండ సుబ్బారావు, పుట్ట హరిప్రసాద్, నూకల కరుణాకర్, బొంత చినబాబు తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

శంఖవరం మార్చి 26 ప్రభాతవార్త గ్రామీణ వాతావరణాన్ని, గ్రామీణుల జీవన శైలిని అస్తవ్యస్తం చేస్తున్న భారీ టిప్పర్లను నెల్లిపూడి గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు. శంఖవరం మండలంలోని నెల్లిపూడి గ్రామంలో టిడిపి అధికార ప్రతినిధి బద్ది వెంకటరమణ, టిడిపి మండల పూర్వ అధ్యక్షుడు బద్ది రామారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బద్ది వెంకటరమణ మాట్లాడుతూ గ్రామం మీదుగా వెళుతున్న టిప్పర్ల వల్ల చెలరేగే దుమ్ము, దూళితో తరచూ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, రహదారి వెంబడి ఉన్న గృహాలన్నీ దూళితో నిండిపోవుచున్నాయన్నారు. ఈ రహదారిపై రేయింబవళ్ళు తిరుగుచున్న టిప్పర్లు కనీస రహదారి భద్రత నియమాలు కూడా పాటించడం లేదని, గృహ సముదాయాలు, పాఠశాలల వద్ద వేగం తగ్గడం లేదు సరికదా.. గ్యాస్ హారన్ లను మోగిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దుమ్ము, దూళి నుండి విముక్తికై కనీసం రహదారిని తడపడం లేదన్నారు. ఈ సమయంలో కేవలం టిప్పర్లను మాత్రమే అడ్డుకోగా, అన్నవరం అడిషనల్ ఎస్సై లాలం ప్రసాద్ తన సిబ్బందితో ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ బస్సులను, ఆటోలను ఎప్పటికప్పుడు పంపించివేశారు. టిప్పర్ల రాకపోకలు నిలిచి పోవడంతో వచ్చిన ఎస్సై శ్రీహరిబాబు నిరసనకారులతోనూ, మొబైల్ ఫోన్లో టిప్పర్ల కాంట్రాక్టర్లతోనూ చర్చలు జరిపారు. దీనితో దిగివచ్చిన కాంట్రాక్టర్లు ఉదయం, సాయంత్రం రహదారిని తడిపేందుకు అంగీకరించడంతో నెల్లిపూడి గ్రామస్థులు శాంతించి, నిరసన విరమించారు. ఈ నిరసనలో బద్ది బ్రదర్స్ తోపాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త.

చింతూరు మార్చి 26 ప్రభాత వార్త. జిల్లా హాస్పిటల్ సేవల సమన్వయకర్త (డీసీ హెచ్ ఎస్)నీలవేణి గురువారం చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి)ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆమె అన్ని వార్డులను సందర్శించి, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలు మరియు నిర్వహణ పరిస్థితులను సమీక్షించారు. స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ (ఎస్ ఎన్ సి యు) ను పరిశీలించి, అక్కడ నిర్వహణ బాగా ఉన్నందుకు సిబ్బందిని అభినందించారు. డయాలిసిస్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేయటంతో ఆ మే హర్షం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా అన్ని వైద్య పరికరాలను తనిఖీ చేయగా, అవి సక్రమంగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఆసుపత్రి మొత్తం పనితీరుపై డి సి హెచ్ ఎస్ సంతృప్తి వ్యక్తం చేసి, వైద్య సిబ్బంది మరియు సహాయక సిబ్బంది కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి సేవలను కొనసాగిస్తూ, రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా ఎం వి కోటిరెడ్డి సూపరింటెండెంట్, డా రమణరావు గైనిక్, డా భరద్వాజ్, డా స్పందన, డా రామలక్ష్మీనారాయణ - ఎస్ ఎన్ సి యు మెడికల్ ఆఫీసర్, హెడ్ నర్స్ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిడ్డి..

అంబాజీపేట,మార్చి 26, (ప్రభాతవార్త): పాడి రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, దానిలో భాగంగా పశువుల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ,పశుసంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ముక్కామల పశువుల వైద్యశాల వద్ద ఉచిత పశు వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా గోమాతకు పూజ చేసి వైద్య శిబిరంను ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రారంభించారు. పశువులకు అవసరమయ్యే మందులను, పశువుల దాణా పాడి రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఏఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విస్మరించిన కొన్ని రంగాల పునరుద్ధరణలో భాగంగా పాడిరంగం అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. వ్యవసాయ రంగంలో ముఖ్యంగా పాడి పరిశ్రమ ముఖ్యమైనదని, పశువులు ఆరోగ్యంగా ఉంటేనే స్వచ్ఛమైన పాలు,పాలు పదార్థాలు లభ్యమవుతాయన్నారు. పశువుల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు, బలంగా ఉండేందుకు పౌష్టికాహార దాణాలను ఉచితంగా అందిస్తుంద న్నారు. అలాగే పశువుల సౌకర్యం కోసం షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని పాడి రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఏఎంసీ పరిధిలో మొదటి విడతలో అయినవిల్లి మండలంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించామని,రెండవ విడతలో అంబాజీపేట మండలంలో నిర్వహిస్తున్నామన్నారు.ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించాలని పలు గ్రామాల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సహకారంతో పాడి రైతుల అభ్యర్థనలను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిహెచ్ డాక్టర్ యోగానంద్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఐ.రమేష్, పశు వైద్యులు శ్రీనివాస్, దీపిక, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు, నియోజకవర్గ టిడిపి కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ,సొసైటీ ఛైర్మన్ కుడుపూడి రాంబాబు,ఎఎంసి వైస్ ఛైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ పత్తి దత్తుడు, నాయకులు బండారు మల్లిబాబు, గూడాల ఫణి, రవణం రాము, దొమ్మేటి సాయికృష్ణ, మైపాల తాతాజీ, వక్కపట్ల సుబ్రమణ్యం, గంధం వెంకటేశ్వరరావు,వక్కపట్ల ఆదిత్య, అడబాల సుబ్బరాజు, మానేపల్లి శ్రీను,పాడి రైతులు ఉన్నారు.

జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు - డీఎస్ఓ ఉదయ్ భాస్కర్

అమలాపురం కలెక్టరేట్, మార్చి 26 (ప్రభాతవార్త) గ్యాస్ కొరత నేపథ్యంలో గృహ గ్యాస్ వినియోగానికి సంబంధించి జిల్లాలో ఎలాంటి కొరత లేదన్నారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా పై సోషల్ మీడియాలో అపోహలు సృష్టిస్తే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులకు హెచ్చరించారు. గృహ సిలిండర్లులను వాణిజ్య అవసరాలకు ఉపయోగించవద్దన్నారు. ఎవరైన వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని, ఆయా ఏజెన్సీలపైన మరియు గృహ సిలిండర్లులను వాడుతున్న వాణిజ్య వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అయితే గ్యాస్ కొరత ఏర్పడుతున్న ఉద్దేశంతో కొంతమంది అధిక బుకింగ్ చేసుకోవడం వల్ల సాంకేతిక సమస్య ఏర్పడుతోందని, గ్యాస్ సరఫరాలో ఎలాంటి లోపాలు లేవన్నారు. గ్యాస్ బుకింగ్, సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే కమాండ్ కంట్రోల్ నెంబర్. 94416 92275 లో ఫిర్యాదు చేయాలన్నారు. మండలాల్లోని తహసిల్దార్లు, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లు ప్రతిరోజు గ్యాస్ ఏజెన్సీలో నిలువలను పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలను పంపాలన్నారు. ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు సమాచారం వస్తే కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సిసిపిఏ) చర్యలు తీసుకుంతుందని డీఎస్ఓ ఉదయ్ భాస్కర్ హెచ్చరించారు.

మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన
233 మంది జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు..

రాజమహేంద్రవరం,మార్చి26, ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి. జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించిందనీ, మొత్తం 233 మంది పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ఈ వైద్య శిబిరం రాజమహేంద్రవరం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, ఐఎంఏతో పాటు పలు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య నిపుణులు పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సమాజానికి సమాచారాన్ని అందించే పాత్రికేయులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిందన్నారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ వంటి సాధారణ పరీక్షలతో పాటు కార్డియాలజీ, గైనకాలజీ, ఈఎన్టీ, ఆర్థోపెడిక్, కంటి, దంత వైద్య సేవలు అందించబడినట్లు తెలిపారు. అలాగే మమోగ్రఫీ,డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ, అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. వైద్య సిబ్బంది అందించిన సేవలను కలెక్టర్ అభినందించారు.ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలకు సమాచారాన్ని అందించే పాత్రికేయులకు ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. తాను శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు.రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిబిరంలో పాత్రికేయులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య సేవలు అందించడం మంచి పరిణామమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయుల ఆరోగ్యం పట్ల నిబద్ధత కలిగి ఉందనీ స్పష్టం చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించిన అధికారులను, వైద్య బృందాలను, జిల్లా కలెక్టర్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే. వెంకటేశ్వర రావు, జిల్లా ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య సేవా సమన్వయకర్త పి. ప్రియాంక, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీనారాయణ, 50 మంది వివిధ ఆసుపత్రుల వైద్యులు, 150 మంది వైద్య, ఆశా, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కడియం నర్సరీలకు అంతర్జాతీయ మార్కెట్లలో
విస్తరణ అవసరం : కలెక్టర్ కీర్తి చేకూరి

కడియం, మార్చి 26 (ప్రభాతవార్త) అందమైన పూలు, అలంకరణ మొక్కలకు ప్రఖ్యాతి గడించిన కడియం నర్సరీ రైతులు అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. కడియం మండలం, కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ మెన్ అసోసియేషన్ ఫార్మర్స్ భవనంలో నర్సరీ అసోసియేషన్, ఉద్యాన శాఖ సంయుక్తంగా నిర్వహించిన కడియం నర్సరీ నుండి ఎగుమతికి గల అవకాశాలు, వ్యూహాలపై వర్క్‌షాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కడియం నర్సరీ రంగ రైతులు ఎన్నో వైవిధ్యమైన,నాణ్యమైన మొక్కలను తయారు చేస్తున్నారని, అందువల్ల జాతీయ స్థాయిలో మంచి గుర్తింపుతో పాటు ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో వెనుకబడి ఉన్నారన్నారు. ఈ ప్రాంత నర్సరీ రంగం విస్తరణకు ఇంకా అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మొక్కలపై 70 వేల కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుందన్నారు. కానీ మన దేశం నుండి 250 కోట్ల రూపాయలు మాత్రమే ఏగుమతులు జరుగుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఎగుమతులు పెరిగే దిశగా మరింత చొరవ చూపాలని రైతులకు సూచించారు. దేశవ్యాప్తంగా నర్సరీల నుంచి కోట్ల రూపాయల విలువైన మొక్కలు విదేశాలకు ఎగుమతి అవుతున్నప్పటికీ, ఎంతో పేరుపొందిన కడియం నుంచి తక్కువ స్థాయిలో ఎగుమతులు జరుగుతున్నాయని, పేర్కొన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్లనే రైతులు అంతర్జాతీయ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం సుమారు 10 నర్సరీ సంస్థలు మాత్రమే ఎగుమతి లైసెన్సులు కలిగి ఉన్నాయని, కానీ వీరిలో మూడు నర్సరీ సంస్థలు మాత్రమే ఎగుమతుల్లో పాల్గొంటున్నారన్నారు. అందువల్ల ఈ సంఖ్యను గణనీయంగా పెంచడానికి రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇతర దేశాల మార్కెటింగ్ విధానాలు, ఎగుమతి అవకాశాలపై అవగాహన పెంపొందించుకుంటే రైతుల ఆదాయం మరింతగా పెరగటంతో పాటు, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కూడా మరింత పెరుగుతాయన్నారు. నర్సరీ రైతులు గ్లోబల్ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, ఈ దిశగా ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, ఉపాధ్యక్షుడు బోడపాటి గోపి, ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, గట్టి సుబ్బారావు, అన్నందేవుల చంటి, మార్గాన్ని ఏడుకొండలు, సురపురెడ్డి బాబి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు, ఎపెడా ప్రతినిధి సుఖేష్, ప్రాంతీయ పూల పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎస్ రాజు, సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె కమలాకర్ బాబు, కడియం హార్టికల్చర్ హెచ్ఓ సుధీర్ కుమార్, గాదా నాగేశ్వరరావు, కుప్పాల దుర్గారావు, పుల్లా రామారావు,తాసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో రమేష్, పలువురు నర్సరీ అసోసియేషన్ సభ్యులు, హార్టికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ బోర్డు సమావేశంలో 15 కీలక తీర్మానాలు
పూలే జయంతికి అధికారిక సెలవు ప్రతిపాదనలు

కొత్తపేట, మార్చి26,(ప్రభాతవార్త) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 139వ బోర్డు సమావేశం విజయవాడలోని తాడిగడపలో నిర్వహించారు కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంత కుమారి అధ్యక్షతన గురువారం జరిగిన ఈ సమావేశంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి సంబంధించిన మొత్తం 15 ముఖ్యమైన తీర్మానాలను బోర్డు ఏకగ్రీవంగా ఆమోదించింది సమావేశంలో భాగంగా అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మారక సంస్థ సమావేశంలో నిర్మాణానికి 10 ఎకరాల భూమిని కేటాయించాలని తీర్మానం చేశారు అలాగే పూలే 200వ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11ను అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు వృత్తిదారులను ప్రోత్సహించేందుకు 2026--27 ఆర్థిక సంవత్సరానికి 'ఆదరణ-3' పథకాన్ని అమలు చేయాలని బోర్డు తీర్మానం చేసింది ఇదే సమయంలో ఏం జె పి గురుకుల పాఠశాలలు బీసీ హాస్టళ్లలో అత్యవసర మరమ్మతులు నిర్వహణ పనుల కోసం కార్పొరేషన్ నిధుల నుంచి రూ2 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ బి టి టి పి కింద శిక్షణ పొందుతున్న మహిళలకు థర్డ్ పార్టీ ద్వారా నైపుణ్య పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయాలని తీర్మానం చేశారు అలాగే 75 శాతం కంటే ఎక్కువ హాజరుతో కుట్టుపని శిక్షణ పూర్తి చేసిన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కోసం బడ్జెట్ విడుదల చేయాలని నిర్ణయించారు ఇక బీసీ లబ్ధిదారులకు మరింతగా రుణాల అందుబాటు కల్పించేందుకు ఎన్ బి సి ఎఫ్ డి సి నుంచి కొత్త రుణాలు పొందే దిశగా పాత బకాయి రూ 12.79 కోట్లను చెల్లించాలని తీర్మానం చేశారు దీనితో పాటు బ్యాంకుల అనుసంధానంతో రాయితీ రుణాలను మంజూరు చేయాలని బోర్డు నిర్ణయించింది ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ ఐఎఎస్ బీసీ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా మల్లిఖార్జున ఐఎఎస్ జనరల్ మేనేజర్ జి భీమ శంకరరావు కార్పొరేషన్ డైరెక్టర్స్ గుబ్బల ఫణి కుమార్ జి అమర్నాథ్ దాసరి తాతారావు అంగర రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు

పెట్రోల్ బంకుల మూత

అయినవిల్లి మార్చి 26 ప్రభాతవార్త అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలో రెండు పెట్రోల్ బంకులు మూసేశారు దీంతోపెట్రోల్ వినియోగదారుల్లో ఆందోళనలు మొదలయ్యాయి గల్ఫ్ యుద్ధం కారణంగా పెట్రోల్ కొరత ఏర్పడుతుందని ఆరోపణలతో ప్రతి ఒక్కరు పెట్రోల్ అధికంగా కొట్టించుకోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోవట్లేదు అని ప్రజల ఆరోపిస్తున్నారు గత నాలుగు రోజుల నుండి పెట్రోల్ బంకుల్లో రేషన్ విధానం ద్వారా ఒక లీటర్ చొప్పున కొట్టడం జరిగింది బంకుల్లో పెట్రోల్ ను వేరే చోట తరలించి బ్లాక్లో అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి

అల్లిపూడి సచివాలయంలో
కలెక్టర్ షణ్మోహన్ ఆకస్మిక తనిఖీ
విధులు నిర్వహణలో నిర్లక్ష్యంపై సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ

కాకినాడ,మార్చి 26, ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి. కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కోటనందూరు మండలం అల్లిపూడి సచివాలయం -1 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, సచివాలయ ఉద్యోగుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, సచివాలయం పరిసరాలు ఇతర వివరాలను తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించి వివరాలు ఆరా తీశారు. అల్లిపూడి సచివాలయానికి సంబంధించి సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వంగా వ్యవహరించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సంబంధిత సిబ్బందికి వెంటనే షోకస్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు సచివాలయం ద్వారా ఉత్తమ సేవలు అందించా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయడంతో పాటు అవగాహన కల్పించా లన్నారు. సచివాలయం సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

150 ఏళ్ల సాంప్రదాయం .. ఒకే ఊరు.. ఆరు కళ్యాణాలు.. కోట్లలో వ్యయం..

సత్యవాడ లో శ్రీరామనవమి వేడుకలు

కె.గంగవరం, మార్చి 26, (ప్రభాతవార్త): రాష్ట్రంలో శ్రీరామనవమి అంటే గుర్తుకు వచ్చేది భద్రాచలం,అయితే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాత్రం సత్యవాడ అనే గ్రామం గుర్తుకొస్తుంది. ప్రస్తుత బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె గంగవరం మండలం సత్యవాడ గ్రామన్ని సుమారు 150 సం లు తరతరాల సాంప్రదాయాల్లో భాగంగా గ్రామమంతా పచ్చని మామిడి తోరణాలతో చలువ (తాటాకు) పందిర్లతో అలంకరిస్తారు. చెరువు వీధి, పెద్దవీధి, కొత్తపేట వీధి, రామయ్య గారి వీధి ఇలా నాలుగు వీధి కూడాలలో నాలుగు చోట్ల పెద్దపెద్ద పందిర్లలో రకరకాల కాగితపు పువ్వులు చేతులతో తయారుచేసి, రంగురంగుల దండలు,పూలు, పండ్లు, లత ల ఆకారంలో ఒక్కొక్క పందిరికి సుమారు కోటి రూపాయలు చొప్పున గ్రామంలోని ప్రతి ఒక్కరూ చందాలు వేసుకుని, ఇంటికి ఒక్కొక్క మనిషి చొప్పున చిన్న పెద్ద ధనిక పేద కుల మత జాతి తేడా లేకుండా సుమారు నెలల తరబడి తయారు చేస్తారు. ఈ గ్రామంలో ఉన్న పెద్ద వయసు వారు వారి పిల్లలకు, మనువలకు, ముని మనువులకు రకరకాల కాగితపు పూల తయారీ నేర్పిస్తారు. విశేషం ఏమిటంటే ఒక పందిరిలో తయారు చేసినటువంటి పువ్వుల ఆకృతి, మరొక పందిరిలో కనిపించకపోవడం విశేషం. ఊరు మొదలుకొని ఊరి చివరిదాకా రకరకాల విద్యుత్ కాంతులతో, అలంకారాలతో కన్నుల పండుగగా లైటింగ్ వేస్తారు. ఒకే ఊరిలో ఐదు రోజులపాటు,ఆరు చోట్ల జరిగే ఈ కళ్యాణాలను వీక్షించడానికి రాష్ట్రం నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుండి లక్షల్లో ప్రజలు వస్తారు. ఒకే మాట ఒకే సేవ ఒకే నామం ఒకే భావంతో జరుగుతున్న కళ్యాణం అనంతరం శ్రీ సీతారామ పట్టాభి స్వామి వారి అక్షింతలు తీసుకొనడానికి భక్తులు పోటీ పడతారు. 150 సంవత్సరాల సాంప్రదాయం, నెలరోజుల పాటు 9000 మంది గ్రామ ప్రజల చేతి నైపుణ్యం తో జరిగే సత్యవాడ గ్రామ సీతారామ కళ్యాణం సనాతన హిందూ ధర్మానికి సాంప్రదాయానికి ప్రతీక అని ఆ ఊరి గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి అధికారులకు కత్తి మీద స్వాము లాంటిది అని, గ్రామ ప్రజలను వాలంటీర్లుగా ఏర్పడి పోలీసు వారికి, పంచాయతీ వారికి సహాయ సహకారాలు అందిస్తారు. ఏర్పాట్లపై గ్రామ పెద్దలకు కమిటీ వారికి గ్రామస్తులకు సి ఐ ఎం వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఎస్సై జి సోమేంద్ర తగు సూచనలు సలహాలు అందించారు. త్రాగునీరు, విద్యుత్ ,శానిటేషన్, పంచాయతీ, ఆరోగ్య, మొదలైన శాఖల వారు తమ సిబ్బందితో అందుబాటులో ఉన్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఎండిఓ శ్రీనివాస్, ఈ ఓ పి ఆర్ డి భవాని శంకరుడు, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, గ్రామ కార్యదర్శి సూర్య గౌతమి, వీఆర్వో వెంకటేశ్వరరావు, సర్పంచ్ సూర్య కళావతి వెంకన్న, ఎంపీటీసీ ఆదిలక్ష్మి, సచివాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, ఆయా మండపాల కమిటీ వారితో కలిసి సమన్వయ లోపం లేకుండా పనిచేయనున్నారు. చేతితో తయారుచేసిన రకరకాల పూల కుండీలు తీసుకువెళ్లడానికి సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు పోటీ పడడం విశేషం.

అభినందన పత్రం అందజేత....

ఎటపాక: మార్చి 26 (ప్రభాత వార్త): రంపచోడవరం నియోజకవర్గం లో ప్రథమ స్థానం సంపాదించిన బాచినేని శ్రీకాంత్ కు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందన పత్రం టోపీ కొరియర్ ద్వారా పంపించి అభినందనలు తెలియజేశారు అని బాచినేని శ్రీకాంత్ గురువారం పత్రిక ప్రకటన లో తెలిపారు. అలాగే పార్టీ సిద్ధాంతాల పట్ల శ్రీకాంత్ చూపిస్తున్న నిబద్ధత కష్టపడి పనిచేసే తత్వం లోకేష్ కి ఎంతో ఆనందాన్ని కలిగి చేసిందని మై టిడిపి యాత్ర ద్వారా పార్టీ ఇచ్చే ప్రతి ఆదేశాన్ని తూజా తప్పక పాటిస్తూ పార్టీ కార్యక్రమాలను బదిలీలకు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీకాంత్ చూపుతున్న చొరవ కృషి అభినందనీయమని అన్నారు.అలాగే టెక్నాలజీ ఆయుధంగా మార్చుకొని యాప్ లో మీరు సాధిస్తున్న పాయింట్లు అంకితభావం పార్టీ పట్ల మీకున్న ప్రేమ స్పష్టంగా కనిపిస్తుందని మీ కృషి మీరు సాధించిన ఈ బహుమతిని మీకు అందజేసినందుకు లోకేష్ ఎంతో సంతోషించారు ఇది కేవలం ఒక బహుమతి మాత్రమే కాదు మీ కృషికి పార్టీ ఇస్తున్న గౌరవం గుర్తింపు పని లోకేష్ అన్నారు అని తెలిపారు.ఎల్లవేళలా పార్టీకి కార్యకర్త అధినేత అని తెలియజేసినారు. ఈ సందర్భంగా బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ నాకు ఈ బహుమతి లోకేష్ అన్న పంపించిన లేఖ పట్ల ఎంతో సంతోషంగా ఉన్నానని . తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు నియామకం

అడ్డతీగల, మార్చి 26, ప్రభాతవార్త అడ్డతీగల మండల పరిధిలోని అనేక గ్రామ పంచాయతీలకు వేర్వేరు శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరిలో తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఇంజినీర్లు వంటి అధికారులు ఉన్నారు.ఈ నియామకాలు గ్రామ పంచాయతీల సమూహాల వారీగా చేయబడినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డి. భీమవరం, దొరమిడి, సోమన్నపాలెం, అడ్డతీగల , బోడ్లంక, కోనలోవా, రాయపల్లి, తుంగమడుగుల, ధాన్యంపాలెం, గొండోలు, కిమ్మూరు, ఎల్లవరం, డి.రామవరం, దాకోడు, దుచ్చతి , వీరవరం, భీముడుపాకలు, గొంటువానిపాలెం, మట్లపాడు, పులిగోగులపాడు వంటి గ్రామాలకు ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు.ఈ ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ సభ్యులు, సర్పంచ్‌లు ఎన్నికై అధికార బాధ్యతలు స్వీకరించే వరకు పరిపాలనను కొనసాగించాల్సి ఉంటుంది. గ్రామాల్లో అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, పథకాల అమలు, పంచాయతీ ఖజానా వ్యవహారాలు తదితర అంశాలను వీరు పర్యవేక్షించనున్నారు.ఇకపై పంచాయతీ ఖాతాలకు సంబంధించిన చెక్కులను ప్రత్యేక అధికారుల సంతకంతో చెల్లించాల్సిందిగా ఉప ఖజానా అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది. సంబంధిత బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు కూడా ఈ ఉత్తర్వులను అనుసరించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించింది.గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసిన తరువాత చాలా సందర్భాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోవడం, పథకాల అమలులో ఆలస్యం జరగడం వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ పరిస్థితి రాకుండా ముందస్తుగా ప్రత్యేక అధికారులను నియమించడం పరిపాలనా దృష్ట్యా కీలక చర్యగా భావిస్తున్నారు.ప్రత్యేకంగా గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి సేవలు నిరంతరంగా కొనసాగేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడనుంది. గ్రామ ప్రజలకు సేవలు అందించడంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పష్టం చేసింది.

సుపరిపాలన వలననే సమస్యలు పరిష్కారం

కొత్తపేట,మార్చి26,(ప్రభాతవార్త)ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సుపరిపాలన కారణంగా గ్రామాల్లో పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయనీ కొత్తపేట గ్రామ తెలుగుదేశం పార్టీ తీర్మానించింది కొత్తపేటలో అభివృద్ధి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేపడుతున్న చర్యలు ప్రశంసనీయం అని అన్నారు కొత్తపేట గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించారు ఈ సందర్భంగా సమావేశం పలు తీర్మానాలు చేసింది గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్చి 29 పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు సీనియర్ నేతలను సత్కరించుకోవాలని మార్చి 31 వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం సందర్భంగా అధిక సంఖ్యలో జనం రావులపాలెం తరలి వెళ్లాలని సమావేశం తీర్మానించింది కొత్తపేట పంచాయతీ సర్పంచ్ పాలకవర్గం గ్రామంలో చేసిన పాలన అభివృద్ధిని సమావేశం కొనియాడింది సమావేశంలో పార్టీ బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జిలు వివిధ హోదాలో ఉన్న పార్టీ నేతలు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు

పోలవరం జిల్లాలో డ్వాక్రా మహిళలకు రూ. 41 కోట్లు శ్రీనిధి రుణాలు

రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాత వార్త పోలవరం జిల్లాలో 12 మండలాల్లో 1722 స్వయం శక్తి సంఘాల్లో 5,890 సభ్యులకు రూ. 39.45 కోట్లు శ్రీ నిధి రుణ లక్ష్యం కాగా రూ. 41 కోట్లు జీవనోపాధి మరియు వినియోగ రుణాలను ఇవ్వడం జరిగిందని పోలవరం జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఏ. జి. ఎం)ఎ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏడు మండలాల శ్రీ నిధి మేనేజర్లతో సమావేశాన్ని నిర్వహించి రుణ బకాయిలు వసూలు లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రభాతవార్తతో మండలాలు వారీగా రుణ వివరాలను వివరించారు. అడ్డతీగల మండలంలో 239 సంఘాలు 828 మహిళా సంఘ సభ్యులకు 5 కోట్ల 40 లక్షలు, దేవీపట్నం మండలంలో 95 సంఘాల్లో 277 మందికి రూ. 3 కోట్ల 71 లక్షలు, గంగవరం మండలంలో 130 సంఘాలు 460 మందికి రూ. 3 కోట్ల 48 లక్షలు, మారేడుమిల్లి మండలంలో 45 సంఘాలు 104 మందికి 1 కోటి లక్ష, రాజవొమ్మంగి 142 సంఘాలు 464 మందికి 3.88 కోట్లు, రంపచోడవరం మండలంలో 294 సంఘాల్లో 904 మందికి 7 కోట్ల 29 లక్షలు, వైరామవరం మండలంలో 64 సంఘాలు 64 మందికి రూ. 1 కోటి 85 లక్షలు, చింతూరు మండలంలో 152 సంఘాలులో 504 మంది సభ్యులకు రూ. 3 కోట్ల 59 లక్షలు, కూనవరం మండలంలో 217 సంఘాల్లో 850 మంది సభ్యులకు రూ. 4 కోట్ల 99 లక్షలు, వి.ఆర్.పురం మండలంలో 105 సంఘాలు 310 మందికి రూ. 2 కోట్ల 39 లక్షలు,నెల్లిపాక మండలంలో 239 సంఘాలు 962 మంది సభ్యులకు రూ. 7 కోట్ల 18 లక్షలు, పోలవరం జిల్లాల్లో 69 వి. ఓ లు పరిధిలో రూ. 1కోటి 13 లక్షల 62 వేలు శ్రీ నిధి బకాయిలు ఉన్నాయని అన్నారు. 12 మండలాల్లో మొండి బకాయిలు రూ. 93 లక్షల 66 వేలు కాగా, రాజవొమ్మంగి ఒక్క మండలంలో రూ. 32 లక్షలు ఉందని అన్నారు. శ్రీనిధి రుణ చెల్లింపులుల్లో బ్యాంకులు వద్దకు వచ్చి రోజంతా ఉండకుండా చెల్లించిన అప్పులు పారదర్శకంగా జరగాలని "కాప్స్ " అనే రిపేమెంట్ యాప్ ను అమలు లోకి తీసుకొని వచ్చిందని ప్రవీణ్ అన్నారు. ఈ యాప్ వి. ఓ. ఏ, మరియు స్త్రీనిధి మేనేజర్ వారి ద్వారా లాగిన్ ఆస్కారం ఉంటుందన్నారు. అప్పును క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి ఆన్ లైన్ లో పేమెంటు చేసి, వెంటనే రసీదు వస్తుందని ఆన్లైన్ లో జనరేట్ అవుతుందని అన్నారు. ఈరసీదులో చెల్లించిన అప్పుతో బాటు ఇంకా బకాయి వివరాలు అన్ని ఆరసీదులో ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి ఏ. పి. ఎం. రామాంజనేయులు, శ్రీ నిధి మేనేజర్లు బి. కృష్ణ, పైడిరాజు, టి. వేణు, కె. సాయి కిరణ్ పాల్గొన్నారు.

జాతీయ పురస్కారానికి సత్యనారాయణ ఎంపిక

మామిడికుదురు.మార్చి 26(ప్రభాతవార్త)మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది విశ్వ విఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారం 2026 కు మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన ప్రముఖ బుర్రకథ కళాకారుడు మంగం సత్యనారాయణను ఎంపిక చేసింది.ఈనెల 31వ.తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగే వేడుకల్లో జాతీయ పురస్కారం అందుకునేందుకు రావాలని సత్యనారాయణకు గురువారం ఆహ్వానం వచ్చింది.కోనసీమ ప్రొఫెషనల్ ఆర్టిస్ట్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండేషన్ చైర్మన్ అయిన సత్యనారాయణను జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల పలువురు కళాకారులు,స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సర్పంచ్ లకు చెక్ పెట్టేశారు

-చెల్లింపులు నిలుపుదల -అత్యవసరమైతే డిడిఓ అనుమతి- సిద్ధమవుతున్న ప్రత్యేక అధికారుల జాబితా

పెద్దాపురం :మార్చి 26(ప్రభాత వార్త)మరో వారం రోజుల్లో పదవి కాలం పూర్తి చేసుకుంటున్న సర్పంచులకు ప్రభుత్వం చెక్ పెట్టింది. ఏప్రిల్ 2 తో వీరి పదవి కాలం ముగుస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ లోపుగా కొందరు సర్పంచులు నిధులు దుర్వినియోగం చేస్తారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. బుధవారం నుంచి సర్పంచులు నేరుగా చెల్లింపులు చేయడానికి అవకాశం లేదు. జీతాలు వంటి అత్యవసర చెల్లింపులు చేయాల్సి వస్తే డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్(డిడిఓ) ఆమోదించాలి.సర్పంచ్ సిఎఫ్ఎమ్ఎస్ ద్వారా బిల్లులకు థంబ్ వేస్తే మంగళవారం వరకూ నేరుగా ట్రజరీకి వెళ్లేది.కాని ఇప్పుడు డిడివో లాగిన్ కు వెళుతుంది. ఆయన ఆ ఖర్చులు పరిశీలించి థంబ్ వేస్తేనే ట్రజరీకి వెళుతుంది. అంతేగాక బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ వీడియో కాన్ఫరెన్స్ లో అందరూ జిల్లా పంచాయతీ అధికారులకు(డిపివో) చెల్లింపులపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడైనా కార్యదర్శులు సర్పంచ్ లతో కుమ్మకై నిధులు తీసుకునే ప్రయత్నం చేస్తే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో కూడా సర్పంచ్ లకు రెండు మూడు నెలల పదవీకాలం ఉండగానే వారి చెక్ పవర్ రద్దు చేసి చెక్ బుక్ లను అధికారులు స్వాధీనం చేసుకునేవారు. ఇప్పుడు చెక్ లతో పని లేకుండా నేరుగా సిఎఫ్ఎమ్ఎస్ ద్వారా విధులు ఖర్చు చేసుకునే విధానం ఈ ఆంక్షలు విధించారు.సిద్ధమవుతున్న ప్రత్యేక అధికారుల జాబితావచ్చే నెల మూడు నుంచి సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకునేందుకు జాబితాలను సిద్ధం చేస్తున్నారు. బుధవారం సాయంత్రానికి మండలాల వారీగా ప్రత్యేక అధికారులను ఎవరు నియమించాలనే దానిపై జాబితాను సిద్ధం చేసి ఆయా జిల్లాల కలక్టర్లకు అందజేయాల్సి ఉంది.అందుకు ముమ్మర కసరత్తులు చేపడుతున్నారు. అసలు ఈ ప్రత్యేకత అధికారులుగా ఎవర్ని నియమిస్తారంటే ... మండల స్థాయిలో తాసిల్దార్, ఎంపీడీవో, ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలు, ఇద్దరు ఎంఈఓ లు, మండల వ్యవసాయ,ఉద్యానవన, వెటర్నరీ, మండల పరిషత్ పరిపాలనాధికారి వంటి వారిని నియమిస్తారు. మండల స్థాయిలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఉన్నప్పటికీ వారిని ప్రత్యేక అధికారులుగా నియమించడానికి నిబంధనలు వర్తించవు. ఎందుకంటే వారే పనులకు సంబంధించి ఎం బుక్ చెక్ మెజర్మెంట్ చేస్తారు.అందువల్ల వాళ్లకే నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఉండదు. కొన్ని మండలాల్లో ఎక్కువ గ్రామపంచాయతీ ఉండటం వల్ల రెండు,మూడు పంచాయతీలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించే అవకాశాలు ఉన్నాయి.అయితే తాసిల్దార్, మండల విద్యాశాఖ వంటి అధికారులు బిల్లులు చెల్లింపులో మరింత లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవటంతో పాటు గ్రామ పంచాయతీ వ్యవస్థపై తగినంత అవగాహన లేకపోవడం వల్ల వారిని ప్రత్యేక అధికారులుగా నియమించుకోవడానికి చాలా మంది ఉత్సవం చూపడం లేదని సమాచారం.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1,069 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాల విభజన అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 342 గ్రామ పంచాయతీలు, కాకినాడలో 385,తూర్పుగోదావరి జిల్లా 342 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

శ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి కళ్యాణ ఏర్పాట్ల పరిశీలన

వి.ఆర్.పురం,మార్చి 27,ప్రభాతవార్తమండలంలోని శ్రీరామగిరి గ్రామంలో నేడు జరగనున్న శ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి కళ్యాణ ఏర్పాట్లను, గురువారం ఎంపిపి కారం.లక్ష్మి, స్థానిక సర్పంచ్ పులి.సంతోష్ కుమార్, ఎంపిడిఒ ఇమ్మాన్యుయల్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. రెండవ భద్రాద్రి రామునిగా పూజలందుకుంటున్న శ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి వారి తిరు కళ్యాణనికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారన్నారు. భక్తులకు ఎక్కడా, ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సంభందిత శాఖల అధికారులు పగడ్బంది ఏర్పాట్లు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి.లక్ష్మి, సిపిఎం నాయకులు కారం.సుందరయ్య, పంకు.సత్తిబాబు, తోడం.రాజు, గుండిపూడి.లక్ష్మణరావు, కమ్మచిచ్చు.సత్యనారాయణ, సోడి.మల్లయ్య, ఆత్మకూరి.కాంతారావు, కుంజా.కన్నయ్య, నాళ్ళరపు.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడే జగన్మోహనీ కేశవస్వాముల కళ్యాణం.

-మార్చి 27నుండి ఏప్రిల్ 03వరకు కళ్యాణ మహోత్సవాలు..ఏర్పాట్లు పూర్తి... చైర్మన్. మెర్ల నాగేశ్వరావు,ఈఓ బాగవతుల వెంకటరమణ మూర్తి,



ఆత్రేయపురం,మార్చి, 26,(ప్రభాత వార్త)దేశంలోనే అత్యంత ప్రాశీనా ఆలయంగా పేరుగాంచిన ఐదు బుధవారములు ఐదు ప్రదిక్షణాలు చేస్తే భక్తుల కోర్కెలు తీర్చే స్వామిగా వెలుగొందుతున్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు నేటి నుండి ఏప్రిల్ 3 తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, కార్యనిర్వాహ్ణధికారి భాగవతుల వెంకట రమణ మూర్తి లు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాలకుఇప్పటికే అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.ఇక్కడ స్వామివారు ముందు పురుష రూపం, వెనుక స్త్రీ రూపంలో భక్తులకు దర్శన మివ్వడం విశేషం.భక్తులు గర్భగుడిలో ప్రవేశించే అరుదైన క్షేత్రంగా చెప్పవచ్చు,మూలమూర్తి సాలిగ్రామ శిల, ఎంతో కళా నైపుణ్యంతో స్వయంభూ అని 11వ శతాబ్దం నాటిదని పురాణాలు చెబుతున్నాయి. కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా సర్వాంగ సుందరంగా ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ తో వివిధ సుగంధ పుష్పలతో తీర్చిదిద్దారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాటు చేశారు. 27 శుక్రవారం ఉదయం మేలుకొలుపు,స్వామి వారిని పెండ్లి కుమారుని, అమ్మవార్లను పెండ్లి కుమార్తెగా చేయడం. పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి గరుడు వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణం, రాత్రి 8:45 కు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.28 నుంచి 30 వరకు నిత్యోపాసన, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం, 31న సదస్యం, ఏప్రిల్ 1న కుంకుమార్చన,2న పూర్ణాహుతి, చక్రస్నానం,3న శ్రీ పుష్పోత్సవం తో వార్షక దివ్య కళ్యాణ మహోత్సవాలు ముగిస్తాయన్నారు. ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, ఈ కళ్యాణ మహోత్సవాలకు భక్తులు గ్రామస్తులు శ్రీ స్వామి వారి అమ్మవార్లను కనులారా దర్శించి స్వామివారి కృప కు పాత్రులు కావాలని కోరారు.

కళ్యాణోత్సవాలకు మంత్రులకు బండారు ఆహ్వానం





ఆత్రేయపురం,మార్చి, 26,(ప్రభాత వార్త)ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలకు పాల్గొనాలని కోరుతూ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక,మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆహ్వానించారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలుసుకుని స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక, ప్రసాదలను అందజేశారు. అలాగే ఈనెల 31వ తేదీన జరగనున్న కొత్తపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సైతం రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవాలు ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు ధ్వజారోహణంతో కళ్యాణోత్సవాలు ప్రారంభమై, ఏప్రిల్ 3వ తేదీ వరకూ ఏడు రోజుల పాటు కళ్యాణోత్సవాలు జరగనున్నాయని ఎమ్మెల్యే బండారు మంత్రి అచ్చెన్నాయుడికి వివరించారు.ఏడువారాల వెంకన్న కళ్యాణోత్సవానికి కుటుంబ సమేతంగా తరలి వచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్న జగ్గంపేట సిఐ, ఎస్ఐ



జగ్గంపేట మార్చి 26 (ప్రభాత వార్త) కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా క్రైమ్ సమీక్ష సమావేశం -- నేర నియంత్రణపై ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎస్పీ చేతుల మీదుగా జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు,జగ్గంపేట ఎస్సై టీ రఘునాథరావుకు ఎస్పీ ప్రశంస పత్రాలు అందచేసారు. ఇటీవల కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామంలో 80 సంవత్సరాల వృద్ధుడు గెద్దం కన్నయ్య అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు... ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులకు ఎటువంటి ఆధారాలు లభించకపోయిన జగ్గంపేట సిఐ తిరుపతిరావు,ఎస్ఐ రఘునాథరావు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, ప్రత్యేక శ్రద్ధతో కేసును చేదించి,ముద్దాయిని అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరు పరిచారు.. ఈ యొక్క హత్య కేసును జగ్గంపేట పోలీసులు చాకచక్యంగా చేదించడంతో ఎస్పీ అభినందించడం జరిగిందన్నారు.

పాఠశాలలో గణపతి సరస్వతీ విగ్రహావిష్కరణ



రామచంద్రపురం,మార్చి 26 (ప్రభాతవార్త): రామచంద్రపురం మండలంలోని వెంకటాయపాలెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం దాతల సహకారంతో గణపతి,సరస్వతీ విగ్రహాలను ప్రతిష్ఠాపించారు.పత్తి నవీకాంత్ శ్రీమతి వెంకటలక్ష్మి (హైదరాబాద్)దంపతుల సౌజన్యంతో విగ్రహాలను పాఠశాలలో ఏర్పాటు చేశారు.పాఠశాల ఆవరణలో ఉన్న విగ్రహాలను దంపతులు ఆవిష్కరించారు.అనంతరం ఎస్ఎంసి సభ్యులు దంపతులను దుశ్శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఎం.శ్రీనివాస్,వీ.నాగేశ్వరి,ఎంపీటీసీ కె.వెంకటేశ్వరి రాంబాబు,గ్రామ సర్పంచ్,ఎస్ఎంసి సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు చిరస్మరణీయం

-త్వరలోనే బోడసకుర్రు లో 16 అడుగుల వెంకటరెడ్డి గారి కాంస్య విగ్రహం ఏర్పాటు-రెడ్డి సుబ్రహ్మణ్యం అనంత కుమారి

కొత్తపేట,మార్చి26,(ప్రభాతవార్త)దొమ్మేటి వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం కొత్తపేట ఆర్ ఎస్ బీసీ కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి కలిసి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి సామాజిక న్యాయం సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని ముఖ్యంగా శెట్టిబలిజ వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన దారిలోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు వెంకటరెడ్డి సేవలను ఆశయాలను స్మరించుకుని సమాజ అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు శెట్టిబలిజ సమాజానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు వెంకటరెడ్డి స్ఫూర్తితో సమాజం మరింత ఏకమై అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు ఆయన త్యాగాలు సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని తెలిపారు అతి త్వరలోనే బోడసకుర్రు బ్రిడ్జి వద్ద 16 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ ను ఆహ్వానిస్తామని తెలిపారు

పిల్లల పండగకు సహకారం అందించిన అందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలిపిన కమిటీ

పెద్దాపురం మార్చి 26(ప్రభాత వార్త)పెద్దాపురం పిల్లల పండుగ జయ ప్రధానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలుపుతూ యాసలపు భవనంలో పిల్లల పండుగ ప్రధాన కార్యదర్శి బుద్ధ శ్రీనివాస్ అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్, పెద్దాపురం పిల్లల పండగ గౌరవాధ్యక్షులు రాజా సూరిబాబు రాజు హాజరై మాట్లాడుతూ పిల్లల పండగలో 2008 వందల మంది విద్యార్థులు పాల్గొన్నారని, వీరందరికీ సమీకరించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ప్రతి ఒక్కరికి సన్మానించారు. ఉపాధ్యాయులు ప్రజా సంఘాలు అనేక మంది పెద్దలు సహాయ సహకారాలతో కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. 2026- 2027 విద్యా సంవత్సరంలో కూడా పిల్లల పండక్కు ఏర్పాట్లు చేసుకోవడం ఇప్పటినుంచి ప్రారంభించాలన్నారు.కార్యక్రమంలో కోశాధికారి జి ప్రభాకర్ వర్మ, మనపెద్దాపురం అడ్మిన్ నరేష్ పెదిరెడ్డి, రాజేష్ కుమార్ దేవత, పీసీసీ అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ, యు టీ ఎఫ్ నాయకులు వి వి ఆర్ సీతారామారావు, కెనాడి, కెవివి సత్యనారాయణ, వి శివశంకర్, జడ్జిలు కె బి ఆనంద్, సీతారామస్వామి, పావని, వీరాజు తదితరులు పాల్గొన్నారు

సత్యప్రసాద్ ఆధ్వర్యం లో జీవవైవిధ్య సంరక్షణ కార్యక్రమం

రంపచోడవరం 26మార్చి.ప్రభాతవార్త. ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలయపాలెం, విజయకుమార్, సెక్రెటరీ పి. రామకృష్ణ ఐఎఫ్ఎస్ సహకారంతో పోలవరం జిల్లా రంపచోడవరం లో జీవవైవిధ్య సంరక్షణ ట్రైనింగ్ ప్రోగ్రాంను వి.సత్యప్రసాద్ ఆధ్వర్యం లో బుధవారం రంపచోడవరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులకు రంపచోడరం డివిజన్ మండలాల సభ్యులకు ఆర్పీ ఫంక్షన్ హాల్ రంపచోడవరం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జీవవైవిధ్యం సంరక్షణ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, లక్ష్మణరావు అగ్రికల్చర్ అధికారి, వి వి.గిరిబాబు ఇంచార్జ్ ఎంపీడీవో, ఎల్ భీమయ్య డీఎఫ్ఓ అసిస్టెంట్ నెంబర్ సెక్రెటరీ ఏపీ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డ్, బి జానకి రావు బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ విశాఖపట్నం, కె.వి.వి.ఎన్ దేవి విజయనగరం డిస్ట్రిక్ట్ బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సర్పంచ్ మంగాబొజ్జయ్య మాట్లాడుతూ జీవవైవిధ్యం పట్ల మంచి అవగాహన కల్పించారు. అలాగే తనతో పాటు అన్ని గ్రామాల సర్పంచులు ఈ విధంగా జీవవైవిధ్యం కాపాడుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డిఎఫ్ఓ భీమయ్య విచ్చేసిన వారికి జీవవైవిధ్య చట్టాలను వివరంగా వివరించారు. అలాగే బి. జానకి రావు ఔషధ మొక్కలు సంరక్షణ అంతరించిపోతున్న జంతు వృక్ష జాతులు సంరక్షణ పై అవగాహన కల్పించారు.

జీడిమామిడి తోటల నిర్వహణపై శిక్షణ

రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త చికిలింత గ్రామంలో గురువారం విజయ వాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ (టాటా ట్రస్ట్), ఉద్యాన పరిశోధనా స్థానం పందిరిమామిడి వారు కలిసి సంయుక్తంగా జీడి మామిడి తోటల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని సర్పంచ్ కోండ్ల సూరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా డా.అప్పలరాజు శిక్షణలో భాగంగా అంటు మొక్కల నాటకం ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా బి. పిపి.. 8 రకం అధిక దిగుబడిని ఇవ్వడమే కాకుండా మంచి నాణ్యత గల గింజలను అందిస్తుందని తెలిపారు. డా.ఉమా మహేశ్వరరావు, డా. ఫణీంద్ర మాట్లాడుతూ పోషక నిర్వహణలో భాగంగా పశువులు ఎరువు (పెంట), జీవామృతం వినియోగం వల్ల నేల సారవంతం పెరిగి మొక్కల పెరుగుదల మెరుగవుతుందని వివరించారు. చీడపీడల నియంత్రణలో టీ దోమ, కాండం తొలుచు పురుగు ప్రధాన సమస్యలుగా పేర్కొన్నారు. వీటి నియంత్రణకు వేప నూనె పిచికారీ చేయడం, కాండానికి సున్నం పూత వేయడం వంటి సహజ పద్ధతులు ప్రభావవంతంగా ఉంటాయని సూచించారు. రైతులు తోటలను తరచూ పరిశీలించి ప్రారంభ దశలోనే పీడకాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. డా.పి. వెంగయ్య, డా. ఉషారాణిలు మాట్లాడుతూ రసాయన మందుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణానికి, ఆరోగ్యానికి మేలు జరుగుతుందని తెలిపారు. సరైన కోత సమయం, కోత అనంతర నిర్వహణపై కూడా అవగాహన కల్పించారు. జీడిమామిడి పండ్లు పూర్తిగా పరిపక్వం చెందిన తర్వాత నేలపై పడిన వాటిని సేకరించడం ఉత్తమమని, గింజలను సరిగా ఎండబెట్టడం ద్వారా నాణ్యత, నిల్వ కాలం మెరుగవుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో భారీగా రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని పాదయాత్ర

మామిడికుదురు.మార్చి 26(ప్రభాతవార్త)ఉద్యోగాలను రెగ్యులర్ చేయడంతో పాటు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం అందించాలనే పలు డిమాండ్లతో మే 15వ.తేదీన మహా పాదయాత్ర చేయాలని నిర్ణయించామని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా జెఏసీ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ పేర్కొన్నారు.దీనిలో భాగంగా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను గురువారం స్థానిక ఎంఆర్సీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు.రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగ జెఏసీ ఆధ్వర్యంలో మే 15వ.తేదీన ప్రకాశం బ్యారేజ్ నుంచి విద్యాశాఖామంత్రి లోకేష్ ఇంటి వరకు మహా పాదయాత్ర కార్యక్రమం చేపడుతున్నామన్నారు.ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మినిమం పేస్కేల్,ఉద్యోగ భద్రత,పదవీవిరమణ వయస్సు 62సం.లకు పెంచాలన్న ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని కోరారు.ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో నైనాల రాజేంద్రప్రసాద్,సిర్రా మణికుమార్,గాలిదేవర రామకృష్ణ,యెరుబండి మధు,నాసర్ మహెది, లక్ష్మి,ఉష తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీలకు ప్రత్యేకాధికారులు వీరే



రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త వచ్చే నెల రెండో తేదీతో గ్రామ పంచాయితీల సర్పంచులు పదవీ కాలం ముగయడంతో ముందస్తుగా 25 తేదీన ప్రతీ పంచాయితీకి ప్రత్యేకంగా అధికారులను నియమిస్తూ ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశాలను జారీ చేశారని గురువారం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. కింద్ర, లాగరాయి పంచాయితీలకు మండల తహసీల్దారు, రాజవొమ్మంగి, తంటికొండ పంచాయితీలకు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, గడుఓకుర్తి పంచాయితీకి ఎం. ఇ. ఓ. కె. వి. వి. సత్యనారాయణదొర, అమినాబాద్, చెరుకుంపాలెం, చికిలింత, వంచంగి నాలుగు పంచాయితీలకు ఆర్. డబ్ల్యూ. ఎస్. శాఖ ఏ. ఈ సీతారామయ్య, బడదనాంపల్లి పంచాయితీకి డిప్యూటీ ఎంపిడిఓ ఎం. పైడిరాజు, దూసరపాము, జడ్డంగి, కొండపల్లి, శరభవరం కలిపి నాలుగు పంచాయితీలకు డిప్యూటీ ఎంపిడిఓ బి. విజయ్ కుమార్, కిర్రాబు పంచాయితీకి సి. డి. పి. ఓ సుజాత, లబ్బర్తి పంచాయితీకి మండల వ్యవసాయాధికారి చక్రధర్, లోదొడ్డి, మారేడుబాక, వాతంగి పంచాయితీలకు పంచాయితీరాజ్ జె. ఈ రవితేజ లను నియమిస్తూ ఆదేశాలను జారీ అయ్యాయి. పంచాయితీ జె. ఈ గా సూరిబాబు నూతనంగా వచ్చారని తెలిసింది.

మరిన్ని వార్తలు 6లో